



# ప్రజాప్రశ్న
తెలుగు దినపత్రిక





సంపుటి: 5 సంచిక: 5, పేజీలు - 08

బుధవారం, జూన్ 4, 2025 వెల: 5 రూ/.

Published from Hyderabad, Nalgonda, Karimnagar, Warangal, Khammam, Vijayawada, Vishakhapatnam,Tirupati

## దేశంలో 4 వేలు దాటిన కరోనా కేసులు

- 24 గంటల వ్యవధిలో ఐదుగురి మృతి



2లో..

## దాడికి ముందు పాక్ ఆర్మీ చీఫ్ భారత్‌పై విషం కక్కాడు

- సీడీఎస్ అనిల్ చౌహాన్

2లో..






# ఒక్క ఛాన్స్ అంటున్న కాంగ్రెస్ నేతలు

### - కేబినెట్ బెర్త్ కోసం ఆశావహుల ఎదురుచూపు

**హైదరాబాద్ (ప్రశ్న న్యూస్)** త్వరలోనే కేబినెట్ విస్తరణ జరగబోతున్నందున ఆశావహులంతా ఎవరికి వారు గట్టి ప్రయత్నాల్లో ఉన్నారు. ఇప్పుడు గనుక కేబినెట్ బెర్త్ దక్కుంటే ఇక ఈ టర్మ్‌లో ఛాన్స్ ఉండబోదని, ఆ తర్వాత పరిస్థితులు ఎలా ఉంటాయో ఉండేదెవరో ఊడేదెవరూ అనుకుంటూ గాడ్ ఫాదర్స్‌ని ఆశ్రయిస్తున్నట్టు సమాచారం. ఇక మనసులో పెట్టుకుంటే కుదరదు. ఎక్కడో ఒకచోట పెద్దలకు చెప్పుకుని మంత్రి పదవి కోసం శక్తి వంచన లేకుండా ప్రయత్నించాలని ఎక్కువ మంది డిసైడయ్యారట. మరోవైపు ఇటీవల రాష్ట్ర వ్యవహారాల ఇన్చార్జ్ మీనాక్షి నటరాజన్ వరుసగా రాష్ట్ర పార్టీ నేతలతో భేటీ అవుతున్నారు. నేతలతో ముఖాముఖి చర్చలు జరపడంతో నాయకులు కొంత స్వేచ్ఛగా ఇంచార్జ్ దగ్గర తమ గోడు వెళ్ళబోసుకుంటున్నట్టు సమాచారం. అలాగే తమ మనసులోని కోరికల చిట్టా విప్పుతున్నారట. ఎమ్మెల్సీలకు మీనాక్షి నటరాజన్ అపాయింట్ మెంట్ ఇవ్వడంతో?వెళ్ళి కలుస్తున్నారు. కొందరు నేతలు డిసిసి అధ్యక్ష పదవులు అడిగితే మరికొందరు మంత్రి పదవుల్ని కోరుతున్నట్టు తెలుస్తోంది. ఎమ్మెల్సీ అద్దంకి దయాకర్ ఆదివారం నాడు ఇన్చార్జ్‌ని కలిశారు. తెలంగాణ ఉద్యమంలో పని చేశా, కాంగ్రెస్ పార్టీకి లాయల్ గా ఉంటున్నా కాబట్టి నాకు మంత్రి పదవి ఇవ్వండి, పార్టీకి అక్కరకు వస్తానని మనసులో మాట చెప్పేశారట. ఈ క్రమంలోనే మరో ఎమ్మెల్సీ విజయశాంతి కూడా విరీనాక్షి నటరాజన్‌ను కలిశారు. 15 నిమిషాలు ఇద్దరూ భేటీ అయ్యారు. బీసీ, మహిళా కోటాలో తన పేరును మంత్రి పదవికి సిఫార్సు చేయాలని మీనాక్షిని విజయశాంతి కోరినట్టు తెలిసింది. వారం క్రితం మాదిగ సామాజిక వర్గానికి చెందిన ఎమ్మెల్యేలంతా ఇన్చార్జ్‌ని కలిశారు. తమ జనాభా లెక్క ప్రకారం ఇప్పుడు ఖాళీ ఉన్న ఆరు మంత్రి పదవుల్లో ఒకటి మాదిగలకు ఇవ్వాలని కోరారు. హైదరాబాద్‌లో విరీనాక్షికి లెటర్ ఇవ్వడంతోపాటు ఒత్తిడి పెంచేందుకు ఢిల్లీ వెళ్ళి ఏఐసీసీ అధ్యక్షుడు ఖర్గేని కలిశారు. ఇలా వీళ్లందరిదీ ఒకటే ఆలోచగా చెప్పుకుంటున్నారు. అధిష్టానం ఎలాగూ కేబినెట్ విస్తరణకు కసరత్తు చేస్తోంది. వస్తే వచ్చింది, పోతే పోయింది మనం కూడా ఓ ట్రయల్ వేస్తే తప్పు లేదుకదాఅన్నదే ఎక్కువ మంది నాయకుల అభిప్రాయంగా తెలుస్తోంది. కానీ ఇక్కడే అసల్సైన డౌట్ వస్తోందట కొందరికి. రాష్ట్ర వ్యవహారాల ఇన్చార్జ్‌ని అడిగితే మంత్రి పదవులు ఇప్పిస్తారా పదవులు ఎవరికి ఇవ్వాలో ఇన్చార్జే పార్టీ పెద్దలకు సూచిస్తున్నారా ఆమెకు ఆ స్థాయి పవర్ ఉందా అని చర్చించుకుంటున్నాయి కాంగ్రెస్ వర్గాలు. పార్టీ పదవులంటే నేరుగా పిసిసి అధ్యక్షుడికో, ఏఐసీసీలోనో చెప్పి రికమెండ్ చేయొచ్చు. కానీ కేబినెట్ బెర్త్‌ల పవర్‌ని కూడా మీనాక్షి నటరాజన్‌కు ఇచ్చారా అలా లేనప్పుడు వీళ్ళంతా వెళ్ళి ఆమెను ఎందుకు కలుస్తున్నారన్నది పార్టీలోని కొన్ని వర్గాలను వేధిస్తున్న ప్రశ్న. కేబినెట్ విస్తరణ ఎప్పుడు జరుగుతుందో ఇప్పటికీ ఒక డేట్ అంటూ ఫిక్స్ అవలేదు. కానీ ఈ మిటింగులు, నాకు ఒక్క ఛాన్స్ ప్లీజ్ అన్న పోటా పోటీ విన్నపాలతో తెలంగాణ కాంగ్రెస్ రాజకీయం వేడెక్కుతోంది. అదే సమయంలో కేడర్లో సైతం గందరగోళం పెరుగుతోందట.

## లొంగిపోవడం బీజేపీకి అలవాటే

- ఆపరేషన్ సిందూర్‌పై రాహుల్ గాంధీ సంచలన వ్యాఖ్యలు



**న్యూఢిల్లీ (ప్రశ్న న్యూస్)** పహల్గామ్ ఉగ్రదాడి, ఆ తర్వాత భారత్ చేపట్టిన ఆపరేషన్ సిందూర్ విషయాల్లో కేంద్ర ప్రభుత్వం, ప్రధానమంత్రి నరేంద్ర మోదీని ఉద్దేశించి కాంగ్రెస్ పార్టీ అగ్రనేత, లోక్‌సభలో ప్రతిపక్ష నేత రాహుల్ గాంధీ గత కొన్ని రోజులుగా సంచలన ఆరోపణలు చేస్తున్న విషయం తెలిసిందే. తాజాగా మరోసారి ఆపరేషన్ సిందూర్, భారత్ పాక్ కాల్పుల విరమణ అంశంపై కేంద్రంలోని నరేంద్ర మోదీ సర్కార్‌ను ఉద్దేశించి రాహుల్ గాంధీ తీవ్ర వ్యాఖ్యలు చేశారు. పహల్గామ్ ఉగ్రదాడికి వ్యతిరేకంగా పాకిస్తాన్‌పై కేంద్ర ప్రభుత్వం చేపట్టిన ఆపరేషన్ సిందూర్‌ను కాంగ్రెస్ పార్టీ సహా ప్రతిపక్షాలన్నీ సమర్థించాయి. కానీ అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ ఫోన్ కాల్ చేయడంతో

2లో..

## అత్యంత పారదర్శకంగా భూభారతి

- భూభారతి సర్వే పైలట్ ప్రాజెక్టు ప్రారంభంలో భట్టి



**హైదరాబాద్ (ప్రశ్న న్యూస్)** దేశ చరిత్రలో అరుదైన చట్టం భూభారతి అని, రైతుల భూములు సర్వే చేయించి సరిహద్దులు గుర్తించి ఎటువంటి ఇబ్బందులు లేకుండా చేయడమే ఈ చట్టం లక్ష్యమన్నారు తెలంగాణ డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క. బిఆర్ఎస్ ప్రభుత్వం తీసుకు వచ్చిన ధరణి చట్టం రైతుల హక్కులను కాల రాసిందని, రైతును ఆగం చేసిందన్నారు. మధిర నియోజకవర్గం ములుగుమాడు గ్రామంలో భూభారతి సర్వే పైలట్ ప్రాజెక్టు ప్రారంభించిన తరువాత డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క

2లో..

## హైదరాబాద్ జలమండలి మహా విస్తరణ

- ఔటర్ రింగు రోడ్డు వెలుపల ఉన్న గ్రామాలకూ సేవలు
- చర్యలు చేపట్టిన అధికారులు

2లో..

HMWSSB



# యోగా డే'పై ప్రజా స్పందన ఉత్సాహాన్నిస్తోంది

- విశాఖలో 5 లక్షల మందితో యోగా కార్యక్రమం
- రాష్ట్రానికి వస్తున్న ప్రధాని మోదీ - ఉండవల్లి నివాసంలో సీఎం చంద్రబాబు సమీక్ష

**అమరావతి (ప్రశ్న న్యూస్)** ఈ నెల 21వ తేదీన ఏపీలో నిర్వహిస్తున్న అంతర్జాతీయ యోగా డే కార్యక్రమానికి ప్రజల నుంచి వస్తున్న స్పందన ఎంతో ఉత్సాహాన్ని ఇస్తోందని ముఖ్యమంత్రి చంద్రబాబు అన్నారు. రాష్ట్ర వ్యాప్తంగా ఇప్పటి వరకు జరిగిన రిజిస్ట్రేషన్లు, జిల్లాల్లో జరుగుతున్న యోగా సాధన కార్యక్రమాల్లో ప్రజల భాగస్వామ్యం సంతృప్తికరంగా ఉందని తెలిపారు. పూర్తి స్థాయి సన్నద్ధతతో, ప్రజల భాగస్వామ్యంతో అత్యధిక మందితో యోగా నిర్వహించి గిన్నిస్ వరల్డ్ రికార్డు సృష్టించాలనే లక్ష్యాన్ని పూర్తి చేయాలని సీఎం నిర్దేశించారు. జూన్ 21న విశాఖలో 5 లక్షలమంది పాల్గొనేందుకు అవసరమైన ఏర్పాట్లు పక్కాగా జరగాలని సూచించారు. ప్రధానమంత్రి నరేంద్ర మోదీ రాక సందర్భంగా ట్రాఫిక్ పరంగా ఆంక్షలు ఉంటాయని వీటిని దృష్టిలో పెట్టుకుని ఇబ్బంది లేకుండా చూడాలని సీఎం అన్నారు. అన్ని ప్రాంతాల నుంచి ప్రజలు యోగా డే కార్యక్రమానికి వస్తారని, ఎవరు ఎటు వెళ్లాలి ఎక్కడ కార్యక్రమంలో పాల్గొనాలి అనే విషయంలో ముందుగానే గైడ్ చేయాలని సీఎం అన్నారు. ట్రాఫిక్

2లో..

## బనకచర్ల ప్రాజెక్టును ఎట్టి పరిస్థితుల్లోనూ అనుమతించం

- ఏపీ బనకచర్ల ప్రాజెక్టును తీవ్రంగా వ్యతిరేకిస్తున్న తెలంగాణ
- ప్రాజెక్టును ఎట్టిపరిస్థితుల్లోనూ ఒప్పుకోబోమని మంత్రి ఉత్తమ్ స్పష్టీకరణ
- సముద్రంలో కలిసే నీటిని వాడుకుంటామనడంపై ఉత్తమ్ ఆగ్రహం
- కేంద్ర మంత్రి సీఆర్ పాటిల్‌కు, జీఆర్ఎంబీకి లేఖలు రాసినట్లు వెల్లడి



**హైదరాబాద్ (ప్రశ్న న్యూస్)** ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం ప్రతిపాదించిన బనకచర్ల ప్రాజెక్టుపై తెలంగాణ మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి తీవ్రస్థాయిలో ధ్వజమెత్తారు. ఈ ప్రాజెక్టును ఎట్టి పరిస్థితుల్లోనూ అనుమతించేది లేదని తేల్చి చెప్పారు. సముద్రంలోకి వృథాగా పోయే జలాలనే వినియోగిస్తామని ఏపీ నేతలు పేర్కొనడం విస్మయం కలిగిస్తోందన్నారు. తెలంగాణ ప్రయోజనాలను హరించేలా ఈ ప్రాజెక్టు రూపొందించబడిందని ఆగ్రహం వ్యక్తం చేశారు. ప్రాజెక్టును అడ్డుకోవడం కోసం తమ ప్రభుత్వం అన్ని విధాల ప్రయత్నిస్తుందని స్పష్టం చేశారు. ఇప్పటికే గోదావరి రివర్ మేనేజ్‌మెంట్ బోర్డుకు, కేంద్ర జలశక్తి శాఖ మంత్రి సీ.ఆర్. పాటిల్ కు లేఖలు రాశామని గుర్తు చేశారు. కేంద్రం జోక్యం చేసుకోకపోతే అవసరమైతే న్యాయపరంగా పోరాటానికి సిద్ధమని చెప్పారు. అంతేకాకుండా కేంద్ర మంత్రితో స్వయంగా మాట్లాడి, ఈ ప్రాజెక్టును

2లో..

## కోర్టుల పనీ పోలీసులే చేస్తారా.?

### - తెనాలిలో జగన్ విమర్శలు

- తెనాలిలో యువకులపై పోలీసుల అమానుషంగా దాడి చేశారన్న జగన్
- ఏప్రిల్ 24న వివాదం, తర్వాత రోజుల తరబడి చిత్రహింసలు పెట్టారని ఆరోపణ
- గాయాలున్నా, లేవని డాక్టర్లతో సర్టిఫికెట్ ఇప్పించారని ఆగ్రహం
- ఘటన తర్వాత రౌడీషీట్లు తెరిచి, తప్పుడు ప్రచారం చేస్తున్నారని జగన్ ఫైర్
- పోలీసులే చిత్రీకరించిన వీడియో నెల తర్వాత బయటకు వచ్చిందని వెల్లడి

**తెనాలి (ప్రశ్న న్యూస్)** రాష్ట్రంలో రెడ్?బుక్ రాజ్యాంగం నడుస్తోందని, ఏపీ సీఎం చంద్రబాబు పోలీస్ వ్యవస్థను దుర్వినియోగం చేస్తున్నారని వైఎస్సార్ సీపీ అధినేత వైఎస్ జగన్ మోహన్ రెడ్డి విమర్శించారు. నడిరోడ్డుపై యువకులను కొట్టే

2లో..



## ఫించన్‌దారులకు సర్కార్ శుభవార్త

### - త్వరలోనే పెన్షన్ పెంపు

GOVERNMENT OF TELANGANA
తెలంగాణ ప్రభుత్వము

**హైదరాబాద్ (ప్రశ్న న్యూస్)** రాష్ట్రంలోని పెన్షన్‌దారులకు రేవంత్ సర్కార్ శుభవార్త చెప్పేందుకు రెడీ అవుతోంది. ఎన్నికల ముందు రేవంత్ రెడ్డి తాము అధికారంలోకి వస్తే ఆసరా పెన్షన్ మొత్తాన్ని పెంచుతానని హామీ ఇచ్చిన సంగతి తెలిసిందే. కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వచ్చిన తర్వాత దీన్ని చేయూత పథకంగా అమలు చేసింది. అయితే ఏడాదిన్నరకు పైగానే అవుతున్నా. ఇప్పటి వరకు సర్కార్ పెన్షన్ మొత్తం పెంపుపై ఎలాంటి నిర్ణయం తీసుకోలేదు. అయితే మరికొన్ని రోజుల్లోనే దీన్నిపెంచి పెన్షన్‌దారులకు శుభవార్త చెప్పడానికి రెడీ అవుతోందని సమాచారం. ఎన్నికల వేళ రేవంత్ రెడ్డి కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వస్తే పెన్షన్లను పెంచుతామని హామీ ఇచ్చింది. అప్పటి వరకు ఉన్న 2వేల రూపాయల పెన్షన్‌ని రూ.4వేలకి అలానే దివ్యాంగులకు ఇచ్చే 4 వేల రూపాయల పెన్షన్ మొత్తాన్ని రూ.6 వేలకు పెంచుతానని హామీ ఇచ్చిన సంగతి తెలిసిందే. త్వరలోనే దీన్ని అమలు చేసేందుకు రేవంత్ సర్కార్ నిర్ణయం తీసుకున్నట్లు తెలుస్తోంది.మరికొద్ది రోజుల్లో తెలంగాణలో స్థానిక సంస్థల ఎన్నికలు నిర్వహించేందుకు ప్రభుత్వం సిద్ధమవుతోంది. దీంతో ఈ ఎన్నికల నిర్వహణ కన్నా ముందే ఎన్నికల వేళ ఇచ్చిన హామీ మేరకు పెన్షన్ మొత్తాన్నిపెంచాలని రేవంత్ సర్కార్ భావిస్తోందట. పెన్షన్ మొత్తాన్నిపెంచిన తర్వాత ఎన్నికలు వెళ్తే ప్రజల్లో తమ పార్టీ పట్ల నమ్మకం కలుగుతుందని భావిస్తోందట. ఇప్పటికే రేవంత్ సర్కార్ ఎన్నికల హామీ మేరకు రేషన్‌కార్డుల జారీ, ఇందిరమ్మ ఇళ్ల మంజూరు చేపట్టిన సంగతి తెలిసిందే. అలానే వచ్చే నెలనాటికి పెన్షన్ మొత్తాన్ని పెంచేందుకు రెడీ అవుతోన్నట్లు తెలుస్తోంది. త్వరలోనే దీనిపై అధికారిక ప్రకటన రానుంది.ఢతెలంగాణ ప్రత్యేక రాష్ట్రంగా ఏర్పడిన తర్వాత అధికారంలోకి వచ్చిన బీఆర్ఎస్ ప్రభుత్వం ఆసరా పెన్షన్లు మంజూరు చేసింది.

2లో..

## జీ7 సదస్సుకు భారత్‌కు అందని ఆహ్వానం

- ఆరేళ్లలో ఇదే మొదటిసారి
- ఇది దౌత్యపరమైన భంగపాటంటూ కాంగ్రెస్ పార్టీ విమర్శ
- భారత్-కెనడా మధ్య ఉద్రిక్తతలే కారణమనే ఊహాగానాలు

2లో..




# 18 ఏళ్ల నిరీక్షణకు తెర

### - ఐపీఎల్ 2025 ఛాంపియన్‌గా ఆర్సీబీ

**న్యూఢిల్లీ (ప్రశ్న న్యూస్)** ఈ సాల కప్ నమ్దే అంటూ 18 ఐపీఎల్స్ నుంచి ఆశగా ఎదురు చూస్తున్న రాయల్ ఛాలెంజర్స్ బెంగళూరు ఫ్యాన్స్ కల ఇన్నాళ్లకు నెరవేరింది. ఈ కల బెంగళూరు అభిమానులకు ఎంత ఉందో అంతకంటే ఎక్కువ విరాట్ కోహ్లీ అభిమానులకు ఉంది. వారి నిరీక్షణ ఫలించింది. 2025 ఐపీఎల్ ఛాంపియన్‌గా బెంగళూరు ట్రోఫీని ఎత్తుకుంది. అహ్మదాబాద్ వేదికగా నరేంద్ర మోదీ స్టేడియంలో పంజాబ్‌తో జరిగిన ఐపీఎల్ ఫైనల్ మ్యాచ్‌లో ఆర్సీబీ విజయం సాధించింది. మొదటి బంతి నుంచి చివరి వరకు ఉత్కంఠగా సాగిందీ మ్యాచ్. పలు మార్లు విజయం ఇరు జట్ల మధ్య దోబూచులాడుతూ వచ్చింది. చివరకు బెంగళూరుకు విజయం వరించింది. పంజాబ్‌తో జరిగిన మ్యాచ్‌లో టాస్ ఓడిపోయిన ఆర్సీబీ తొలుత బ్యాటింగ్ చేసింది. మొదట్లో ధాటిగానే ఇన్నింగ్స్ ఆరంభించినా తర్వాత నెమ్మదించింది. ఈ పిచ్‌పై 200 పరుగుల కంటే తక్కువ చేస్తే విజయం సాధించడం కష్టమని తెలిసినప్పటికీ 190 పరుగులను జాగ్రత్తగా కాపాడుకుంది. ఈ మ్యాచ్‌లో స్లోగా ఆడాడనే అపవాదుల మూటకట్టుకున్న విరాట్ కోహ్లీ ఇన్నింగ్సే ఇప్పుడు ఆర్సీబీ విజయంలో కీలక పాత్ర పోషించింది. విరాట్ కోహ్లీ ఈ మ్యాచ్‌లో 43 పరుగులు మాత్రమే చేశాడు. 191 పరుగుల లక్ష్య ఛేదనతో బరిలోకి దిగిన పంజాబ్ మొదట్లో ధాటిగా ఆడింది. ఫోర్‌తో ఇన్నింగ్స ప్రారంభించి తమ ఆట తీరు ఎలా

2లో..



# దేశంలో 4 వేలు దాటిన కరోనా కేసులు

న్యూఢిల్లీ (ప్రశ్న న్యూస్) దేశంలో కరోనా వైరస్ మరోసారి కలకలం సృష్టిస్తోంది. యాక్టివ్ కేసుల సంఖ్య గణనీయంగా పెరుగుతుండటంతో పాటు మరణాలు కూడా నమోదవుతున్నాయి. మంగళవారం నాటికి దేశవ్యాప్తంగా యాక్టివ్ కొవిడ్-19 కేసుల సంఖ్య 4 వేల మార్కును దాటింది. గడిచిన 24 గంటల్లో ఐదుగురు ఈ మహమ్మారికి బలయ్యారు. కేంద్ర ఆరోగ్య, కుటుంబ సంక్షేమ మంత్రిత్వ శాఖ విడుదల చేసిన తాజా గణాంకాల ప్రకారం, ప్రస్తుతం దేశంలో మొత్తం 4,026 యాక్టివ్ కొవిడ్ కేసులు ఉన్నాయి. దేశంలో నమోదవుతున్న కేసుల్లో కేరళ అగ్రస్థానంలో కొనసాగుతోంది. మంగళవారం ఒక్కరోజే కేరళలో 171 కొత్త కేసులు వెలుగుచూడగా, రాష్ట్రంలో మొత్తం యాక్టివ్ కేసుల సంఖ్య 1,416కి చేరింది. దేశ రాజధాని ఢిల్లీలోనూ కొవిడ్ కేసుల సంఖ్యలో గణనీయమైన పెరుగుదల కనిపించింది. కొత్తగా 124 మందికి వైరస్ సోకినట్లు నిర్ధారణ కావడంతో, ఢిల్లీలో యాక్టివ్ కేసుల సంఖ్య 393కు పెరిగింది. మహారాష్ట్రలో తాజాగా 69 కొత్త కేసులు నమోదవగా, అక్కడ యాక్టివ్ కేసుల సంఖ్య 494కు చేరింది. పశ్చిమ బెంగాల్‌లో కొత్తగా 11 కేసులు నమోదు కాగా, ఆ రాష్ట్రంలో యాక్టివ్ కేసుల సంఖ్య 372గా ఉంది.

### ఐసీఎంఆర్ వివరణ

దేశంలో, ముఖ్యంగా దక్షిణ, పశ్చిమ భారత రాష్ట్రాల్లో కొవిడ్ కేసుల పెరుగుదలకు ఒమిక్రాన్ సబ్ వేరియంట్లే కారణమని ఇండియన్ కౌన్సిల్ ఆఫ్ మెడికల్ రీసెర్చ్ (ఐసీఎంఆర్) డైరెక్టర్ జనరల్ రాజీవ్ బహల్ సోమవారం ధృవీకరించారు. ప్రస్తుతం వ్యాప్తిలో ఉన్న ఈ సబ్ వేరియంట్లు తీవ్రమైనవిగా వర్గీకరించబడలేదని ఆయన స్పష్టం చేశారు. "మేము పరిస్థితిని నిశితంగా పరిశీలిస్తున్నాము. ప్రస్తుతానికి, ప్రజలు పరిస్థితిని గమనిస్తూ, అప్రమత్తంగా ఉండాలి కానీ ఆందోళన చెందాల్సిన అవసరం లేదు" అని రాజీవ్ బహల్ తెలిపారు. నిపుణుల సూచనల మేరకు తగిన జాగ్రత్తలు పాటిస్తూ, కొవిడ్ వ్యాప్తిని అరికట్టడంలో ప్రజలు సహకరించాలని అధికారులు విజ్ఞప్తి చేస్తున్నారు.

# దాడికి ముందు పాక్ ఆర్మీ చీఫ్ భారత్‌పై విషం కక్కాడు

పుణె (ప్రశ్న న్యూస్) పహల్గామ్ ఉగ్రదాడికి ముందు పాకిస్థాన్ ఆర్మీ చీఫ్ జనరల్ ఆసిం మునీర్ భారత్‌పై, హిందువులపై తీవ్ర విద్వేషపూరిత వ్యాఖ్యలు చేశారని చీఫ్ ఆఫ్ డిఫెన్స్ స్టాఫ్ (సీడీఎస్) జనరల్ అనిల్ చౌహాన్ ఆరోపించారు. పాకిస్థాన్ ఉగ్రవాదానికి నిరంతరం మద్దతు ఇస్తోందని, ఇక్కడ రక్తపాతం సృష్టించడమే వారి ప్రధాన విధానమని ఆయన తీవ్రంగా విమర్శించారు. పుణెలోని సావిత్రిబాయి ఫులే యూనివర్సిటీలో జరిగిన 'భవిష్యత్తు యుద్ధాలు, యుద్ధక్షేత్రాలు' అనే అంశంపై జనరల్ అనిల్ చౌహాన్ ప్రసంగించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, అంతర్జాతీయంగా సంఘర్షణల స్వభావం మారుతోందని, సాంకేతిక ముప్పు పెరుగుతోందని అన్నారు. భారత్ సుదీర్ఘ కాలంగా ఉగ్రవాదాన్ని ఎదుర్కొంటున్న తీరును ఆయన వివరించారు. పాకిస్థాన్ ఉగ్రవాదానికి ఊతమిస్తూనే ఉందని, ఇక్కడ అశాంతిని సృష్టించాలని చూస్తోందని మండిపడ్డారు.

# లొంగిపోవడం బీజేపీకి అలవాటు

కాల్పుల విరమణకు అంగీకరించినట్లు వార్తలు రాగా మోదీ సర్కార్‌పై తీవ్ర వ్యతిరేకత నెలకొంది. అయితే భారత్, పాకిస్తాన్ కాల్పుల విరమణలో అమెరికా పాత్ర లేదని ఇప్పటికే విదేశాంగ శాఖ, ప్రధాని మోదీ తేల్చి చెప్పినప్పటికీ ఈ దుమారం ఆగడం లేదు. అటు డొనాల్డ్ ట్రంప్ మాత్రం భారత్, పాకిస్తాన్ మధ్య కాల్పుల విరమణకు తానే మధ్యవర్తిత్వం వహించినట్లు బహిరంగంగా చెబుతుండటం గమనార్హం. ఈ క్రమంలోనే ట్రంప్ కాల్ చేయడంతో మోదీ లొంగిపోయారని తాజాగా రాహుల్ గాంధీ మండిపడ్డారు. మధ్యప్రదేశ్ భోపాల్‌లోని రవీంద్ర భవన్‌లో జరిగిన పార్టీ సదస్సులో పాల్గొన్న రాహుల్ గాంధీ బీజేపీ-ఆర్ఎస్ఎస్‌లపై తీవ్ర విమర్శలు గుప్పించారు. బీజేపీ, ఆర్ఎస్ఎస్‌లపై కొద్దిపాటి ఒత్తిడి వచ్చినా భయపడి పారిపోతారని ఎద్దేవా చేశారు. డొనాల్డ్ ట్రంప్ అక్కడి నుంచి ఫోన్ చేసి "నరేందర్ లొంగిపోండి అని అన్నారు. ఇక్కడ నరేంద్ర మోదీ ట్రంప్ సంజ్ఞను అనుసరించి ఎస్ సార్ అని అన్నారు" అని రాహుల్ గాంధీ తీవ్ర విమర్శలు చేశారు. ఇదే సమయంలో గతంలో ఇందిరాగాంధీ చేసిన పనిని గుర్తు చేశారు. 1971 యుద్ధ సంక్షోభ సమయంలో ఇందిరా గాంధీ తీసుకున్న నిర్ణయాత్మక వైఖరిని ప్రస్తావించిన రాహుల్ గాంధీ అమెరికా సెవెంత్ ఫ్లీట్ ముందుకు వచ్చినప్పుడు ఆ సమయంలో "నేను చేయాల్సిన పని చేస్తాను" అని గట్టిగా చెప్పారని గుర్తు చేశారు. కానీ ఇది బీజేపీ-ఆర్ఎస్ఎస్ ప్రజల స్వభావం అని స్వాతంత్ర్యం వచ్చినప్పటి నుంచి లొంగుబాటు లేఖలు రాసే అలవాటు వారికి ఉందని తీవ్ర వివాదాస్పద వ్యాఖ్యలు చేశారు. కాంగ్రెస్ పార్టీ లొంగిపోదని గాంధీ, నెహ్రూ, సర్దార్ పటేల్ వంటి వారు లొంగిపోయే వ్యక్తులు కాదని అగ్రశక్తులకు వ్యతిరేకంగా పోరాడే వ్యక్తులని రాహుల్ గాంధీ అన్నారు. అయితే రాహుల్ గాంధీ చేసిన ఆరోపణలను విదేశాంగ మంత్రిత్వ శాఖ తీవ్రంగా ఖండించింది. కాల్పుల విరమణ భారత్, పాకిస్తాన్ డైరెక్టర్ జనరల్ ఆఫ్ మిలిటరీ ఆపరేషన్స్ మధ్య ప్రత్యక్ష సంప్రదింపుల ద్వారా నిర్ణయం తీసుకున్నట్లు గతంలోనే స్పష్టం చేసింది. మే 7వ తేదీన ఆపరేషన్ సిందూర్ ప్రారంభమైనప్పటి నుంచి మే 10వ తేదీన నిలిపివేసే వరకు భారత్, అమెరికా మధ్య సైనిక పరిస్థితి గురించి చర్చలు జరిగాయని ఈ చర్చల సమయంలో టారిఫ్‌ల విషయం ఎప్పుడూ ప్రస్తావనకు రాలేదని విదేశాంగ శాఖ ప్రతినిధి రణధీర్ జైస్వాల్ తెలిపారు.ం

# యోగా డే'పై ప్రజా స్పందన ఉత్సాహాన్నిస్తోంది

సహా ఏ ఇబ్బందీ ఉండకూడదు, అందరూ నిర్దేశించిన ప్రాంతానికి చేరుకునేలా చూడాలని స్పష్టం చేశారు.యోగా డే కంటే ముందు రెండు సార్లు రాష్ట్ర స్థాయిలో భారీగా ప్రీ ఈవెంట్ కార్యక్రమాలు నిర్వహించాలని సూచించారు. "7వ తేదీ ప్రతి గ్రామంలో, ప్రతి ప్రాంతంలో యోగా డే అవగాహనా ర్యాలీలు నిర్వహిస్తారు. 14 వతేదీ రాష్ట్రంలో లక్ష ప్రాంతాల్లో యోగా ప్రాక్టీస్ చేస్తారు. ప్రతి విద్యా సంస్థతో పాటు అవకాశం ఉన్న అన్ని సంస్థలు, ప్రాంతాల్లో 14వ తేదీ యోగా నిర్వహించి యోగా డేకు ప్రజలను సిద్దం చేస్తారు. తద్వారా యోగా డే కార్యక్రమంలో ఉత్సాహంగా పాల్గొనేలా చేయాలి" అని సీఎం వివరించారు.మంగళవారం ఉండవల్లి క్యాంప్ కార్యాలయంలో యోగా డే కార్యక్రమంపై ముఖ్యమంత్రి చంద్రబాబు సమీక్షించారు. ఈ సమీక్షకు మంత్రులు నారా లోకేశ్, కందుల దుర్గేశ్, వంగలపూడి అనిత, డోలా బాలవీరాంజనేయస్వామి, సత్యకుమార్, సీఎస్ విజయానంద్, డీజీపీ హరీశ్ కుమార్ గుప్తా హాజరయ్యారు. యోగా మంత్‌లో భాగంగా ఇప్పటి వరకు వివిధ స్థాయిల్లో జరిగిన కార్యక్రమాలను, యోగా డే నిర్వహణకు తీసుకుంటున్న చర్యలను అధికారులు ముఖ్యమంత్రికి వివరించారు. రోజుకో థీమ్‌తో వివిధ వర్గాల ప్రజలతో జిల్లాల్లో నిర్వహిస్తోన్న కార్యక్రమాలకు వస్తున్న స్పందనను అధికారులు వివరించగా చంద్రబాబు సంతృప్తి వ్యక్తం చేశారు. 21వ తేదీన విశాఖలో వర్షం వచ్చినా ఇబ్బంది లేకుండా చేసేందుకు జర్మన్ హ్యాంగర్లతో మరో వేదిక సిద్ద చేసినట్లు అధికారులు తెలిపారు.

### ప్రతి గ్రామం నుంచి యోగా రిజిస్ట్రేషన్లు

ఏర్పాట్లపై స్పెషల్ చీఫ్ సెక్రటరీ కృష్ణబాబు వివరిస్తూ "ప్రతి గ్రామం నుంచి యోగాలో పాల్గొనేందుకు రిజిస్ట్రేషన్లు జరుగుతున్నాయి. అనుకున్న లక్ష్యానికి మించి ఔత్సాహికులు రిజిస్ట్రేషన్లు చేసుకుంటున్నారు. యోగా కార్యక్రమంలో మూడు రోజుల పాటు పాల్గొనేవారికి సర్టిఫికెట్లు ఇస్తున్నాం. యాప్ ద్వారా కూడా ప్రజలు యోగా సర్టిఫికెట్ పొందవచ్చు. విద్యార్థులు, మహిళలు, డ్వాక్రా సంఘాలు, సామాన్య ప్రజలు ఇలా అన్ని వర్గాలు విశాఖ కార్యక్రమంలో పాల్గొననున్నారు. రెండు కోట్లమంది రాష్ట్రంలో వివిధ ప్రాంతాల్లో యోగా కార్యక్రమంలో పాల్గొంటారని అంచానా వేస్తున్నాం. రెండు కోట్ల మందికి రిజిస్ట్రేషన్ చేయాలని లక్ష్యంగా పెట్టుకోగా ఇప్పటి వరకు 1.77 కోట్ల మంది రిజిస్ట్రేషన్లు చేసుకున్నారు. మొత్తం 2,600 మంది మాస్టర్ ట్రైనర్లు సిద్ధం చేయాలని లక్ష్యం పెట్టుకోగా 5,353 మందిని గుర్తించాం. వీళ్ల ద్వారా 1.25 లక్షల మందిని ట్రైన్ చేయాలని లక్ష్యంగా పెట్టుకోగా 1.48 లక్షల మందికి ట్రైనింగ్ ఇచ్చారు. మూడు పాటు యోగా సాధన చేసిన వారికి ఆటోమేటిక్ గా సర్టిఫికెట్ వేళ్లేలా ఏర్పాట్లు చేయడం జరిగింది. అదే విధంగా కాంపిటేషన్స్ విషయంలో కూడా అనుకున్న మేర లక్ష్యాలను చేరుకున్నాం" అని సీఎం చంద్రబాబుకు వివరించారు.

# ఫించన్‌దారులకు సర్కార్ శుభవార్త

వృద్ధులు, వికలాంగులు, ఒంటరి మహిళలు, వితంతువులు, కొందరు చేతి వృత్తుల వారికి కూడా పెన్షన్లు ఇచ్చేంది. అయితే 2023 ఎన్నికల్లో గెలిచి అధికారంలోకి వచ్చిన కాంగ్రెస్ ప్రభుత్వం ఈ పథకంపేరు మార్చి అమలు చేస్తోంది. ప్రస్తుతం రేవంత్ సర్కార్ చేయూత పేరుతో పెన్షన్లు ఇస్తోంది. 2025 తాజా లెక్కల ప్రకారం చూసుకుంటే తెలంగాణలో పెన్షన్ పథకం కింద వేర్వేరు విభాగాలకు చెందిన సుమారు 42.7 లక్షల మంది లబ్ధిదారులు ప్రతీ నెల పెన్షన్ తీసుకుంటున్నారు. రాష్ట్రంలోని వృద్ధులు, వికలాంగులు, ఒంటరి మహిళలు, ఎయిడ్స్ బాధితులు, చేతి వృత్తుల్లో ఉన్నవారికి ప్రతీ నెల ప్రభుత్వం నుంచి ఆర్థిక సహాయం అందిస్తోంది. వృద్ధులతో పాటు ఇతరులకు నెలకు రూ.2,016, వికలాంగులకు నెలకు రూ.4,016 చొప్పున పెన్షన్ అందిస్తున్నారు. ఈమొత్తాన్ని రేవంత్ సర్కార్ పెంచేందుకు రెడీ అవుతోందని వార్తలు వినిపిస్తున్నాయి.

# అత్యంత పారదర్శకంగా భూభారతి

మాట్లాడారు. మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి, తుమ్మల నాగేశ్వరరావులతో కలిసి ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు.

### పది ఎకరాల భూమికి 17 ఎకరాలకు పాస్ బుక్కులు

'బిఆర్ఎస్ నాయకులు వాళ్లకు కావాల్సిన వ్యక్తులకు భూములు కట్టబెట్టారు. తిరిగి సవరణ చేసే అవకాశం లేకుండా ధరణి చట్టాన్ని బీఆర్ఎస్ ప్రభుత్వం తెచ్చింది. పది ఎకరాల భూమి ఉంటే 17 ఎకరాలకు పాస్ బుక్కులు ఇచ్చారు. నేడు కాంగ్రెస్ అధికారంలోకి వచ్చాక రైతులకు ప్రయోజనం చేకూరేలా భూ భారతి చట్టాన్ని తీసుకొచ్చి అమలు చేస్తున్నాం. ఎన్నికల ముందు చెప్పినట్టుగా ధరణి చట్టాన్ని బంగాళాఖాతంలో కలిపాం. భూ సంస్కరణ ల చట్టంలో భాగంగా రాష్ట్రంలో 26 లక్షల ఎకరాల భూమిని కాంగ్రెస్ ప్రభుత్వం పేదలకు పంచింది. దానిని బిఆర్ఎస్ ప్రభుత్వం ధరణి చట్టంలోని పార్ట్ బి లో పెట్టింది కానీ వాటిపై ఎలాంటి విచారణ చేయలేదు.

### బాధితులకు, యజమానులకు న్యాయం చేస్తాం

తిరిగి ఆ అసైన్డ్ భూములపై కాంగ్రెస్ ప్రభుత్వం విచారణ జరిపి, అర్హులైన హక్కుదారులందరికీ భూ పట్టాలు ఇచ్చి వారి భూమిలో కూర్చోబెడతామని హామీ ఇస్తున్నాం. భూమిలేని పేదలకు సాగుభూమి, ఇళ్ల స్థలాలు ఇచ్చే ఎమ్మెల్యేల ఆధ్వర్యంలోని అసైన్డ్ కమిటీలను భూభారతి చట్టంతో తిరిగి ప్రారంభిస్తున్నాం. ఆబాది భూమిని సర్వే చేసే అవకాశం కొత్త చట్టం ద్వారా కల్పించాం. ప్రతి సంవత్సరం రెవెన్యూ సదస్సులు నిర్వహించి ఎవరు భూములు అమ్మారు. భూ రికార్డుల్లో జరిగిన మార్పులను గ్రామ సభ ద్వారా వివరించడానికి భూభారతి చట్టం అవకాశం కల్పిస్తుంది.భూభారతి చట్టం రైతులు, రాష్ట్ర ప్రజలు సాధించిన విజయం. రైతులు భూమికి ఉన్న న్యాయబద్ధమైన హక్కులను కొలిచి వారికి తిరిగి అప్పగిస్తాం. పైలట్ ప్రాజెక్టు కింద సర్వే చేపడుతున్నాం అని చెబితే ములుగుమాడు ఊరంతా ఈ రెవెన్యూ సదస్సుకు కదిలి వచ్చింది. ఈ చట్టం ద్వారా రాష్ట్ర ప్రభుత్వం రైతులకు మేలు చేయనుందని చెప్పడానికి ఇది నిదర్శనం. భూభారతి చట్టం మన అందరిదీ. మీరు అవగాహన చేసుకోవాలి, మరో పది మందికి వివరించాలి' అని భట్టి విక్రమార్క సూచించారు.

### భూములకు త్వరలోనే భూధార్ కార్డులు

మనుషులకు ఆధార్ కార్డులు ఉన్నట్లే భూములకు సైతం భూధార్ కార్డులు ఇస్తామని మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి చెప్పారు. గులాబీ ప్రభుత్వం ప్రజలను, రైతులను మోసం చేసి భూములు లాక్కుందని, ప్రజా ప్రభుత్వంలో బాధితులకు తిరిగి న్యాయం చేస్తామన్నారు. రెవెన్యూ సమస్యల పరిష్కారానికి 3500 మంది రెవెన్యూ అధికారులుగా నియమిస్తామని తెలిపారు. రైతుల సమస్యల పరిష్కారానికి భూ భారతి చట్టం ద్వారా విప్లవాత్మక మార్పులు వస్తాయన్నారు. ధరణి చట్టం వల్ల రైతులకు సమస్యలు వచ్చాయని, భూ భారతి చట్టంతో అన్నదాతల సమస్యలకు పరిష్కారం దొరుకుతుందన్నారు.

# హైదరాబాద్ జలమండలి మహా విస్తరణ

హైదరాబాద్ (ప్రశ్న న్యూస్) హైదరాబాద్ మహానగరానికి తాగునీటి సేవలు అందిస్తున్న జలమండలి తన పరిధిని విస్తరించడానికి సన్నాహాలు చేస్తోంది. ప్రస్తుతం ఔటర్ రింగ్‌రోడ్డు లోపలి ప్రాంతాలకు నీటిని సరఫరా చేస్తున్న జలమండలి ఇకపై ఓఆర్ఆర్ వెలుపల ఉన్న ప్రాంతాలకూ నీటిని అందించేలా కార్యాచరణ రూపొందిస్తోంది. దీనిపై అధికారులు ఇప్పటికే ప్రాథమిక ప్రణాళికను సిద్ధం చేశారు. హైదరాబాద్ రీజినల్ రింగ్‌రోడ్డు లోపల అభివృద్ధికి మార్గం సుగమం అవుతున్న నేపథ్యంలో జలమండలి పరిధిని విస్తరించడం ద్వారా భవిష్యత్ తాగునీటి అవసరాలను తీర్చవచ్చని ప్రభుత్వం భావిస్తోంది. గ్రేటర్ హైదరాబాద్ చుట్టూ ఉన్న శంషాబాద్, దమ్మాయిగూడ, నాగారం, పోచారం, ఘట్‌కేసర్, నార్సింగి, తుక్కుగూడ, పెద్దఅంబర్‌పేట, మేడ్చల్, గుండ్లపోచంపల్లి, తెల్లాపూర్, తూంకుంట, అమీన్‌పూర్ మున్సిపాలిటీలు ఓఆర్ఆర్‌కు అటూఇటూ విస్తరించి ఉన్నాయి. వీటి పరిధిలోని కొన్ని గ్రామాలు ఔటర్ రింగు రోడ్డు వెలుపలా ఉన్నాయి. ఈ ప్రాంతాల్లో భారీగా రియల్ ఎస్టేట్ కార్యకలాపాలు జరుగుతుండటంతో తాగునీటి సరఫరాకు అధిక ప్రాధాన్యత ఇస్తున్నారు. ఈ మేరకు జలమండలి ఎండీ అశోక్‌రెడ్డి ఇటీవల విస్తరణ ప్రణాళికపై అధికారులతో సమీక్షించారు.గోదావరి 2,3 దశల ప్రాజెక్టుకు త్వరలో శంకుస్థాపన చేయనున్నారు. రూ. 7360 కోట్లతో 20 టీఎంసీల గోదావరి జలాలు హైదరాబాద్ నగరానికి సరఫరా కానున్నాయి. ఇందులో 15 టీఎంసీలను నేరుగా తాగునీటి అవసరాలకు వినియోగిస్తారు. రెండేళ్లలో ఈ జలాలు అందుబాటులోకి రానుండటంతో దీనికి అనుగుణంగా కొత్త ప్రాంతాలకు నీటిని అందించేందుకు జలమండలి కసరత్తు చేస్తోంది. ప్రస్తుతం జల మండలి 13.72 లక్షల కనెక్షన్లు కలిగి ఉంది. 1.30 కోట్ల జనాభాకు 550 ఎంజీడీల ( మిలియన్ గ్యాలన్స్ పర్ డే) నీటిని ప్రతి రోజూ సరఫరా చేస్తుంది. జలమండలి విస్తరణతో హైదరాబాద్ దాని పరిసర ప్రాంతాల ప్రజలకు మెరుగైన తాగునీటి సేవలు అందుబాటులోకి వస్తాయని అధికారులు భావిస్తున్నారు. ప్రస్తుతం ఆయా గ్రామాల ప్రజలు బోర్లు, ప్రైవేటు వాహనాల ద్వారా నీటికి కొనుక్కొని తాగుతున్నారు. జల మండలి విస్తరణతో ఎలాంటి తాగునీటి ఇబ్బందులు ఉండవని అధికారులు అంటున్నారు.

# బనకచర్ల ప్రాజెక్టును ఎట్టి పరిస్థితుల్లోనూ అనుమతించం

నిలిపివేయాలని విజ్ఞప్తి చేశామన్నారు. మాకున్న అభ్యంతరాలన్నింటినీ కేంద్ర ప్రభుత్వ దృష్టికి తీసుకువెళ్లామని వివరించారు. ఈ విషయంపై తగిన సమయంలో సముచిత రీతిలో స్పందిస్తామని ఉత్తమ్ కుమార్ రెడ్డి పేర్కొన్నారు. ఈ పరిస్థితుల్లో గతంలో కృష్ణా, గోదావరి నదులపై వున్న వివాదాల కంటే, ఇప్పుడు బనకచర్ల మరో కీలక మలుపుగా మారే సూచనలు కనిపిస్తున్నాయి. కేంద్ర ప్రభుత్వం ఎలాంటి నిర్ణయం తీసుకుంటుందన్న దానిపై తెలుగు రాష్ట్రాల్లో ఉత్కంఠ నెలకొంది.

# కోర్టుల పనీ పోలీసులే చేస్తారా.?

అధికారం పోలీసులకు ఎవరిచ్చారని సూటిగా ప్రశ్నించారు. మాజీ మంత్రులు, కార్యకర్తలపై రెడ్ బుక్ పాలనతో అక్రమ కేసులు బనాయించారని ఆరోపించారు. 24 కేసులున్నాయని చంద్రబాబును సైతం నడిరోడ్డు మీదకు తీసుకొచ్చి కొట్టటం సబబేనా అని అన్నారు. తెనాలిలో ఇటీవల నడిరోడ్డు మీద పోలీసులు కొట్టడంతో గాయపడిన జాన్ విక్టర్ కుటుంబాన్ని వైఎస్ జగన్ మంగళవారం నాడు పరామర్శించారు.

### కానిస్టేబుల్‌ను ప్రశ్నించడమే నేరమా

అనంతరం వైఎస్ జగన్ మీడియాతో మాట్లాడుతూ రాకేష్, జాన్ విక్టర్, కరీముల్లా అనే ముగ్గురు దళితులు, మైనారిటీ వర్గాలకు చెందినవారు. రాకేష్ అనే యువకుడు తెనాలిలో ఉండడు. హైదరాబాద్ లో జొమాటోలో పనిచేస్తుండేవాడు. పాత కేసుకు సంబంధించి వాయిదా కోసం తెనాలికి రావడంతో చూసేందుకు వాళ్ల ఫ్రెండ్స్ మంగళగిరి నుంచి వచ్చారు. జాన్ విక్టర్ జూనియర్ అడ్వకేట్. అతడికి బార్ కౌన్సిల్లో సభ్యత్వం ఉంది.

మరోవైపు కానిస్టేబుల్ యూనిఫామ్?లో లేడు. అతడు కానిస్టేబుల్ అన్న విషయం వీరికి తెలియదు. గొడవపడుతున్న కానిస్టేబుల్?ను యువకులు నిలదీసి, ప్రశ్నించారు. కానిస్టేబుల్‌ను ప్రశ్నించడమే వీరు చేసిన తప్పా?. ఏప్రిల్ 24న యువకులు పోలీసులను కృశ్చన్ చేశారు. మరుసటి రోజున పోలీసులు మంగళగిరికి వెళ్లి జాన్ విక్టర్, కరీముల్లాను కొట్టుకుంటూ తీసుకొచ్చారు. అంతటితో ఆగకుండా తెనాలి పీఎస్?లో కూడా వారిని కొట్టారు.

### ముగ్గురు యువకులు వేడుకుంటున్నా పోలీసులు వదల్లేదు

ఏప్రిల్ 26న తెనాలిలోని ఐతానగర్?లో రోడ్డుమీద పడేసి ముగ్గురిని పోలీసులు చితకబాదారు. కొట్టొద్దని వేడుకుంటున్నా వదలకుండా పోలీసులు వారిని కొట్టారు. యువకుల కుటుంబాల పరువు ప్రతిష్టలతో ఆడుకున్నారు.

అందులో ఒక యువకుడికి ఆపరేషన్ చేసి కాలులో రాడ్డు వేశారు. కానీ రాడ్డు వేసిన ఆ కాలుపైనే పోలీసులు పాశవికంగా దాడిచేశారు. దాచేపల్లిలో హరికృష్ణపై సైతం తప్పుడు కేసు పెట్టారు పోలీసులు. ఈ విధంగా యువకులను నడిరోడ్డుపై కొట్టే అధికారం పోలీసులకు ఎవరిచ్చారు. తెనాలి టూటౌన్ సీఐ, మరో పీఎస్ సీఐ కూడా ఇందులో ఇన్వాల్వ్ అయి చట్టాన్ని ఉల్లంఘించారు.

### పోలీస్ వ్యవస్థ వికృత రూపానికి ఇది నిదర్శనం

తప్పును ఒప్పుగా చేసేందుకు ప్రయత్నం చేస్తూ పోలీసులే తీర్పులు ఇచ్చేస్తున్నారు. పరువు ప్రతిష్టలు తీసే హక్కు పోలీసులకు లేనే లేదు. పోయిన ఆ కుటుంబాల పరువును ఎవరు తీసుకొస్తారు. పోలీస్ వ్యవస్థను చంద్రబాబు దుర్వినియోగం చేస్తున్నారు.

ప్రశ్నించే గొంతులను ఎక్కడికక్కడ అణగదొక్కుతున్నారు. రెడ్‌బుక్ రాజ్యాంగం అమలుతో అమాయకులను వేధించి హింసిస్తున్నారు. రాష్ట్రంలోని పోలీస్ వ్యవస్థ వికృత రూపానికి తెనాలి ఘటనే సాక్ష్యమని ప్రజలకు అర్థమైంది. నడిరోడ్డుపై పోలీసుల దాడిలో ముగ్గురు యువకులు గాయపడ్డారు. స్థానికంగా లేని యువకులు, వేరే ప్రాంతాల్లో పనిచేసుకుంటున్న యువకులను సైతం కూటమి ప్రభుత్వం, పోలీసులు విడిచిపెట్టడం లేదని' వైసీపీ అధినేత జగన్ మండిపడ్డారు.

# జీ7 సదస్సుకు భారత్‌కు అందని ఆహ్వానం

న్యూఢిల్లీ (ప్రశ్న న్యూస్) కెనడా ఆతిథ్యమిస్తున్న ప్రతిష్ఠాత్మక జీ7 కూటమి శిఖరాగ్ర సమావేశానికి భారత ప్రధానమంత్రి నరేంద్ర మోదీ ఈసారి దూరంగా ఉండే అవకాశాలు కనిపిస్తున్నాయి. ఈ పరిణామంపై కాంగ్రెస్ పార్టీ తీవ్ర విమర్శలు గుప్పించింది. ఇది దౌత్యపరమైన వైఫల్యమని పేర్కొంది. ఆరేళ్ల కాలంలో ప్రధాని మోదీ జీ7 సమావేశానికి హాజరుకాకపోవడం ఇదే తొలిసారి. కెనడాలోని అల్బెర్టా ప్రాంతంలో ఈ నెల 15 నుంచి 17వ తేదీ వరకు జీ7 దేశాల శిఖరాగ్ర సదస్సు జరగనుంది. ఈ సమావేశంలో పశ్చిమాసియాలోని ఉద్రిక్త పరిస్థితులు, రష్యా-ఉక్రెయిన్ మధ్య కొనసాగుతున్న యుద్ధం, ప్రపంచ దేశాలు ఎదుర్కొంటున్న ఇతర కీలక సవాళ్లపై సభ్య దేశాల అధినేతలు చర్చించనున్నారు. అయితే, ఈ కీలక భేటీకి హాజరుకావాల్సిందిగా భారత ప్రధాని నరేంద్ర మోదీకి ఇప్పటివరకు అధికారికంగా ఎలాంటి ఆహ్వానం అందలేదు.ఒకవేళ చివరి నిమిషంలో ఆహ్వానం లభించినప్పటికీ, ప్రస్తుతం భారత్-కెనడా మధ్య నెలకొన్న ఉద్రిక్త సంబంధాల నేపథ్యంలో ప్రధాని మోదీ ఈ పర్యటనకు సుముఖత చూపకపోవచ్చనే వాదనలు కూడా వినిపిస్తున్నాయి. ఇదే జరిగితే, గత ఆరేళ్లలో ప్రధాని మోదీ జీ7 సదస్సుకు హాజరుకాని తొలి సందర్భం ఇదే అవుతుంది. ఈ అంశంపై కాంగ్రెస్ పార్టీ తీవ్రస్థాయిలో స్పందించింది. కాంగ్రెస్ జనరల్ సెక్రటరీ జైరాం రమేశ్ మాట్లాడుతూ, జీ7 కూటమి సభ్య దేశాలైన అమెరికా, ఫ్రాన్స్, బ్రిటన్, జర్మనీ, జపాన్, ఇటలీ, కెనడా దేశాధినేతలతో పాటు బ్రెజిల్, మెక్సికో, దక్షిణాఫ్రికా, ఉక్రెయిన్, ఆస్ట్రేలియా వంటి దేశాలకు కూడా ఆహ్వానాలు అందాయని తెలిపారు. 2014కు ముందు జీ8గా ఉన్న సమయంలో నాటి ప్రధాని మన్మోహన్ సింగ్‌కు క్రమం తప్పకుండా ఆహ్వానాలు అందేవని, 2014 తర్వాత కూడా ఈ సంప్రదాయం కొనసాగిందని గుర్తుచేశారు. అయితే, ఆరేళ్లలో తొలిసారి భారత ప్రధానికి ఆహ్వానం అందకపోవడం దౌత్యపరంగా ఎదురైన భంగపాటేనని ఆయన విమర్శించారు. భారత్-పాకిస్థాన్ మధ్యవర్తిత్వానికి అమెరికాను అనుమతించడం వంటి పరిణామాల తర్వాత ఇది మరో దౌత్యపరమైన వైఫల్యంగా ఆయన అభివర్ణించారు. జీ7 కూటమిలో భారత్ సభ్యదేశం కానప్పటికీ, ఆతిథ్య దేశాల ప్రత్యేక ఆహ్వానం మేరకు భారత ప్రధానులు గతంలో పలుమార్లు ఈ శిఖరాగ్ర సమావేశాల్లో పాల్గొన్నారు. గత ఏడాది ఇటలీలో జరిగిన జీ7 సదస్సుకు భారత్‌తో పాటు ఆఫ్రికా, దక్షిణ అమెరికాకు చెందిన పలు అభివృద్ధి చెందుతున్న దేశాల ప్రతినిధులు కూడా హాజరయ్యారు. ఉక్రెయిన్ అధ్యక్షుడు జెలెన్స్కీ కూడా ఆ సమావేశంలో పాల్గొని తన వాణిని వినిపించారు.

# 18 ఏళ్ల నిరీక్షణకు తెర

ఉంటుందో చెప్పకనే చెప్పింది. అప్పటి వరకు బాగా ఆడుతున్న ప్రియాన్ష్ ఆర్యను ఫిల్ సాల్ట్ అద్భుతమైన క్యాచ్‌తో అవుట్ చేశాడు. దీంతో 43 పరుగుల వద్ద పంజాబ్ తన తొలి వికెట్ కోల్పోయింది. తర్వాత ప్రభ్‌సిమ్రాన్ సింగ్, జోష్ ఇంగ్లిస్ ఇన్నింగ్స్ నిలబెట్టే ప్రయత్నం చేశారు. అప్పుడే బంతి అందుకున్న క్రునాల్ పాండ్యా ఇన్నింగ్స్‌ను మలుపు తిప్పాడు. వాళ్ల ఇద్దర్నీ కూడా రెండు ఓవర్లలో పెవిలినియన్ దారి పట్టించాడు. మధ్యలో శ్రేయస్ అయ్యర్ వచ్చాడు. అతన్ని రొమానియో షెపర్డ్ అవుట్ చేశాడు. ఐపీఎల్‌లో అద్భుతమైన ఇన్నింగ్స్‌తో పంజాబ్‌ను ఫైనల్ వరకు తీసుకొచ్చిన కెప్టెన్ శ్రేయస్ అయ్యర్ కీలకమైన మ్యాచ్‌లో కేవలం ఒక పరుగు మాత్రమే చేసి అవుట్ అయ్యారు. ఈ మూడు వికెట్లు వెంట వెంటనే పడటంతో పంజాబ్ ఇన్నింగ్స్ నెమ్మదించింది. రిక్వైర్డ్ రన్ రేట్ పెరుగుతూ వచ్చింది. నెహాల్ వధేరా వేగవంతమైన ఇన్నింగ్స్ ఆడే ప్రయత్నం చేసి అవుట్ అయ్యాడు. ఇలా క్రమం తప్పకుండా వికెట్లు పడిపోవడంతో పంజాబ్ లక్ష్యాన్ని ఛేదించ లేకపోయింది. రెండోసారి కూడా ఐపీఎల్‌లో ఫైనల్ వరకు వచ్చి రన్నర్‌గా నిలిచింది.

# రూ.40వేల కోట్ల ఎగుమతులకు దెబ్బ

ఉక్కు, అల్యూమినియంపై అమెరికా సుంకాలను రెట్టింపు చేయడంతో భారత ఎగుమతులు తీవ్రంగా ప్రభావితమవుతాయని ఆ రంగం పారిశ్రామిక వర్గాలు తీవ్ర ఆందోళన వ్యక్తం చేస్తోన్నాయి. స్టీల్, అల్యూమినియంపై ట్రంప్ ప్రతిపాదిత 50 శాతం సుంకాలు ఈ రంగాన్ని దెబ్బతీయనున్నాయని ఇంజనీరింగ్ ఎక్స్‌ఫోర్ట్ ప్రమోషన్ కౌన్సిల్ ఆఫ్ ఇండియా (ఇఇపిసి) తెలిపింది. ప్రస్తుతం యుఎస్‌కు ఏడాదికి 5 బిలియన్ డాలర్ల (దాదాపు రూ.40వేల కోట్ల పైగా) విలువ చేసే స్టీల్, అల్యూమినియం ఉత్పత్తులను భారత్ ఎగుమతి చేస్తోంది. మార్చి 18 నుంచి అమలు చేస్తోన్న 25 శాతం సుంకాలతో ఇప్పటికే గడ్డుకాలాన్ని ఎదుర్కొంటున్న భారత ఎగుమతుదారులపై తాజా పెంపు మరింత ప్రతికూలతలను పెంచనుంది."ఉక్కు, అల్యూమినియం ఉత్పత్తులపై 50 శాతం సుంకాన్ని యుఎస్ అమలు చేస్తే ఆ వస్తువుల ఎగుమతులు మరింత ఖరీదైనవిగా మారనున్నాయి. ఇది ఎగుమతుల తగ్గుదలకు దారి తీయవచ్చు". అని ఇవిపిసి ఇండియా పంకజ్ చద్దా అన్నారు. మరోవైపు బ్రిటన్ నుంచి దిగుమతి చేసుకునే ఉక్కు, స్టీల్‌పై ఉన్న 25 శాతం సుంకాన్ని అమెరికా మినహాయించిన విషయాన్ని చద్దా గుర్తు చేశారు. భారత్ కూడా ద్వైపాక్షిక చర్చల ద్వారా ఇలాంటి సానుకూల మినహాయింపును కోరాలని సూచించారు. అమెరికా చర్యలు భారత ఉత్పత్తిదారులు, ఎగుమతిదారుల లాభదాయకతను దెబ్బతీస్తుందని గ్లోబల్ ట్రేడ్ రీసెర్చ్ ఇన్షియేటివ్ (జిటిఆర్ఐ) వ్యవస్థాపకుడు అజరు శ్రీవాస్తవ ఇంతక్రితం ఆందోళన వ్యక్తం చేశారు. భారత్‌పై ఈ ప్రభావం ప్రత్యక్షంగా ఉంటుందన్నారు. ఈ సుంకాలకు ప్రతిస్పందనగా అమెరికా ఎగుమతులపై భారత్ ప్రతీకార సుంకాలను విధిస్తుందో లేదో చూడాలని అన్నారు. ట్రంప్ ప్రతిపాదిత 50 శాతం సుంకాలు భారత అల్యూమినియం ఇండిస్ట్రీని దెబ్బతీయనున్నాయని అల్యూమినియం అసోసియేషన్ ఆఫ్ ఇండియా (ఎఎఐ) ఆందోళన వ్యక్తం చేసింది.

# అదానీ గ్రూప్‌పై అమెరికా దర్యాప్తు తోసిపుచ్చిన అదానీ గ్రూప్




గౌతమ్ అదానీ గ్రూప్ మరోసారి వివాదాల్లో చిక్కుకుంది. గుజరాత్‌లోని తన ముంద్రా రేవు ద్వారా కొన్ని కంపెనీలు ఇరాన్ ఎల్‌పీజీ దిగుమతి చేసుకునేందుకు సహకరించిందనే ఆరోపణలు వెల్లువెత్తుతున్నాయి. ఈ ఆరోపణలపై అమెరికా దర్యాప్తు సంస్థలు దర్యాప్తు ప్రారంభించినట్టు వాల్‌స్ట్రీట్ జర్నల్ ఒక కథనం ప్రచురించింది. అయితే అదానీ గ్రూప్ ఈ ఆరోపణలను తోసిపుచ్చింది. ఇరాన్ నౌకలు ఏవీ కూడా ఎల్‌పీజీతో తమ రేవులకు రాలేదని స్పష్టం చేసింది. ఈ విషయంలో తమపై అమెరికా సంస్థలు దర్యాప్తు జరుపుతున్న విషయం కూడా తమకు తెలియదని తెలిపింది. కొన్నిసంస్థలు దురుద్దేశాలతో తమపై కావాలనే ఇలాంటి నిరాధారమైన ఆరోపణలు ప్రచారం చేస్తున్నాయని అదానీ గ్రూప్ తెలిపింది. 'మా రేవుల ద్వారా ఇరాన్ నుంచి వచ్చే ఎలాంటి సరుకుల ఎగుమతి, దిగుమతులను అనుమతించడం లేదు. అది మా విధానపరమైన నిర్ణయం. ఇరాన్ జెండాతో వచ్చే నౌకలు లేదా నేరుగా ఇరాన్ రేవుల నుంచి వచ్చే నౌకలు అన్నిటికి ఇది వర్తిస్తుంది' అని తెలిపింది. దేశంలో రుణ విభాగాన్ని ఉత్తేజితం చేయడంతో పాటు పలు రకాల అస్థిరతలను దీటుగా ఎదుర్కొనగల శక్తి కల్పించడం కోసం రిజర్వ్ బ్యాంక్ ఈసారి అర శాతం మేరకు రెపోరేటును తగ్గించవచ్చని ఎస్‌బీఐ అంచనా వేస్తోంది. బుధవారం ఆర్‌బీఐ ద్రవ్య విధాన కమిటీ (ఎంపీసీ) సమావేశాలు ప్రారంభమవుతాయి. శుక్రవారం ఆర్‌బీఐ గవర్నర్ సంజయ్ మల్హోత్రా ఎంపీసీ నిర్ణయాలను ప్రకటించనున్నారు.

# తెనాలిలో నల్ల బెలూన్లు, నల్లచొక్కాలతో టీడీపీ కార్యకర్తల నిరసన

**తెనాలి :** తెనాలిలో మంగళవారం సీఎం జగన్ పర్యటనకు సంబంధించి ఉద్రిక్త పరిస్థితులు నెలకొన్నాయి. ఐతానగర్ ప్రాంతంలో టీడీపీ కార్యకర్తలు ఆయన పర్యటనను వ్యతిరేకిస్తూ నల్లచొక్కాలు ధరించి, నల్ల బెలూన్లు ఎగురవేస్తూ నిరసన తెలిపారు. 'జగన్ గో బ్యాక్', 'రవికిరణ్ డెడ్‌బాడీ ఎక్కడ?' అనే ప్లకార్డులు పట్టుకుని నినాదాలు చేశారు. జగన్ నేరస్తులకు అండగా ఉంటున్నారని విమర్శించారు.

### చేపల కోసం వల వేస్తే

# అమ్మవారి విగ్రహం లభ్యం



**తాడిపత్రి :** పెద్దపప్పూరు మండలం పెద్దయక్కలూరు గ్రామానికి చెందిన జాలర్లు ఆదివారం రాత్రి చాగల్లు రిజర్వాయర్ దిగువ భాగంలో చేపల వేటకు వలలు వేసారు. ఈ సమయంలో వారికి మూడు అడుగుల ఎత్తు, సుమారు 30 కిలోల బరువున్న పంచలోహపు అమ్మవారి విగ్రహం లభించింది. విషయం తెలియగానే పెద్దపప్పూరు గ్రామస్తులు మేళతాళాలతో ఊరేగింపుగా విగ్రహాన్ని చౌడేశ్వరి దేవాలయానికి తీసుకెళ్లారు.

## అనంత జిల్లాలో ఉద్రిక్తత

**అనంతపురం :** అనంతపురం జిల్లా రుద్రంపేటలో మంగళవారం ఉద్రిక్తత వాతావరణం నెలకొంది. పల్లె రఘునాథరెడ్డి, ఎంపీపీ ఆదినారాయణ యాదవ్ అనుచరుల మధ్య వాగ్వాదం జరిగింది. భూవివాదం నేపథ్యంలో ఇరువర్గాలు పరస్పరం తోపులాటకు దిగాయి. ఆదినారాయణ మీడియా సమావేశానికి వస్తుండగా పల్లె వర్గం అడ్డుకోవటంతో ఉద్రిక్తత నెలకుంది. పరిస్థితిని అదుపులోకి తెచ్చేందుకు పోలీసులు చెదరగొట్టారు.

### వెన్నుపోటు దినాన్ని

# విజయవంతం చేయండి

**పలమనేరు:** పలమనేరులో రేపు జరగబోయే వెన్నుపోటు దినాన్ని విజయవంతం చేయాలని వీకోట ఎంపిపి యువరాజ్ మంగళవారం పిలుపునిచ్చారు. ఆయన మాట్లాడుతూ, పలమనేరు పట్టణంలోని సిల్క్ ఫామ్ నుండి ఆర్డీవో కార్యాలయం వరకు ర్యాలీ నిర్వహించడం జరుగుతుందన్నారు. అనంతరం ఆర్డీవోకు వినతిపత్రం సమర్పించడం జరుగుతుందన్నారు. ఈ కార్యక్రమానికి వికోట మండలం నుండి వైసీపీ నాయకులు, కార్యకర్తలు పెద్ద సంఖ్యలో తరలిరావాలన్నారు.

## గంగమ్మను దర్శించుకున్న ఎమ్మెల్యే



**చిత్తూరు :** చిత్తూరు నియోజకవర్గంలోని పలు గ్రామాల్లో మంగళవారం జరిగిన గంగమ్మ జాతర ల్లో ఎమ్మెల్యే గురజాల జగన్ మోహన్ పాల్గొన్నారు. చిత్తూరు నగర పాలక పరిధిలో ఇరువారం, ప్రశాంత్ నగర్, 190 రామాపురంలో ప్రతిష్టించిన గంగమ్మ తల్లిని దర్శించుకున్నారు. అమ్మవారికి పట్టు వస్త్రాలు సమర్పించి, హారతులు ఇచ్చి పూజలు చేశారు. జాతరకు విచ్చేసిన ఎమ్మెల్యేను స్థానిక నాయకులు, గ్రామస్తులు ఘన స్వాగతం పలికి ఊరేగింపు నిర్వహించారు.

## డ్రగ్స్ తరలిస్తూ అడ్డంగా బుక్కైన కానిస్టేబుల్

తిరుపతి, జూన్ 3(ఎ.ఎం.ఎస్): తెలంగాణ రాష్ట్రం హైదరాబాద్ లోని కూకట్పల్లిలో రూ.2 కోట్ల విలువైన డ్రగ్స్ తరలిస్తున్న సమయంలో ఆరుగురు ముఠా సభ్యులను సైబరాబాద్ ఎస్ఓటీ పోలీసులు అరెస్టు చేశారు. వీరిలో తిరుపతికి చెందిన కానిస్టేబుల్ గుణశేఖర్ కూడా ఉన్నాడు. బాపట్ల జిల్లా అద్దంకి నుంచి డ్రగ్స్ తీసుకువచ్చినట్లు గుర్తించారు. 840 గ్రాముల కొకైన్, ఇతర డ్రగ్స్, నగదు స్వాధీనం చేసుకున్నారు.

## పెద్దిరెడ్డిని కలిసిన వైసిపి రీజినల్ కోఆర్డినేటర్

పీలేరు, జూన్ 3(ఎ.ఎం.ఎస్): వైయస్సార్సీపి యువజన విభాగం రీజినల్ కోఆర్డినేటర్ గా ఎంపికైన హేమంత్ రెడ్డి మంగళవారం తిరుపతిలో పుంగనూరు ఎమ్మెల్యే పెద్దిరెడ్డి రామచంద్ర రెడ్డిని మర్యాదపూర్వకంగా కలిసి కృతజ్ఞతలు తెలిపారు. అనంతరం ఎమ్మెల్యే పెద్దిరెడ్డి మాట్లాడుతూ నాయకులు, కార్యకర్తల తో కలసి గ్రామాలలోని ప్రజల సమస్యలు తెలుసుకుని వాటిని పరిష్కరించే దశగా ముందుకు వెళ్లాలని అదే విధంగా పార్టీ అభివృద్ధి కోసం కృషి చేయాలని సూచించారు.

## ఏపీ రాష్ట్ర కాపు కార్పొరేషన్ చైర్మన్‌ను కలిసిన నాయకులు

సత్యవేడు నియోజకవర్గం జనసేన నాయకులు మంగళవారం విజయవాడలో ఆంధ్రప్రదేశ్ కాపు కార్పొరేషన్ చైర్మన్ కొత్తపల్లి సుబ్బరాయుడుని మర్యాదపూర్వకంగా కలిసారు. జనసేన నాయకులు పసుపులేటి విజయ్ కుమార్ సత్యవేడు నియోజకవర్గం లో కాపు ఎదుర్కొన్నటువంటి సమస్యలు వివరించారు. ఈ కార్యక్రమంలో బాలమురళీకృష్ణ, పసుపులేటి విజయ్ కుమార్, లోకేష్, తదితరులు పాల్గొన్నారు.

## గోవధను అడ్డుకుంటాం

**కర్నూలు :** గోవధను అడ్డుకుంటామని కేంద్ర యువజన క్రీడా మంత్రిత్వశాఖ కర్నూలు జిల్లా సలహాదారు, బీజేపీ యువ మోర్చా కోడుమూరు ఇంచార్జి వంగూరు రాజు యాదవ్ అన్నారు. మంగళవారం కర్నూలులో ఆయన మాట్లాడుతూ గోవధను తీవ్రంగా వ్యతిరేకిస్తూ, పోలీసులు గట్టి చర్యలు తీసుకోవాలని కోరారు. గోమాతలు హిందువులకు దైవం, దేశ సంస్కృతి భాగమని, అవి లేకుండా సేంద్రియ వ్యవసాయం అసాధ్యమని అన్నారు. చెక్‌పోస్టులు, అవగాహన కార్యక్రమాలు అవసరమని సూచించారు.

### శ్రీశైలం డ్యామ్‌ను పరిశీలించిన

# సైంటిస్టుల బృందం

**శ్రీశైలం:** శ్రీశైలం డ్యామ్‌ను సెంట్రల్ వాటర్ పవర్ రీసెర్చ్ స్టేషన్‌కు చెందిన నలుగురు శాస్త్రవేత్తల బృందం మంగళవారం పరిశీలించింది. 2009లో భారీ వరదల వల్ల ఏర్పడిన గొయ్యి, గ్యాలరీ, గేట్లు, అప్రోచ్ రోడ్లను వారు పరిశీలించారు. అప్పట్లో నిపుణుల కమిటీ డ్యామ్ భద్రతకు ప్రమాదం ఉన్నట్లు నివేదిక ఇచ్చింది. ఖరీఫ్ సీజన్ ప్రారంభంలో వరదల కారణంగా అధికారులు ముందస్తు జాగ్రత్తలు తీసుకుంటున్నారు. త్వరలో ప్రభుత్వానికి నివేదిక సమర్పించనుంది.

## ఘనంగా మోదకొండమ్మ జాతర

**మాడుగుల :** ఉత్తరాంధ్ర ఆరాధ్య దైవం మాడుగుల ప్రాంత ఇలవేల్పు శ్రీ మోదకొండమ్మ వారి జాతర మహోత్సవము మంగళవారం ఘనంగా జరిగింది. ఆలయ కమిటీ ఆధ్వర్యంలోఉదయంఆధ్వర్యంలో ఉదయం నుంచి రాత్రి వరకు వేలాదిమంది భక్తులు అమ్మవారిని దర్శించుకుని తీర్థ ప్రసాదాలు స్వీకరించారు. ఈ సందర్భంగా అనకాపల్లి ఎంపీ సీఎం రమేష్, ఎమ్మెల్యే బండారు, మాజీ ఎమ్మెల్సీ మాధవ్, వెలమ కార్పొరేషన్ చైర్మన్ పివిజి కుమార్, ఎంపీపీ రాజారాం తదితరులు అమ్మవారిని దర్శించుకున్నారు.

# 97.96 శాతం పింఛన్లు పంపిణీ

**అనకాపల్లి :** అనకాపల్లి జిల్లాలో ఎన్టీఆర్ భరోసా పథకం ద్వారా 97.96 శాతం పింఛన్లు శనివారం, పంపిణీ చేశారు అని డీఆర్డీఏ ప్రాజెక్ట్ డైరెక్టర్ శచీదేవి తెలిపారు. జిల్లాలో 2,54,962 మందికి పింఛన్లు ఇవ్వాల్సి ఉండగా, ఇప్పటివరకు 2,49,902 మందికి అందినట్లు చెప్పారు. జూన్ 1 ఆదివారం కావడంతో ముందురోజే పంపిణీ ప్రారంభించినట్టు మంగళవారం పేర్కొన్నారు.

## 12,927 దరఖాస్తులకు ఆమోదం

**నర్సీపట్నం:** మాకవరపాలెం మండలంలో అన్నదాత సుఖీభవ పథకానికి 15,647 దరఖాస్తులు అందగా, అందులో 12,927 దరఖాస్తులకు అప్రూవల్ ఇచ్చామని ఏవో చిరంజీవి మంగళవారం తెలిపారు. మృతి చెందిన వారు, ప్రభుత్వ ఉద్యోగులు తదితర అనర్హులుగా 837 దరఖాస్తులను తిరస్కరించామని, వివిధ సమస్యల కారణంగా 1883 దరఖాస్తులను రెవెన్యూ అధికారులకు పంపామని తెలిపారు.

## వారికి ఇంటి వద్దకే రేషన్

**పాయకరావుపేట :** నక్కపల్లి మండలం చందనాడ గ్రామంలో 65 ఏళ్లు నిండిన వృద్ధుల ఇంటికి రేషన్‌ను డోర్ డెలివరీ ద్వారా అందిస్తున్నారు. గ్రామంలో 40 మంది వృద్ధులు ఉండగా, ఇప్పటివరకు 37 మందికి బయోమెట్రిక్ ద్వారా రేషన్ అందజేశామని రేషన్ డీలర్ సూరకాసుల పెదబాబు తెలిపారు. గ్రామంలో రేషన్ పంపిణీ సజావుగా కొనసాగుతున్నదని ఆయన మంగళవారం పేర్కొన్నారు.

## యోగ సాధన వల్ల మానసిక ఒత్తిడిని అధిగమిస్తాం

**అరకులోయ :** అంతర్జాతీయ యోగా దినోత్సవాన్ని పురస్కరించుకుని మంగళవారం అరకు ట్రైబల్ మ్యూజియంలో 'యోగ ఆంధ్ర' కార్యక్రమంలో వెయ్యి మంది పాల్గొని యోగా సాధన చేశారు. ఈ కార్యక్రమంలో ఎమ్మెల్యే రేగం మత్స్యలింగం, సబ్ కలెక్టర్, విజయనగరం ఆర్టీసీ చైర్మన్ సియ్యారి దొన్నుదొర, ప్రభుత్వ అధికారులు, ఉద్యోగులు పాల్గొన్నారు. యోగా మానసిక ఒత్తిడిని తగ్గిస్తుందని ఎమ్మెల్యే తెలిపారు.

## తొలి ఏడాదిలోని 70 శాతం హామీలు అమలు

**శృంగవరపుకోట :** తొలి ఏడాదిలోనే 70 శాతం హామీలు అమలు చేసే ఘనత కూటమి ప్రభుత్వానికే దక్కుతుందని ఎమ్మెల్యే కోళ్ల లలిత కుమారి అన్నారు. మంగళవారం ఎల్కోట టిడిపి కార్యాలయంలో మాట్లాడుతూ కుంభకోణాలు నుండి ప్రజల దృష్టి మరల్చడానికే వైసీపీ ధర్నాల డ్రామాలు ఆడుతున్నారని మండిపడ్డారు. సంక్షేమం, అభివృద్ధిని సమపాలనలో చేస్తున్న ఏకైక నాయకుడు సీఎం చంద్రబాబు అని కొనియాడారు. గత ప్రభుత్వం రాష్ట్ర అభివృద్ధిని గాలికొదిలేసిందని దుయ్యబట్టారు.

## గజపతిరాజుతో భేటీ అయినా డీసీసీబీ చైర్మన్



**విజయనగరం :** కేంద్ర మాజీ మంత్రి పూసపాటి అశోక్ గజపతిరాజుతో డీసీసీబీ చైర్మన్, టీడీపీ జిల్లా అధ్యక్షుడు కిమిడి నాగార్జున విజయనగరంలోని అశోక్ బంగ్లాలో భేటీ అయ్యారు. వారు జిల్లాకు సంబంధించిన పలు అంశాలు, తాజా రాజకీయ పరిస్థితులపై చర్చించారు. ఈ సమావేశంలో జిల్లాకు చెందిన టీడీపీ నాయకులు ఇతరులు పాల్గొన్నారు.

## గంజాయి సేవిస్తున్న ఇద్దరు అరెస్ట్



**విజయనగరం :** విజయనగరంలోని రామానాయుడు రోడ్డులో గంజాయి సేవిస్తున్న ఇద్దరినీ పోలీసులు అరెస్ట్ చేశారు. ముందస్తు సమాచారంతో దాడులు చేయగా వుడా కాలనీ కి చెందిన భరత్, లంకాపట్నంకు చెందిన మనోహర్‌ను అదుపులోకి తీసుకున్నారు. నిందితుల వద్ద నుంచి 375 గ్రాముల గంజాయి, రూ.350 నగదు స్వాధీనం చేసుకున్నారు. వారు గంజాయిని సేవించడమే కాక విక్రయిస్తున్నారని సమాచారం.

### కనిగిరిలో జరిగే వెన్నుపోటు

## కార్యక్రమాన్ని జయప్రదం చేయండి




**కనిగిరి :** కనిగిరి వైసిపి ఇన్ ఛార్జ్ దద్దాల నారాయణ ఆదేశాల మేరకు మంగళవారం హనుమంతునిపాడులోని వైసిపి కార్యాలయంలో వైసిపి నాయకులు వెన్నుపోటు దినం పోస్టర్ ను ఆవిష్కరించారు. వైసిపి నేత శ్రీనివాస్ రెడ్డి మాట్లాడుతూ కూటమి ప్రభుత్వం ఏర్పడి ఏడాది కాలం అయిన ఎన్నికలలో ఇచ్చిన హామీలను అమలు చేయకుండా ప్రజలను వెన్నుపోటు పొందించిందన్నారు. దీనికి నిరసనగా బుధవారం కాలేజీలో జరిగే వెన్నుపోటు దినం కార్యక్రమాన్ని జయప్రదం చేయాలన్నారు

## సచివాలయానికి ముఖ్యమంత్రి, ఉప ముఖ్యమంత్రి చిత్రపటాలు అందుచేత

**కనిగిరి:** కూటమి ప్రభుత్వం ఏర్పడి ఏడాది దాటిన దర్భంగా మంగళవారం కనిగిరి పట్టణంలోని పాతూరు 6వ సచివాలయంలో ముఖ్యమంత్రి చంద్రబాబు, ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ చిత్రపటాలను కూటమి నాయకులు సచివాలయ సిబ్బందికి అందజేశారు. ఈ కార్యక్రమంలో టిడిపి, జనసేన, బిజెపి నాయకులు నరసింహారావు, కొండలరావు, వెంకటేశ్వర్లు తదితరులు పాల్గొన్నారు

### మహిళలకు స్వయంఉపాధి కల్పించడమే

# ప్రభుత్వ ధ్యేయం




శ్రీకాకుళం, జూన్ 3(ఎ.ఎం.ఎస్): పొందూరు మండల కేంద్రంలో బీసీ ఫైనాన్స్ కార్పొరేషన్ సహకారంతో నిర్వహిస్తున్న ఉచిత కుట్టు మిషన్ శిక్షణ కార్యక్రమాన్ని మంగళవారం స్థానిక ఎమ్మెల్యే, పియుసి చైర్మన్ కూన రవికుమార్ ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, మహిళలు ఆర్థికంగా బలపడేందుకు, ఇతరులకు ఉపాధి కల్పించేందుకు ఈ శిక్షణ ఉపయోగపడుతుందని, ప్రభుత్వం అన్ని రంగాల్లో మహిళల అభివృద్ధికి అనేక పథకాలు అమలు చేస్తుందని తెలిపారు.

### నరసన్నపేట మాజీ ఎంపీటీసీపై

## పంచాయితీ పాలకవర్గం ధ్వజం

**నరసన్నపేట :** నరసన్నపేట మాజీ ఎంపీటీసీ జామి వెంకటరావు సోషల్ మీడియాలో ఆయన తీరుపై పంచాయితీ పాలకవర్గం మండిపడ్డారు. మంగళవారం పంచాయతీ కార్యాలయంలో సర్పంచ్, ఉప సర్పంచ్ తో పాటు వార్డు సభ్యులు మాట్లాడుతూ వెంకటరావు ఆరోపణలు సరియైన ఆరోపణలు కాదంటూ ఆయనపై విరుచుకు పడ్డారు. వైఫల్యం చెందిందని పాలకవర్గంపై మాట్లాడడం సరికాదని, ఈ విషయమై చర్చకు తామంతా సిద్ధమని ఎక్కడికి రమ్మంటే అక్కడికి వస్తామని, లేదా ఇక్కడకు రావాలని వారు డిమాండ్ చేశారు.

## రైతులకు అండగా కూటమీ ప్రభుత్వం..

**నరసన్నపేట :** రాష్ట్రంలో వ్యవసాయాన్ని లాభసాటిగా కొనసాగించేందుకు కూటమి ప్రభుత్వం ఎంతో కృషి చేస్తుందని ఎమ్మెల్యే బగ్గు రమణమూర్తి తెలిపారు. మంగళవారం పోలాకి మండల పరిషత్ కార్యాలయంలో రైతులకు విత్తనాల పంపిణీ కార్యక్రమంలో భాగంగా ఆయన పాల్గొన్నారు. ఎమ్మెల్యే మాట్లాడుతూ రైతులకు అవసరమయ్యే యాంత్రిక సామాగ్రిని కూడా రాయితీపై ప్రభుత్వం అందిస్తుందని వీటిని సద్వినియోగం చేసుకోవాలని ఆయన కోరారు.

## కాకాణి బెయిల్‌పై విచారణ రేపటికి వాయిదా

**నెల్లూరు :** వైసీపీ నేత, మాజీ మంత్రి కాకాణి గోవర్ధన్ రెడ్డి బెయిల్, పోలీసుల కస్టడీ పిటిషన్లపై విచారణ బుధవారానికి వాయిదా పడింది. అక్రమ మైనింగ్, పేలుడు పదార్థాల వినియోగం కేసులో కాకాణి ప్రస్తుతం నెల్లూరు జైలులో రిమాండ్ ఖైదీగా ఉన్నారు. అలాగే మద్యం కేసులో అరెస్టయిన ఏడుగురు నిందితులకు మంగళవారంతో రిమాండ్ ముగియనుంది. వారిని సిట్ అధికారులు విజయవాడ కోర్టులో హాజరుపరిచారు.

### బ్రహ్మోత్సవాలకు రావాలని

## మాజీ ఉప రాష్ట్రపతికి ఆహ్వానం

**ఉదయగిరి :** నరవాడ (దుత్తలూరు మండలం)లోని శ్రీ వెంగమాంబ పేరంటాలు అమ్మవారి బ్రహ్మోత్సవాలు ఈ నెల 15 నుంచి 19 వరకు నిర్వహించనున్నారు. ఈ ఉత్సవాలకు హాజర కావాలంటూ మాజీ ఉప రాష్ట్రపతి ముప్పవరపు వెంకయ్య నాయుడికి ఎమ్మెల్యే కాకర్ల సురేష్, నరవాడ మాజీ సర్పంచ్ మల్లంపాటి గురవయ్య నాయుడు మంగళవారం మర్యాదపూర్వకంగా కలిసి ఆహ్వాన పత్రిక అందించారు.

## అనుమానాస్పద స్థితిలో మహిళ మృతి

**తెనాలి :** తెనాలిలోని ముత్యంశెట్టిపాలెంకు చెందిన 60 ఏళ్ల మల్లేశ్వరి అనుమానాస్పద స్థితిలో మృతి చెందింది. టిఫిన్ బండి నడుపుతూ ఒంటరిగా జీవించే ఆమె ఇంట్లో శవంగా మారింది. వస్తువులు చెల్లాచెదురుగా పడి ఉన్నాయి. బీరువాలో ఉన్న నగదు, ఆభరణాలు కనిపించకపోవడంతో కుమార్తె పోలీసులకు ఫిర్యాదు చేయగా కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు.

### సైనికుడు సేవకుడు పుస్తకాన్ని

## ఆవిష్కరించిన గవర్నర్ దత్తాత్రేయ




**గుంటూరు :** ఇండియన్ ఎయిర్ ఫోర్స్ లో పనిచేస్తూ బంగ్లాదేశ్ తో జరిగిన యుద్ధంలో పాల్గొన్న చలసాని బలరామయ్య జీవిత చరిత్ర సైనికుడు సేవకుడు పుస్తకాన్ని హిమాచల్ ప్రదేశ్ గవర్నర్ బండారు దత్తాత్రేయ ఆవిష్కరించారు. డిఫెన్స్ కు రూ.కోటి 8 లక్షల విరాళం ఇచ్చిన బలరామయ్య దాతృత్వాన్ని తెనాలికి చెందిన ప్రముఖ దర్శకుడు దోనెపూడి దిలీప్ రాజా బండారు దత్తాత్రేయ దృష్టికి తీసుకువచ్చారు. చలసాని బలరామయ్యను గవర్నర్ దత్తాత్రేయ సత్కరించారు.

# హాస్మత్ పేట టూ వైష్ణవి టెంపుల్ పర్యటన:ముద్దం





కంటోన్మెంట్ (ప్రశ్న న్యూస్) కూకట్పల్లి నియోజకవర్గం ఓల్డ్ బోయిన్ పల్లి డివిజన్ లో సుడిగాలి పర్యటన ముద్దం నర్సింహా యాదవ్.డివిజన్ పరిధిలో నెలకొన్న మౌళిక సదుపాయాల కల్పనలో ఆయన ఫోకస్ చేస్తున్నారు. దశల వారీగా కాలనీలు, బస్తీలు గుర్తించి సమస్యలు తలెత్తకుండా చర్యలు తీసుకోవాలని మున్సిపల్ అధికారులకు,సంబంధింత వివిధ విభాగాలకు చెందిన అధికారులు సూచనల చేశారు.ఈ నేపథ్యంలో నిన్న మంగళవారం బోయిన్ పల్లి హాస్మత్ పేట చౌరస్తా నుంచి వైష్ణవి మాత ఆలయం ఎదురుగా ఉన్న కాలనీలో గత కొన్ని రోజులుగా నెల కొన్న మౌళిక సమస్యలు పై స్థానికులను అడిగి తెలుసుకున్నారు.ముఖ్యంగా డ్రైనేజ్ సమస్య, మంచినీటి సరఫరా,విద్యుత్ స్తంభాలు, కేబుల్ బంచ్ లైన్ ద్వారా సింగల్ ఫేస్ టు త్రి ఫేస్ విద్యుత్ సరఫరా చేయాలని కార్పోరేటర్ ముద్దం నర్సింహా యాదవ్ దృష్టికి తెచ్చారు.ఆయన యుద్ధప్రాతిపదికన జిహెచ్ఎంసి అధికారులతో చర్చించి సమస్యలను వేంటనే పరిష్కరించాలని ఆదేశించారు.ఈకార్యక్రమంలో డివిజన్ జనరల్ సెక్రెటరీ హరినాథ్, జిహెచ్ఎంసి ఏఈ ఆశ,వర్క్ ఇన్స్పెక్టర్ శ్రీకాంత్,వాటర్ వర్క్స్ మేనేజర్ తేజ లక్ష్మణ్ యాదవ్ ఎలక్ట్రికల్ కృష్ణ లైన్మెన నవీన్ రెడ్డి,బస్తీ వాసులు దామోదర్ వర్మ అశోక్ వెంకటయ్య తదితరులు పాల్గొన్నారు.

అలాగే ప్రభుత్వ రేషన్ దుకాణాల్లో సరుకులు ఉంటున్నాయా, అవి ప్రజలకు అందుబాటులో ఉన్నాయాంటూ షాపు నిర్వాహకులను అడిగి తెలుసుకుని ప్రజలకు ఎలాంటి ఇబ్బంది కలగకూడదని హెచ్చరించారు.డివిజన్ పరిధిలో ఇటీవల అనారోగ్యంతో బాధపడుతున్న వెంకటేష్ గౌడ్ని ఆరోగ్య పరిస్థితులు అడిగి తెలుసుకున్నారు,ఏమైనా ఇబ్బందులు ఉంటే తప్పనిసరిగా నా దృష్టికి తీసుకురావాలని కోరారు ముద్దం నర్సింహా యాదవ్.ఈ కార్యక్రమంలో డివిజన్ సీనియర్ నాయకులు కర్రె జంగయ్య, బిసి సెల్ అధ్యక్షుడుమట్టి శ్రీనివాస్, డివిజన్ ఎస్సీ సెల్ అధ్యక్షుడు బుర్రి యాదగిరి,అశోక్,గణేష్ బిఆర్ఎస్ సీనియర్ నాయకుడు పోచయ్య,శ్యామ్ మోహన్,ముదిరాజ్,మక్కల మహేష్,కుమ్మరి రాజు,రాజు గౌడ్ తదితరులు పాల్గొన్నారు. డివిజన్లో నేతల జన్మదిన వేడుకలు:ఓల్డ్ బోయిన్ పల్లి 119 డివిజన్ లో నేతల జన్మదిన వేడుకలు ఘనంగా నిర్వహించిన ముద్దం. సీనియర్ నాయకులు ఆబిద్ భాయ్,ఇబ్బు బాయ్ పుట్టినరోజు సందర్భంగా ఓల్డ్ బోయిన్ పల్లి డివిజన్ కార్పొరేటర్ ముద్దం నరసింహ యాదవ్ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన జన్మదిన వేడుకలు సందర్భంగా కేక్ కట్ చేసి శాలువాతో సన్మానించి పుట్టినరోజు శుభాకాంక్షలు తెలిపారు.బిఆర్ఎస్ పార్టీ సీనియర్ నాయకులు కర్రె జంగయ్య,ఇర్ఫాన్ బాయ్, హరినాథ్,బిఆర్ఎస్ యువ నాయకుడు ముద్దం మల్లికార్జున్ యాదవ్,మట్టి శ్రీనివాస్,బుర్రి యాదగిరి పోచయ్య రాజు గౌడ్ వెంకటేష్ అశోక్ శ్యామ్ మోహన్ వెంకటేష్ యాదవ్ ముదిరాజ్ మహేష్ కుమ్మరి రాజు సాయి ప్రతాప్ జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు.

# నాయక్ నహీ కల్ నాయక్ హూ మై







కంటోన్మెంట్ (ప్రశ్న న్యూస్) సికింద్రాబాద్ కంటోన్మెంట్ బోర్డు పరిధిలో నెలకొన్న మౌళిక సదుపాయాల కల్పన విషయంలో ఖర్చు ఊహించు కుంటేనే వణుకువస్తుంది. అలాగే ఎనిమిది వార్డుల్లో పరిపాలన అందించడం అంటే అంతా ఆషామాషీ వ్యవహారం కాదు.కత్తిమీద సాము లాంటిది.కానీ గతంలో ఎంతో మంది అధికారులు వచ్చారు పోయారు అది అందరికీ తెలిసిందే!కానీ ఇప్పుడు వచ్చే వారు సాదా సీదా వ్యక్తి కాదు.అద్భుతాలు సృష్టించే అపర చాణక్యుడు.ఆయననే సికింద్రాబాద్ కంటోన్మెంట్ బోర్డుసిఇవో"మధుకర్నాయక్" అసలు ఆయన నిర్ణయాలు సాహసోపేతమైనవి.ఏ అధికారులు చేయలేనిది ఆయన చేసి చూపించారు "ఎలివేటెడ్ కారిడార్ల"ప్రాజెక్టు.దీని వల్ల రక్షణ మంత్రిత్వ శాఖకు,రాష్ట్ర ప్రభుత్వం నుంచి అక్షరాల "303"కోట్ల పై చిలుకు రాబోతుంది.అది ఎంఓడి నుంచి తిరిగి "303"కోట్లు సికింద్రాబాద్ కంటోన్మెంట్ బోర్డు అభివృద్ధికి రాబోతోంది అంటే కేవలం ఆ క్రెడిట్ సిఇవో దే! అలాగే మరో అద్భుతమైన విషయం ఏమిటంటే,గత ఇరవై సంవత్సరాలుగా మడ్ ఫోర్డ్ క్రీడా మైదానం అభివృద్ధికి స్థానికులు ఎంత కృషి చేసినా ఫలితం శూన్యం గానే మిగిలిపోయింది.కానీ స్థానిక ఎమ్మెల్యే శ్రీ గణేష్ సహాయ సహకారాలతో బోర్డు సిఇవో మధుకర్ నాయక్ స్పోర్ట్స్ అథారిటీ అధికారులతో పలు మార్లు సమావేశం అయ్యి ఎట్ట కేలకు "ధోబి గట్ క్రీడా మైదానం డెవలప్మెంట్ కోసం రాష్ట్ర ప్రభుత్వం నుంచి అక్షరాల 23:50 కోట్ల రూపాయల విడుదల చేసింది అంటే ఆ గొప్ప తనం కేవలం సిఇవో మధుకర్ నాయక్ దే నంటూ పలు సందర్భాల్లో ఎమ్మెల్యే శ్రీ గణేష్ తెలిపిన విషయం తెలిసిందే! సికింద్రాబాద్ కంటోన్మెంట్ బోర్డు పరిధిలో ఉన్న క్రీడాకారులు జాతీయ అంతర్జాతీయ స్థాయిలో వారి ప్రతిభను కనబరిచారు.ఇక ఈక్రీడా మైదానం అందుబాటులోకి వస్తే అది పూర్తిగా ఇద్దరంటే ఇద్దరే దానికి కారణం ఒకటి సిఇవో, రెండోవది ఎమ్మెల్యే.మరో అద్భుతమైన విషయం ఏమిటంటే బోర్డు పరిధిలో ఎవ్వరూ ఊహించని అంశం "బిల్డింగ్ బైలాస్" నూతన బిల్డింగ్ బైలాస్ ని అందుబాటులోకి తీసుకురావాలని కోరికతో సవాలుగా తీసుకొని రక్షణ మంత్రిత్వ శాఖకు ప్రతిపాదనలు పంపారు. ఎంఓడికి పంపిన ప్రతిపాదనలో కొన్ని లోపాలు ఉన్నాయని వాటిని సరి చేసి పంపాలన్నారు రక్షణ మంత్రిత్వ శాఖ అధికారులు.ఈ నేపథ్యంలో సిఇవో మధుకర్ నాయక్ దృఢ సంకల్పంతో కంటోన్మెంట్ చీఫ్ ఇంజనీర్ ఉమాశంకర్, దినేష్ సహాయ సహకారాలతో ప్రతిపాదనలను సరి చేసి రక్షణ మంత్రిత్వ శాఖ పంపితే సానుకూలంగా స్పందించి న్నట్లు సమాచారం, ఒకవేళ ఇదే నిజమైతే రేపు జరగబోయే బోర్డు సమావేశం నుంచి నూతన "బిల్డింగ్ బైలాస్"అందుబాటులోకి వస్తుందని విశ్వసనీయ సమాచారం.ఇక కంటోన్మెంట్ బోర్డు పరిధిలో అక్రమా నిర్మాణాలకు చెక్ పడినట్లే! ఇన్ని అద్భుతాలను సృష్టించిన అధికారి సామాన్యుడిలా ఉంటూ అందరినీ చిరుమందహాసంతో పలకరిస్తూ అందరి మనస్సు గెలుచుకున్న వ్యక్తి సికింద్రాబాద్ కంటోన్మెంట్ బోర్డుసిఇవో మధుకర్ నాయక్. ఆయన పుట్టిన రోజు సందర్భంగా బోర్డు అధికారులు సిబ్బంది జన్మదిన శుభాకాంక్షలు తెలియజేశారు. అలాగే రాజకీయ నాయకులు, కాలనీ వాసులు, బస్తీ లీడర్లు, సీనియర్ పాత్రికేయులు అన్ని వర్గాల ప్రజలు పుట్టినరోజు శుభాకాంక్షలు తెలిపారు.

# బిహారీరౌత్ అనుమానాస్పద మృతి పై అనుమానాలేన్నో?

**- మృతుడి తలకి, ఒంటిపై గాయాలు ఉన్నట్లు పోలీసులు గుర్తింపు.**

**- రాత్రేమే బీర్ పీయే సుబే మరగయే! ఏ క్యాహై,కుచ్ తోబీ హై బాయ్ ?**

**- బీహార్ రౌత్ మృతదేహాన్ని, ఘటనాస్థలిన్నీక్షుణ్ణంగా పరిశీలిస్తున్న క్లూస్ టీం.**





కంటోన్మెంట్ (ప్రశ్న న్యూస్) సికింద్రాబాద్ బోయిన్ పల్లి పోలీస్ స్టేషన్ పరిధిలో నిర్మాణంలో ఉన్న భవనం పై నుంచి ప్రమాదవశాత్తు కింద జారి బీహార్ రౌత్ అనే భవన కార్మికుడు మృతి చెందడా లేక ఎవరైనా హత్య చేశారా అన్న కోణంలో పోలీసులు దర్యాప్తు చేస్తున్నారు.నిన్న బోయిన్ పల్లి పోలీసులకు మధ్యాహ్నం 12:00 గంటలకు దినేష్ బీహార్ రౌత్ తండ్రి బీహార్ పారిక్ రౌత్ వయస్సు 19 సంవత్సరాలు, వృత్తి: కార్మికుడు ఇంటి అడ్రస్ ప్లాట్ నెంబర్: 04, సర్వే నెంబర్:231,235, శ్రీ స్వామి అయ్యప్ప సొసైటీ, చిన్న తో కట్టి న్యూ బోయిన్ పల్లి.తన తండ్రి సివిల్ వర్క్ గా గత రెండు నెలలుగా పనిచేస్తున్నట్లు, ఆయన కుమారుడు ఉదయం వచ్చి చూసేసరికి భవనం వెనుక భాగాన ఉన్న ఖాళీ స్థలంలో విగతజీవిగా పడి ఉండడం, అలాగే తన తలకు గాయాలు, కూడి చెయ్యి విరిగి నట్లు ఫిర్యాదులో తనయుడు పేర్కొన్నారు. అదిగాక బీహార్ పారిక్ రౌత్ వయస్సు 47 సంవత్సరాలు ఆయనకు ఎవరు శత్రువులు లేరని,ఈ మరణం వెనుక ఉన్న చిక్కు ముడిని విప్పి న్యాయం చేయాలని విజ్ఞప్తి చేశారు బాధితులు. సంఘటన స్థలంలో పోలీసులు: అసలేం జరిగిందనే కోణంలో పోలీసుల దర్యాప్తు! రెండొౌతస్థుల మేడపై నుంచి జారీ పడుతే పడాల్సిన చోటు పడకుండా సుమారు ఎనిమిది నుంచి పది అడుగుల దూరంలో శవం ఉండడం పలు అనుమానాలకు దారితీస్తోంది. సంఘటన స్థలంలో క్లూస్ టీం క్షుణ్ణంగా పరిశీలిస్తున్నారు. ఒక వేళ ఏమైనా నేరం చోటు చేసుకుంటే నేరస్తులు ఎంతటి వారైనా పోలీసులకు దొరకకుండా పోరు. కానీ బోయిన్ పల్లి పోలీసులు మాత్రం అనుమానాస్పద మృతిగా కేసు నమోదు చేశారు.ఫోరెన్సీ నివేదిక వస్తే గాని వాస్తవాలు వెలుగులోకి రావు అంటున్నారు పోలీసులు. ఏదేమైనా "రౌత్ జారీ పడ్డడా లేక తొసెశారా? సంఘటన స్థలంలో బోయిన్ పల్లి ఇన్స్పెక్టర్ తిరుపతి రాజు, ఎస్సై శివశంకర్, గిరిధర్, డిఐ, సిబ్బంది, క్లూస్ టీం ఉన్నారు.

### బోర్డు అనుమతులు ఉన్నాయా:?

సికింద్రాబాద్ కంటోన్మెంట్ బోర్డు నుంచి భవన నిర్మాణ అనుమతులు ఉన్నాయా లేవా అనే అనుమానాలు వ్యక్తమవుతున్నాయి. ఇష్టానుసారంగా నిర్మాణాలు చేపడుతున్నారు అక్రమార్కులు.ఈ నేపథ్యంలో అమాయక నిరుపేదకార్మికులు పై అంతస్తుల నుంచి జారీ పడి మరణిస్తున్నారు.వాస్తవం ఏమిటంటే బోర్డు పరిధిలో అక్రమా నిర్మాణాలు అధికారులు గుర్తించి ఎక్కడ కూల్చివేస్తారోనని భయంతో ఇతర రాష్ట్రాలకు చెందిన కార్మికుల సహాయంతో రాత్రి పగళ్లు తేడా లేకుండా పని చేయిస్తున్నారు సదరు కాంట్రాక్టుర్లు.ఈ మధ్యకాలంలో బోర్డు పరిధిలో ఉన్న ఏడు పోలీస్ స్టేషన్ పరిధిలో పదుల సంఖ్యలో కార్మికులు ప్రాణాలు గాల్లో కలిసిపోతున్నాయి. ఇప్పటికైనా బోర్డు ఇంజనీరింగ్ అధికారులు ఓ కన్ను వేస్తే పేద మధ్యతరగతి కుటుంబంలో పెద్ద దిక్కులను కోల్పోకుండా ఉంటారు.

# భూ హక్కులను కల్పించే దిశగా రెవెన్యూ సదస్సులు



బోయినిపల్లి,(ప్రశ్న న్యూస్) తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా అమలు చేస్తున్న భూభారతి కార్యక్రమాలను పురస్కరించుకొని మంగళవారం రాజన్న సిరిసిల్ల జిల్లా, బోయినిపల్లి మండల కాంగ్రెస్ పార్టీ ఎస్సీ సెల్ అధ్యక్షులు ల్యాగల దేవయ్య ఒక ప్రకటన విడుదల చేశారు. "భూభారతి సదస్సుల ద్వారా భూములపై రైతులకు హక్కులు కల్పించడం,భూ వివాదాల నివారణ లక్ష్యంగా తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం పని చేస్తోందని,భూ పట్టాల పంపిణీ,రికార్డుల డిజిటలైజేషన్ వంటి చర్యలతో రైతులకు న్యాయం జరుగుతుందని,మండల ప్రజలు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని ప్రకటనలో దేవయ్య పేర్కొన్నారు.

# రాజకీయ వ్యాఖ్యలతో దేశ సమగ్రతకు ముప్పు



న్యూఢిల్లీ : కాంగ్రెస్ సీనియర్ నేత సల్మాన్ ఖుర్షీద్ దేశంలో రాజకీయ విభజనరేఖల పట్ల తీవ్రస్థాయిలో ఆందోళన వ్యక్తం చేశారు. భారత్ ఎంపిల అఖిలపక్ష బృందంలో భాగంగా ఆయన తూర్పు ఆసియా దేశాల్లో పర్యటించారు. ఉగ్రవాదం పట్ల భారతదేశపు ఉమ్మడి వైఖరిని చాటడం ఈ బృందం అంతర్లీన లక్ష్యం. ఓ వైపు ఈ అత్యుత్తమ సందేశం వెలువరించే ప్రయత్నాల దశలోనే దేశంలోని కొందరు నేతలు కొ న్ని విషయాలపై ఇష్టం వచ్చిన వ్యాఖ్యలకు దిగుతున్నారు. జాతీయ భద్రత సంబంధిత విషయాలను కూడా ప్రస్తావించడం అనుచితం అని ఈ మాజీ విదేశాంగ మంత్రి వ్యాఖ్యానించారు. ఆయన ఇటీవలే ఆర్టికల్ 370పై చేసిన వ్యాఖ్యలు పార్టీలో ఆయనకు ఇబ్బందికరంగా మారాయి. ఉగ్రవాదంపై పోరుకు దౌత్యం సాగిస్తూ విదేశాలలో ఉన్నప్పుడు దేశంలో చెలరేగుతున్న రాజకీయ వివాదాలతో అసలు లక్ష్యం దెబ్బతింటుందని ఆయన విమర్శించారు. ఇటువంటి వైఖరితో నిజానికి దేశభక్తిని చాటుకునే వారికి గడ్డు పరిస్థితి ఏర్పడుతుందని వ్యాఖ్యానించారు. ఇతర దేశాలకు సరైన రీతిలో దేశం తరఫున ఓ సమగ్ర సందేశం తీసుకుని వెళ్లినప్పుడు అందుకు విరుద్ధంగా ఉండే ఎటువంటి వ్యాఖ్యలకు ఏ పార్టీ నేతలు దిగినా అది జాతీయ ప్రయోజనాలకు విరుద్ధం అవుతుందన్నారు.

# బంగారం ధర రూ. 12,000 తగ్గుతుందా?



కేడియా అడ్వైజరీ డైరెక్టర్ అజయ్ సురేష్ కేడియా మాట్లాడుతూ.. ప్రస్తుతం బంగారం ధర కొంతవరకు పెరుగుతున్నప్పటికీ, రాబోయే కాలంలో బంగారం ధర తక్కువగా ఉంటుందని భావిస్తున్నారు. గత కొన్ని నెలలుగా బంగారం ధర చాలా హెచ్చుతగ్గులకు లోనవుతోంది. కొన్ని రోజుల క్రితం బంగారం ధర లక్ష రూపాయలు దాటింది. ఆ తర్వాత ధరలో తగ్గుదల కనిపించింది. ప్రస్తుతం బంగారం ధర 10 గ్రాములకు 97,000 రూపాయలుగా ఉంది. నిపుణుల అభిప్రాయం ప్రకారం, రాబోయే రోజుల్లో బంగారం ధర దాదాపు 12,000 రూపాయల వరకు తగ్గవచ్చు. బంగారం ధర 10 గ్రాములకు 80,000 నుండి 85,000 రూపాయల మధ్య ఉండవచ్చని చెబుతున్నారు. కేడియా అడ్వైజరీ డైరెక్టర్ అజయ్ సురేష్ కేడియా మాట్లాడుతూ.. ప్రస్తుతం బంగారం ధర కొంతవరకు పెరుగుతున్నప్పటికీ, రాబోయే కాలంలో బంగారం ధర తక్కువగా ఉంటుందని భావిస్తున్నారు. ఏప్రిల్-మే నెలల్లో బంగారం ధర 10 శాతం మెరుగుదల కనిపించింది. కానీ రాబోయే కాలంలో ప్రస్తుత రేటు వద్ద రూ. 12,000 తగ్గుదల కనిపించవచ్చు. బంగారం రూ. 80,000, రూ. 85,000 మధ్య ఉండవచ్చు. పాకిస్తాన్‌పై భారతదేశం ఆపరేషన్ సిందూర్ తర్వాత బంగారం ధరలు తగ్గాయి. బంగారం ధర 10 గ్రాములకు రూ. 2,000 తగ్గింది. ఇప్పుడు రాబోయే కాలంలో బంగారం మరింత చౌకగా మారవచ్చు. దీని వెనుక చాలా కారణాలు ఉన్నాయి. 1. బంగారం ధరలు పెరిగినప్పుడు, మార్కెట్లో లాభాలు వస్తుంటాయి. గోల్డ్ ఇటిఎఫ్‌లు పెరిగాయి. దీనివల్ల లాభాలు ఆర్జించడానికి బంగారాన్ని అమ్మే అవకాశం ఉంటుంది. ఇది బంగారం ధరలపై ఒత్తిడిని పెంచుతుంది. 2. ప్రపంచ సంఘటనలు బంగారం ధరను ప్రభావితం చేస్తాయి. ప్రపంచ స్థాయిలో పరిస్థితి ఉద్రిక్తంగా ఉన్నప్పుడల్లా బంగారం ధర పెరుగుతుంది. కానీ ప్రస్తుతం అమెరికా సుంకాలపై తన వైఖరిని మృదువుగా చేసింది. భారతదేశం, పాకిస్తాన్ మధ్య ఉద్రిక్తతలు తగ్గాయి. దీని వలన బంగారం ధర తగ్గుదల ఉండవచ్చు. 3.బంగారం ధరలో ఆర్‌బిఐ ద్రవ్య విధానం ముఖ్యమైన పాత్ర పోషిస్తుంది. జూన్ 6న ఆర్‌బిఐ ద్రవ్య విధాన కమిటీ సమావేశం జరుగుతోంది. ఈ సమావేశంలో ఆర్‌బిఐ రెపో రేటును తగ్గించే అవకాశం ఉంది. ఈ పరిస్థితి బంగారం ధరపై ప్రభావం చూపవచ్చు. ధరలో తగ్గుదల ఉండవచ్చు. 4. అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ వడ్డీ రేట్లను తగ్గించాలని ఫెడ్‌పై నిరంతరం ఒత్తిడి తెస్తున్నారు. ఫెడ్ రేట్లను తగ్గిస్తే బంగారానికి మద్దతు లభిస్తుంది. కానీ ప్రస్తుతం ఫెడ్ వడ్డీ రేట్లను తగ్గించే అవకాశం లేదు. వడ్డీ రేట్లలో కోత ఉంటే బంగారం ధర తగ్గవచ్చు.

# లోన్స్ రికవరీ కోసం ఈ ఐదు బ్యాంకులు సరికొత్త ప్రణాళిక..




ప్రస్తుతం మూడు నుండి నాలుగు ప్రభుత్వ బ్యాంకులు మాత్రమే మొండి బకాయిల రికవరీని అవుట్‌సోర్సింగ్ చేస్తున్నాయి. అటువంటి పరిస్థితిలో ఈ ఏజెన్సీ ఏర్పడిన తర్వాత బ్యాంకులు ఈ చిన్న రుణాలకు బదులుగా పెద్ద ఎగవేతదారుల మొండి బకాయిలపై దృష్టి పెడతాయి. ప్రజలకు ఇచ్చే రుణాలలో బ్యాంకులు చిక్కుకోవడం చాలా సాధారణం. కానీ రుణం చిక్కుకున్నప్పుడు దానిని తిరిగి పొందడం చాలా కష్టం అవుతుంది. కానీ ఐదు ప్రభుత్వ రంగ బ్యాంకులు కలిసి వచ్చి నిలిచిపోయిన రుణాలను తిరిగి పొందడానికి ఒక వ్యూహాన్ని రూపొందించాయి. ాదీ×, ాచీదీ, బ్యాంక్ ఆఫ్ బరోడాతో సహా ఐదు బ్యాంకులు రూ. 5 కోట్ల కంటే తక్కువ రిటైల్, మీావీజు రుణాల రికవరీ కోసం ఒక ఉమ్మడి కలెక్షన్ ఏజెన్సీని సృష్టించే ప్రణాళికపై పనిచేస్తున్నాయి. ఎకనామిక్ టైమ్స్‌లోని ఒక నివేదిక ప్రకారం.. ప్రస్తుతానికి ఈ ఐదు ప్రభుత్వ రంగ బ్యాంకులు ాాదీ అలయన్స్ ప్రైవేట్ లిమిటెడ్ – ఒక సంస్థను ఏర్పాటు చేస్తాయి. ఇది రుజువు ఆధారంగా ఉంటుంది.

తరువాత ఇతర బ్యాంకులు దానిలో చేరతాయి. నేషనల్ అసెట్ రీకన్‌స్ట్రక్షన్ కంపెనీ లిమిటెడ్ తరహాలో దీనిని ఏర్పాటు చేయడం ఉద్దేశ్యం ఏమిటంటే, ఇది బ్యాంకులు కోర్ బ్యాంకింగ్ కార్యకలాపాలపై దృష్టి పెట్టడానికి సహాయపడుతుంది. ముఖ్యంగా ఒకే రుణం తీసుకున్న వ్యక్తి అనేక బ్యాంకుల నుండి డబ్బు తీసుకున్నప్పుడు. ప్రస్తుతం మూడు నుండి నాలుగు ప్రభుత్వ బ్యాంకులు మాత్రమే మొండి బకాయిల రికవరీని అవుట్‌సోర్సింగ్ చేస్తున్నాయి. అటువంటి పరిస్థితిలో ఈ ఏజెన్సీ ఏర్పడిన తర్వాత బ్యాంకులు ఈ చిన్న రుణాలకు బదులుగా పెద్ద ఎగవేతదారుల మొండి బకాయిలపై దృష్టి పెడతాయి. పీఎన్‌బి మోసం కేసుతో సహా ఇలాంటి కేసులు చాలా ఉన్నాయి. బ్యాంకుకు ఈ మోసం గురించి చాలా ఆలస్యంగా తెలిసింది.

## జిల్లా లో 30, 30(ఎ) పోలీసు యాక్ట్ అమలు

### మెదక్ జిల్లా ఇన్ చార్జ్ ఎస్.పి శ్రీ యం. రాజేశ్ చంద్ర



మెదక్ ప్రతినిధి( ప్రశ్న న్యూస్) మెదక్ జిల్లాలో శాంతి భద్రతలను దృష్టిలో ఉంచుకుని (జూన్ 03వ తేది నుండి 30 వ తేదీ వరకు) జిల్లా వ్యాప్తం గా 30,30(ఎ) పోలీసు యాక్ట్ 1861 అమలులో ఉంటుందని మెదక్ జిల్లా ఇన్ చార్జ్ ఎస్.పి శ్రీ యం. రాజేశ్ చంద్ర ఐపిఎస్ తెలిపినారు. దీని ప్రకారం పోలీసు అధికారుల అనుమతి లేకుండా జిల్లాలో ప్రజలు ధర్నాలు, రాస్తా రోకోలు, నిరసనలు, ర్యాలీలు, పబ్లిక్ మీటింగ్ లు, సభలు, సమావేశాలు నిర్వహించరాదని తెలిపినారు. అలాగే ప్రజా ధనాన్ని నష్టం కల్గించే చట్ట వ్యతిరేక కార్యక్రమాలు చేపట్టరాదని ఎస్.పి. హెచ్చరించారు. కాబట్టి జిల్లా ప్రజలు, ప్రజా ప్రతినిధులు, వివిధ సంఘాల నాయకులు తమకు ఈ విషయంలో సహకరించాలని తెలిపినారు.

## నిరుపేదలకు నాణ్యమైన నివాస గృహం అందించాలన్నదే రాష్ట్ర ప్రభుత్వ లక్ష్యం

- బోయినిపల్లి ఎంపీడీఓ : భీమా జయశీల
- ఇందిరమ్మ ఇండ్లకు భూమిపూజ
- కోరెం గ్రామంలోని నిరుపేదల కలలకు శ్రీకారం



బోయినిపల్లి,(ప్రశ్న న్యూస్) తెలంగాణ ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా అమలు చేస్తున్న ఇందిరమ్మ ఇండ్ల పథకం కింద, చొప్పదండి శాసనసభ్యులు మేడిపల్లి సత్యం సహకారంతో రాజన్న సిరిసిల్ల జిల్లా, బోయినిపల్లి మండలం, కోరెం గ్రామంలో మంగళవారం లబ్ధిదారుల కోసం ఇండ్ల నిర్మాణానికి భూమిపూజ కార్యక్రమం నిర్వహించారు.ఈ సందర్భంగా బోయినిపల్లి మండల ఎంపీడీఓ భీమ జయశీల మాట్లాడుతూ, "ఇందిరమ్మ ఇండ్ల పథకం ద్వారా ప్రతీ నిరుపేద కుటుంబం, పేద ప్రజలకు నాణ్యమైన నివాస గృహం అందించాలన్నది తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వ లక్ష్యమని,ఈ కార్యక్రమాన్ని పారదర్శకంగా, వేగంగా పూర్తిచేయడం కోసం అధికారులు కృషి చేస్తున్నారని, లబ్ధిదారుల జీవితాల్లో వెలుగు నింపే ఈ పథకానికి ప్రతిస్పందన అభినందనీయంగా ఉందని పేర్కొన్నారు.మంగళవారం నిర్వహించిన భూమిపూజ కార్యక్రమంలో బోయినిపల్లి మండల తహశీల్దార్ కె. నారాయణ రెడ్డి, హౌసింగ్ డిఇ ఖాజా ముజాఫరుద్దీన్, వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ బోయిని ఎల్లేష్ యాదవ్,మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు వన్నెల రమణ రెడ్డి, కాంగ్రెస్ నాయకులు జంగం అంజయ్య, కొలుపుల ప్రవీణ్, గడ్డం తిరుపతి రెడ్డి, డబ్బు వెంకట్ రెడ్డి,ముద్దం వెంకటేష్, నేరెళ్ల ఆంజనేయులు,వేల్పుల రమేష్,లబ్ధిదారులు,తదితరులు పాల్గొన్నారు.అదేవిధంగా గ్రామ నాయకులు కే. ఆనంద రెడ్డి, డబ్బు నరసింహా రెడ్డి, గురువయ్య, గ్రామ పంచాయతీ కార్యదర్శి రవి, పంచాయతీ సిబ్బంది, గ్రామ ప్రజలు, ఇండ్ల లబ్ధిదారులు హాజరయ్యారు.ఈ కార్యక్రమం గ్రామస్థులలో ఆనందం నింపింది. ప్రభుత్వ సహకారంతో తమ జీవితాల్లో మార్పు తెచ్చేందుకు ఇదొక పెద్ద అవకాశమని లబ్ధిదారులు పేర్కొన్నారు.

## నేడే కోనరావుపేట మండల రైతు వేదికలో విద్యుత్ సమస్యల పరిష్కార వేదిక

- రైతులు, ప్రజలు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలి
- బోయినిపల్లి సెస్ ఏ.ఈ. : ప్రశాంత్



రాజన్న సిరిసిల్ల జిల్లా, కోనరావుపేట మండల కేంద్రంలోని రైతు వేదికలో నేడు బుధవారం ఉదయం 10.30 గం.- మధ్యాహ్నం 01.00 గంట వరకు వేములవాడ సెస్ సబ్ డివిజన్ పరిధిలో ఉన్న వేములవాడ పట్టణ, వేములవాడ అర్బన్, వేములవాడ రూరల్, కోనరావుపేట,చందుర్తి, రుద్రంగి,బోయినిపల్లి, మండలాలకు చెందిన సిరిసిల్ల విద్యుత్ సహకార సంస్థ (సెస్) విద్యుత్ వినియోగదారుల సమస్యల (వంగిన కరెంట్ పోల్స్,లూజు లైన్,డామేజ్ కరెంట్ పోల్స్,బిల్లింగ్ సమస్యలు,తదితర) పరిష్కారానికి విద్యుత్ వినియోగదారుల సమస్యల పరిష్కార వేదిక ను ఏర్పాటు చేస్తున్నట్లు,విద్యుత్ వినియోగదారుల సమస్యల పరిష్కార వేదికకు సంబంధిత మండలాల్లోని విద్యుత్ వినియోగదారులు హాజరై, వారి సమస్యలను పరిష్కరించేందుకు వేదికను సద్వినియోగం చేసుకోవాలని బోయినిపల్లి మండల సెస్ ఏ.ఈ. ప్రశాంత్ కోరారు.

## బంగారమ్మ జాతర



శ్రీకాళహస్తి (ప్రశ్న న్యూస్) ప్రముఖ పుణ్యక్షేత్రమైన శ్రీకాళహస్తీశ్వర స్వామి వారి దేవస్థానానికి అనుబంధ ఆలయమైన శ్రీ బంగారమ్మ ఆలయమునందు జాతర మహోత్సవం అత్యంత వైభవంగా జరుగుతున్నాయి బంగారమ్మ జాతర మొదటి రోజు సందర్భంగా గెరిక ఉత్సవాన్ని దేవస్థాన అధికారులు వైభవంగా నిర్వహించారు.ఈ కార్యక్రమంలో దేవస్థానం డిప్యూటీవో ఎన్.ఆర్ కృష్ణారెడ్డి దంపతులు ఏ.ఈఓ హేమామాల్ని సూపర్డెంట్ రవి అనుబంధ ఆలయాల ఇన్చార్జి లక్ష్మయ్య మరియు దేవస్థానం అధికారులు సిబ్బంది భక్తులు పాల్గొన్నారు.

## నాణ్యమైన విత్తనం - రైతన్నకు నేస్తం పథకానికి ముఖ్యమంత్రి శ్రీకారం

- గ్రామ స్థాయిలో విత్తన స్వయం సమృద్ధి లక్ష్యంగా జయశంకర్ వ్యవసాయ విశ్వవిద్యాలయం వినూత్న కార్యక్రమం
- ఇక ప్రతీ గ్రామంలో విత్తన స్వయం సంవృద్ధి
- విత్తన భద్రతా దిశగా రాష్ట్ర ప్రభుత్వం మరో ముందడుగు
- మండల వ్యవసాయ అధికారి : కె. ప్రణీత





బోయినిపల్లి,(ప్రశ్న న్యూస్) జయశంకర్ వ్యవసాయ విశ్వవిద్యాలయం ఆధ్వర్యంలో తెలంగాణ రాష్ట్రవ్యాప్తంగా ప్రారంభమైన "నాణ్యమైన విత్తనం %-% రైతన్నకు నేస్తం" అనే వినూత్న కార్యక్రమం జూన్ 2వ తేదీన ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి చేతుల మీదుగా అధికారికంగా ప్రారంభమైంది. వ్యవసాయశాఖ మంత్రి తుమ్మల నాగేశ్వరరావు సూచనల మేరకు రూపుదిద్దుకున్న ఈ పథకం ద్వారా రైతులకు నాణ్యమైన విత్తనాలను సమర్పించడమే కాక, గ్రామ స్థాయిలో విత్తన భద్రతను స్థాపించడమే ప్రధాన లక్ష్యంగా ఉంది.ఈ కార్యక్రమంలో భాగంగా రాజన్న సిరిసిల్ల జిల్లా, బోయినిపల్లి మండలం, కొదురుపాక రైతు వేదికలో నాణ్యమైన విత్తనాల పంపిణీ కార్యక్రమాన్ని మంగళవారం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా డా. రజియా %-% బీజెఆర్ వ్యవసాయ కళాశాల శాస్త్రవేత్త, బోయినిపల్లి మండల వ్యవసాయ అధికారి కె. ప్రణీత,వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ బోయిని ఎల్లేష్యాదవ్,ఏ.ఈ.ఓ. లు శ్రీదేవి,రవళి,రజిత,లక్ష్మణ్, మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు వన్నెల రమణారెడ్డి తదితరులు హాజరయ్యారు. ఈ సందర్భంగా మండల వ్యవసాయ అధికారి కె. ప్రణీత మాట్లాడుతూ "రైతులు నాణ్యమైన విత్తనాలను వాడితే పంట దిగుబడులు కనీసం 10-15 శాతం మేర పెరగవచ్చు. విశ్వవిద్యాలయ పరిధిలో తయారైన ఈ విత్తనాలు శాస్త్రీయంగా పరీక్షించబడి, స్థానిక వాతావరణానికి అనుగుణంగా ఎంపిక చేయబడ్డాయి.ఎంపికైన రైతులకు సాగు సాంకేతికతపై శిక్షణలు, సలహాలు ఎప్పటికప్పుడు అందిస్తాం. గ్రామ స్థాయిలో విత్తన స్వయం సమృద్ధి సాధించడమే మా లక్ష్యం," అని వివరించారు. పథకం అమలులో భాగంగా, రాష్ట్రంలోని ప్రతీ రెవెన్యూ గ్రామంలో ముగ్గురు రైతులను ఎంపిక చేసి,వారికి వ్యవసాయ పరిశోధన స్థానాల ద్వారా ఉత్పత్తి చేసిన నాణ్యమైన విత్తనాలు అందించనున్నట్లు తెలిపారు. రైతులు కొన్ని మూల సాంకేతికతలు పాటిస్తూ, ఒకే విత్తనాన్ని 2-3 సంవత్సరాల వరకు వాడుకునేలా ప్రోత్సహించనున్నామని, ఈ విధంగా విత్తన సాంకేతికతను గ్రామస్థాయికి చేర్చడం ద్వారా, ప్రతి గ్రామాన్ని విత్తన ఉత్పత్తిలో స్వయం సమృద్ధిగా మార్చే దిశగా తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ముందడుగు వేసిందని, దీని ఫలితంగా, విత్తన భద్రతలో తెలంగాణను దేశానికి ఆదర్శంగా నిలిపే లక్ష్యంతో ఈ కార్యక్రమం అమలులో ఉందన్నారు.ఈ కార్యక్రమంలో మండల ప్రజాప్రతినిధులు, రైతులు అధికసంఖ్యలో పాల్గొన్నారు.

## గుర్తుతెలియని వ్యక్తి మృతి



శ్రీకాళహస్తి ( ప్రశ్న న్యూస్ ) శ్రీకాళహస్తిలో నాడు ఉదయం సుమారు 11:00 ఏ ఎం గంటల సమయంలో శ్రీకాళహస్తి పట్టణం తుఫాన్ సెంటర్ కి పక్కన ఆనుకుని ఉన్న అల్లిమడుగు పేటు కొండ పై భాగంలో పై తెలిపిన ఫోటోలలో ఉన్న ఒక గుర్తు తెలియని మగ వ్యక్తి చనిపోయి పడి ఉన్నట్లు గుర్తించడం జరిగినది. అతడి యొక్క ఆనవాళ్లు ఈ క్రింది విధముగా ఉన్నాయి .అతని వయసు సుమారు 35 -40 మధ్య ఉండవచ్చును నలుపు రంగు ఫుల్ టీ షర్టు మరియు %ంష్ట్రశీ% వేసుకుని ఉన్నాడు.ఎడమ చెవికి ఒక కమ్మ ఉన్నది.ఇతడి యొక్క ఆచూకీ ఎవరికైనా తెలిసిన యెడల వెంటనే ఈ క్రింది తెలిపిన ఫోన్ నెంబర్లకు ఫోన్ చేసి తెలుపగలరు.

సి ఐ - 9440796762

పి సి -9866667857 ఒకటో పట్టణ పోలీస్ స్టేషన్ శ్రీ కాళహస్తి.

ఒకటో పట్టణ పోలీస్ స్టేషన్ శ్రీ కాళహస్తి. %+ు=ఖ

## వెన్నుపోటు గొడ్డలివేటుకు దిక్సూచి జగన్ రెడ్డి



శ్రీకాళహస్తి ( ప్రశ్న న్యూస్ ) కుంభకోణాల నుంచి ప్రజాదృష్టి మళ్ళించడానికి ధర్నాల డ్రామాలు ఆడుతున్న జగన్ ముఠా తెలుగుదేశం పార్టీ నాయకులు.పార్టీ కార్యాలయంలో పట్టణ అధ్యక్షుడు జి. విజయకుమార్ అధ్వర్యంలో పాత్రికేయుల సమావేశం ఏర్పాటు చేశారు.ఈ పాత్రికేయుల సమావేశంలో తెదేపా నాయకులు మాట్లాడుతూ వెన్నుపోటు గొడ్డలి వేటు పేటెడ్ జగన్ రెడ్డి దే అని తెలుగుదేశం పార్టీ నాయకులు తెలిపారు. జగన్మోహన్ రెడ్డి తాత ఎదుగుదల హత్యలతో ప్రారంభమైంది,అదేవిధంగా వైఎస్ జగన్మోహన్ రెడ్డి తండ్రిని అడ్డం పెట్టుకొని రూ లక్ష కోట్లు దోచుకొని కాంగ్రెస్ పార్టీకి వెన్నుపోటు పొడిచి వైసిపి పార్టీని స్థాపించాడు.సొంత బాబాయిని గొడ్డలి వేటుతో నరికి చంపిన కిరాతకులను కాపాడుతూ రక్త సంబంధానికి వెన్నుపోటు పొడిచాడు ఆస్తి కోసం తల్లి,చెల్లిని ఇంటి నుంచి గెంటేసి కుటుంబ వ్యవస్థకే వెన్నుపోటు పొడిచిన చరిత్ర జగన్ ది, అంతేకాకుండా ఐదేళ్ల పాలనలో 85 శాతం హామీలు అమలు చేయకుండా ప్రజలను మభ్య పెట్టారు. మద్యపానం నిషేధం విధిస్తానని చెప్పి విషపూరిత మద్యాన్ని అమ్మి పేదలకు ఆరోగ్యాల మీద చెలగాటం ఆడారు. డీఎస్సీ పేరిట నిరుద్యోగ యువతను మోసగించారు అన్న క్యాంటీన్లను రద్దుచేసి కార్మికులను మోసగించారు బీసీ ఎస్సీ ఎస్టీ మైనార్టీ సబ్ ప్లాన్ నిధులు లక్ష కోట్లు దారి మళ్లించారు.మా ప్రభుత్వం ఏర్పడి మొదటి నెలలోనే 4000 వేలు పింఛన్ పెంచి అమలు చేసాము.దీపం 2 కింద నిరుపేదలకు ఉచితంగా సిలిండర్లను ఇవ్వడం జరుగుతుంది. ఈ కార్యక్రమంలో మాజీ మార్కెట్ కమిటీ చైర్మన్ రంగినేని చెంచయ్య నాయుడు,మైనారిటీ రాష్ట్ర కార్యనిర్వాహక కార్యదర్శి షాకిర్ ఆలయంలో,కన్నలి ప్రతాప రెడ్డి,ఎస్సి సెల్ రాష్ట్ర కార్యదర్శి జొ.గోపి, తిరుపతి పార్లమెంటు ఎస్టి సెల్ అధ్యక్షుడు ఎం సుబ్బయ్య తదితర తెదేపా నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

## భూ వివాదాల నివారణ లక్ష్యంగా రెవెన్యూ సదస్సులు

- మండల తహశీల్దార్ : నారాయణ రెడ్డి



బోయినిపల్లి,(ప్రశ్న న్యూస్) తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా అమలు చేస్తున్న భూభారతి కార్యక్రమంలో భాగంగా, ఈ రోజు రాజన్న సిరిసిల్ల జిల్లా, బోయినిపల్లి మండలంలోని దుంద్రపల్లి గ్రామంలో మంగళవారం భూభారతి రెవెన్యూ సదస్సు నిర్వహించారు.ఈ కార్యక్రమంలో మండల తహశీల్దార్ నారాయణ రెడ్డి, రెవెన్యూ అధికారులు, గ్రామస్థాయి సిబ్బంది,మండల కాంగ్రెస్ పార్టీ నాయకులు, స్థానిక ప్రజలు పాల్గొన్నారు.ఈ సందర్భంగా తహశీల్దర్ నారాయణ రెడ్డి మాట్లాడుతూ, "భూభారతి కార్యక్రమం ద్వారా భూములపై రైతులకు హక్కులు కల్పించడం,భూ వివాదాల నివారణ లక్ష్యంగా తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం పని చేస్తోందని,భూ పట్టాల పంపిణీ,రికార్డుల డిజిటలైజేషన్ వంటి చర్యలతో రైతులకు న్యాయం జరుగుతుందని,ప్రజల సహకారంతో ఈ కార్యక్రమాన్ని విజయవంతంగా కొనసాగించగలమని విశ్వసిస్తున్నామన్నారు.ఈ సందర్భంగా సదస్సులో గ్రామస్థులు తమ భూ సంబంధిత సమస్యలను అధికారుల దృష్టికి తీసుకురాగా, తహశీల్దార్ వాటిపై స్పందిస్తూ తగిన చర్యలు తీసుకొని న్యాయం చేస్తామని హామీ ఇచ్చారు.ఈ కార్యక్రమంలో మండల రెవెన్యూ అధికారులు,వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ బోయిని ఎల్లేష్ యాదవ్,కాంగ్రెస్ పార్టీ మండలాధ్యక్షులు వన్నెల రమణారెడ్డి,నాయకులు కొలుపుల ప్రవీణ్, జంగం అంజయ్య,తదితర నాయకులు,గ్రామస్తులు అధికసంఖ్యలో పాల్గొన్నారు.

## క్షయ నిర్మూలనే లక్ష్యంగా ముందడుగు డా. ఏ.రాజేశం



అమీర్ పేట్ (ప్రశ్నాన్యూస్) క్షయ నిర్మూలనే ధ్యేయంగా ముందుగు వేయాలని రాష్ట్ర క్షయ నియంత్రణాధికారి డాక్టర్. ఏ.రాజేశం పిలుపు నిచ్చారు. తెలంగాణ రాష్ట్ర అవతరణ దినోత్సవం



సందర్భంగా రాష్ట్ర క్షయ శిక్షణ కేంద్రంలో జాతీయ పతాకాన్ని ఎగరవేసి సిబ్బందిని ఉద్దేశించి ప్రసంగిస్తు రాష్ట్ర వ్యాప్తంగా అమలవుచున్న క్షయ నిర్మూలన కార్యక్రమాలతో ఘననీయమైన ఫలితాలు వస్తున్నాయని తెలిపారు. సిబ్బంది మరింత అంకితభావంతో పనిచేసి కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాల లక్ష్యమైన సంపూర్ణ క్షయ నిర్మూలన సాధన దిశగా ముందడుగు వేయాలని పిలుపు నిచ్చారు. అనంతరం రాష్ట్ర క్షయ శిక్షణా కేంద్రం ఆవరణలో పూల మొక్కలను నాటారు. ఈ కార్యక్రమంలో డాక్టర్. రాజేశ్వరీ, డాక్టర్. నవీన్ కుమార్, డాక్టర్. దీప్తి శ్రీ, ఫారుక్, లక్ష్మీనారాయణ, రవికుమార్ సంతోజు, ప్రవీన్ కుమార్, ప్రకాష్ రెడ్డి, రామలక్ష్మీ, యం రమేశ్, నవనీత్, ఆధిల్, మహబుబ్ అలీ, నసీర్. యాసీన్, రాధిక, యస్.సుధాకర్, ఏ.సుధాకర్, రవి, అలీం, సాయి, నరేష్, అనురాధ, స్వప్న, కల్పన, బాల్ రాజ్, శ్రీధర్, పురుషోత్తం, అక్బరీబేగం, జ్ఞానేశ్వరీ, రాణిబాయి, సునీత తదితరులు పాల్గోన్నారు.

## ఘనంగా మాజీ మంత్రి సిద్దిపేట ఎమ్మెల్యే తన్నీరు హరీష్ రావు జన్మదిన వేడుకలు



ఉప్పల్ (ప్రశ్న న్యూస్) ఉప్పల్ నియోజకవర్గం హబ్సిగూడ డివిజన్ లో వెంకటరెడ్డి నగర్ బస్టాండ్ లో మాజీ మంత్రి సిద్దిపేట ఎమ్మెల్యే తన్నీరు హరీష్ రావు జన్మదిన వేడుకలు ను పురస్కరించుకొని బి ఆర్ ఎస్ పార్టీ సీనియర్ నాయకులు కాలేరు జై నవీన్ ఆధ్వర్యంలో బానసంచకాల్చి కేక్ కట్ చేసి రక్తదాన శిబిరాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా ఉప్పల్ నియోజకవర్గం ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డి, మల్కాజ్గిరి పార్లమెంట్ నియోజకవర్గం ఇంచార్జ్ రాగిడి లక్ష్మారెడ్డి, మాజీ చైర్మన్లు ఎర్రోళ్ల శ్రీనివాస్, దేవేందర్ రెడ్డి,గోలి శ్రీనివాస్ రెడ్డి ,దూదిమెట్ల బాలరాజు యాదవ్,బిఆర్ఎస్ పార్టీ ముఖ్య నాయకులు తో కలిసి కేక్ కట్ చేసి హరీష్ రావు కు జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా బండారి లక్ష్మారెడ్డి మాట్లాడుతూ కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వచ్చి పదిహేను నెలలు కావస్తున్న ప్రజలకు ఇచ్చిన వాగ్దానాలను పూర్తి చేయకుండా కల్లబొల్లి మాటలు మాట్లాడుతూ కాలయాపన చేస్తున్నారని, ముఖ్యమంత్రి మంత్రులు ఎవరికి వారు యమునా తీరం అన్నట్టుగా నోటికి ఇష్టం వచ్చినట్లు మాట్లాడుతూ ప్రజలకు ఇచ్చిన వాగ్దానాలను నెరవేర్చకుండా కాలయాపన చేస్తున్నారని, నిరుద్యోగులకు నిరుద్యోగ భృతి ఇవ్వకుండా ఉద్యోగ అవకాశాలు కల్పించకుండా, ఢిల్లీ టు హైదరాబాద్ ప్రయాణం చేస్తూ ముఖ్యమంత్రి తన పదవిని కాపాడుకుంటున్నాడని, రాష్ట్రంలో కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వచ్చాక ఎక్కడ అభివృద్ధి జరగకుండా ప్రజలను ఇబ్బంది పెడుతున్న కాంగ్రెస్ పార్టీకి రాబోయే గ్రామ పంచాయతీ ఎన్నికల్లో, మున్సిపల్ ఎన్నికల్లో, ప్రజలు కాంగ్రెస్ పార్టీకి గట్టిగా బుద్ధి చెప్తారని బిఆర్ఎస్ పార్టీ పేద బడుగు బలహీన వర్గాలకు ఎన్నో రాయితీలను కల్పించారని, బీఆర్ఎస్ ప్రభుత్వంలో ఆర్థిక సమస్యలు లేకుండా ప్రజలు తమ వ్యాపారాలను చేసుకున్నారని, రాష్ట్రంలో రియల్ ఎస్టేట్ వ్యాపారం కుప్పకూలిపోయిందని, ఆడపిల్ల పెళ్లికి తులం బంగారం ఇస్తానన్న ముఖ్యమంత్రి తులం బంగారం ఎప్పుడు ఇస్తావు అని ఈ సందర్భంగా బండారి లక్ష్మారెడ్డి ప్రశ్నించారు.ఈ కార్యక్రమంలో బిఆర్ఎస్ పార్టీ నాయకులు డాక్టర్ బి.వి చారి, గంధం నాగేశ్వరరావు, సోమిరెడ్డి, భాస్కర్ ని నరేందర్ రాజు , బోసాని పవన్, పిట్టల నాగరాజు,షేక్ అబ్బు బాబా, యాదమ్మ, రాజ్యలక్ష్మి, దినేష్, ఖదీర్, పాశు బాయ్, హరీష్ మరియు బి.ఆర్.ఎస్ పార్టీ కార్యకర్తలు, తదితరులు పాల్గొన్నారు.

## ఆర్య 3 రిస్కు వెనుక
# అసలు లెక్కలు



అల్లు అర్జున్ కి రెండో సినిమాతోనే ఇమేజ్, ఫాలోయింగ్ తెచ్చిన సినిమాగా ఆర్య మీద అభిమానులకు ప్రత్యేకమైన గౌరవముంది. పుష్పతో ఇండియాని షేక్ చేసే రికార్డులు సాధించిన సుకుమార్ ని పరిచయం చేసిన బ్లాక్ బస్టర్ ఇదే. ఆ అంచనాల బరువు ఎక్కువైపోయి ఆర్య 2 అప్పట్లో ఆశించిన విజయం అందుకోలేదు. ఇటీవలే రీ రిలీజ్ చేస్తే ఫ్యాన్స్ పాటలను, బన్నీ వెరైటీ క్యారెక్టరైజేషన్ ని ఎంజాయ్ చేశారు కానీ కంటెంట్ పరంగా ఇప్పటికీ అందులో హెచ్చుతగ్గులు ఫీలవుతాం. ఏది ఏమైనా ఆర్య అంటే చాలు ఠక్కున గుర్తొచ్చేది అల్లు అర్జున్ ఒక్కడే. ఇప్పుడు ఆర్య 3కి రంగం సిద్ధమవుతోంది. అయితే ఈసారి హీరో మారుతున్నాడు. నిర్మాత దిల్ రాజు ఫ్యామిలీ హీరో ఆశిష్ తో ఆర్య 3 తీయడం దాదాపు లాకైపోయినట్టే. ఫస్ట్ పార్ట్ తీసిన ప్రొడ్యూసర్ ఆయనే కాబట్టి టైటిల్ గురించి హక్కుల సమస్య లేదు. ఎలాగూ బన్నీ ఈ సీక్వెల్ ని చేసే ఛాన్స్ ఎంత మాత్రం లేదు. సో ఆశిష్ కి ఇవ్వడం న్యాయమే. కానీ అంత లెగసి ఉన్న టైటిల్ ని ఇప్పటిదాకా సరైన హిట్టు లేని ఈ కుర్రాడు మోయగలడా అనే దాని మీద అనుమానం లేకపోలేదు. అయితే అభయహస్తం ఇస్తూ సుకుమార్ దీనికి స్క్రీన్ ప్లే సహకారంతో పాటు మాటలు అందిస్తానని హామీ ఇచ్చారట. ఆయన రైటింగ్స్ అనే ముద్ర పడితే ఆటోమేటిక్ గా థియేటర్ తో పాటు ఓటిటిలో కూడా డిమాండ్ వచ్చేస్తుంది. ఆర్య తరహాలో ఆర్య 3లో హీరోకి డిఫరెంట్ పాత్రని డిజైన్ చేసినట్టు ఇన్ సైడ్ టాక్. వన్ సైడ్ లవ్ లాగే ఈసారి ఎవరూ ఊహించని సర్ప్రైజ్ ని సుకుమార్ ఇస్తారట. గతంలో ఇదే ఆశిష్ తో తన రచనలో కాశి విశాల్ దర్శకుడిగా సెల్ఫిష్ షూటింగ్ మొదలుపెట్టి రషెస్ సరిగా రాక పక్కనపెట్టిన సంగతి తెలిసిందే.



# తెలుసు కదా..
## భలే మంచి డేటు పదా

టిల్లు సిరీస్ లో రెండు సినిమాలు బ్లాక్ బస్టరయ్యాక సిద్దు జొన్నలగడ్డకు జాక్ ఇచ్చిన షాక్ మాములుది కాదు. కనీసం యావరేజ్ అయినా ఏదోలే అని సర్దుకోవచ్చు కానీ దారుణంగా డిజాస్టర్ కావడం ఫ్యాన్స్ జీర్ణించుకోలేకపోయారు. ఒక రకంగా చెప్పాలంటే కంటెంట్ బాలేకపోతే ఓపెనింగ్స్ తెచ్చే రేంజ్ కు సిద్దు ఇంకా చేరుకోలేదనే మెసేజ్ అయితే జాక్ ఇచ్చింది. ఇప్పుడు నెక్స్ట్ తెలుసు కదాతో రాబోతున్నాడు. అక్టోబర్ 17 విడుదల చేయబోతున్నట్టు టీమ్ అధికారికంగా ప్రకటించింది. నీరజ కోన దర్శకత్వంలో పీపుల్స్ మీడియా ఫ్యాక్టరీ నిర్మిస్తున్న ఈ లవ్ ఎంటర్ టైనర్ కు తమన్ సంగీతం సమకూర్చాడు. ఇది భలే డేటు అనడానికి కారణాలున్నాయి. దసరా పండగ అయిపోయిన తర్వాత స్లాట్ తీసుకోవడం కొందరికి కరెక్ట్ అనిపించకపోవచ్చు కానీ ప్యాన్ ఇండియా మూవీస్ తో తక్కువ గ్యాప్ లో తలపడి కలెక్షన్లు దెబ్బ తీసుకోవడం కన్నా ఇదే మంచి నిర్ణయం. అక్టోబర్ మూడో వారం నాటికి వార్ 2, కూలి, మాస్ జాతర, ఓజి, అఖండ 2, కాంతార చాప్టర్ 1 తదితర సినిమాల థియేటర్ రన్ పూర్తయిపోయి ఉంటుంది. సో తెలుసు కదాకు టాలీవుడ్ వరకు సోలో ఛాన్స్ దక్కుతుంది. అదే తేదీకి రష్మిక మందన్న బాలీవుడ్ హారర్ మూవీ తమని అనౌన్స్ చేశారు కానీ ఖచ్చితంగా వస్తుందా అనేది ఇప్పుడే చెప్పలేం. ఒకే ఏడాదిలో రెండు సినిమాలు రిలీజ్ చేయడం ద్వారా సిద్ధూ జొన్నలగడ్డ స్పీడ్ పెంచినట్టే అనుకోవాలి. తెలుసు కదాలో హిట్ 3 భామ శ్రీనిధి శెట్టితో పాటు రాశి ఖన్నా హీరోయిన్ గా నటించింది. పైకి ముక్కోణపు ప్రేమకథగా కనిపించినా సర్ప్రైజ్ ఎలిమెంట్స్ చాలా ఉంటాయని టీమ్ చెబుతోంది. మ్యూజికల్ గా తమన్ లోని కొత్త షేడ్ ని ఇందులో చూడొచ్చని అంటున్నారు.




# "చెన్నై లవ్ స్టోరీ"
## టైటిల్, గ్లింప్స్ రిలీజ్

సక్సెస్ ఫుల్ హీరో కిరణ్ అబ్బవరం, యంగ్ టాలెంటెడ్ హీరోయిన్ శ్రీ గౌరి ప్రియ జంటగా "కలర్ ఫోటో", "బేబి" వంటి కల్ట్ క్లాసిక్ మూవీస్ ప్రేక్షకులకు అందించిన దర్శక నిర్మాత సాయి రాజేశ్, ప్రొడ్యూసర్ ఎస్ కేఎన్ కాంబినేషన్ లో రూపొందుతున్న క్రేజీ మూవీకి "చెన్నై లవ్ స్టోరీ" టైటిల్ ఖరారు చేశారు. ఈ రోజు బ్లాక్ బస్టర్ డైరెక్టర్ సందీప్ రెడ్డి వంగా చేతుల మీదుగా ఈ సినిమా టైటిల్ తో పాటు గ్లింప్స్ రిలీజ్ చేశారు. ఈ చిత్రాన్ని అమృత ప్రొడక్షన్స్, మాస్ మూవీ మేకర్స్ బ్యానర్స్ పై సాయి రాజేశ్, ఎస్ కేఎన్ నిర్మిస్తున్నారు. సాయి రాజేశ్ కథను అందిస్తున్న ఈ చిత్రానికి రవి నంబూరి దర్శకత్వం వహిస్తున్నారు. తొలి ప్రేమేం తోపు కాదు, ఫస్ట్ లవ్ ఫెయిలైతే బెస్ట్ లవ్ ఎక్కడో మొదలువుతుందని చెబుతూ సాగిన గ్లింప్స్ ఆకట్టుకుంటోంది. ఈ గ్లింప్స్ లో హీరో కిరణ్ అబ్బవరం ఫ్రెష్ లుక్ లో కనిపిస్తున్నారు. శ్రీ గౌరి ప్రియ స్క్రీన్ ప్రెజెన్స్ ఇంప్రెస్ చేసింది. సముద్రపు ఒడ్డున ఈ జంట ఫస్ట్ లవ్, బెస్ట్ లవ్ గురించి మాట్లాడుకున్న సంభాషణ ఆసక్తికరంగా, ఆలోచింపజేసేలా సాగింది. 'తొలి ప్రేమకు మరణం లేదు' అనే "బేబి" సినిమాలోని ఫేమస్ డైలాగ్ ను హీరోయిన్ చెబుతూ తొలిప్రేమే గొప్పదని అంటుంది. అందుకు హీరో స్పందిస్తూ 'తొలి ప్రేమేం తోపు కాదు, ఫస్ట్ లవ్ ఫెయిలైతే బెస్ట్ లవ్ ఎక్కడో మొదలువుతుంది..' అని సమాధానం చెబుతాడు. అంతం వరకు అనంతమై సాగే ఈ జీవితంలో తొలి ప్రేమ ఒక మజిలీ మాత్రమేనని, అదే తుది కాదనే కాన్సెప్ట్ ను ఈ గ్లింప్స్ ద్వారా మేకర్స్ అందంగా తెలియజేశారు. ఈ గ్లింప్స్ కు 'తొలి ప్రేమే తోపు కాదే తోపు కాదే..' అంటూ మెలొడీ బ్రహ్మ మణిశర్మ బ్యూటిఫుల్ బీజీఎం సాంగ్ కంపోజ్ చేశారు.

# రాజా సాబ్ వస్తున్నాడు..
## డేట్లు ఖరారు ?



ప్రభాస్ అభిమానులు ఎప్పుడెప్పుడాని ఎదురు చూస్తున్న ది రాజా సాబ్ రాకకు రంగం సిద్ధమవుతోంది. ఈ నెల జూన్ 15 టీజర్ రిలీజ్ చేయబోతున్నట్టు లేటెస్ట్ అప్డేట్. అందులోనే సినిమా ఎప్పుడు విడుదవుతుందనేది పొందు పరిచారట. విశ్వసనీయ సమాచారం మేరకు టాలీవుడ్ లోనే అత్యంత భారీ బడ్జెట్ తో రూపొందిన ఈ హారర్ డ్రామా డిసెంబర్ 12న థియేటర్లలో అడుగు పెట్టనుందని తెలిసింది. డిసెంబర్ 25 అడివి శేష్ డెకాయిట్ తీసుకున్న నేపథ్యంలో అదే నెల మొదటి వారం కన్నా మధ్యలో రావడమే బిజినెస్ కోణంలో బెస్టని భావించి ఆ మేరకు నిర్ణయం తీసుకున్నారని యూనిట్ సభ్యుల మాట. అఫీషియల్ స్టాంప్ లేదు కాబట్టి ఖచ్చితంగా చెప్పలేం కానీ నిజమయ్యే అవకాశాలు ఎక్కువగా ఉన్నాయి. బ్యాలన్స్ ఉన్న పాటలు, షూటింగ్ ని అక్టోబర్ లోగా పూర్తి చేద్దామని ప్రభాస్ హామీ ఇవ్వడంతో దర్శకుడు మారుతీ ఆ మేరకు ఏర్పాట్లు చేసుకోవడంలో బిజీ అయ్యారట.

టీజర్ కు డబ్బింగ్ అయిపోయింది. విజువల్స్ చూశాక అంచనాలు మారిపోవడం ఖాయమని, ఆశించిన దానికన్నా చాలా ఎక్కువ బిజినెస్ జరుగుతుందనే ధీమాతో పీపుల్స్ మీడియా ఫ్యాక్టరీ ఉందట. ఈ మధ్యే లీకైన స్టిల్ చూసి డార్లింగ్ ఫ్యాన్స్ మాములుగా వెర్రెక్కిపోలేదు. ఇక అదే గెటప్ తో డైలాగులు చెబుతూన్న ప్రభాస్ ని చూస్తే ఏమైపోతారో ఊహించడం కష్టం. సలార్ పార్ట్ 1 సీజ్ ఫైర్ వచ్చిన నెలలోనే ది రాజా సాబ్ రావడం మంచిదే. సంక్రాంతి కన్నా ముందే బాక్సాఫీస్ దగ్గర మొత్తం రాబట్టుకోవచ్చు. అనుకుంటాం కానీ కరెక్ట్ కంటెంట్ పడితే ఈ నెలలో వచ్చిన బ్లాక్ బస్టర్లు చాలానే ఉన్నాయి. ప్యాన్ ఇండియా రిలీజ్ కాబట్టి హిందీ మార్కెట్ ని దృష్టిలో పెట్టుకుని డిసెంబర్ 12 ఎంచుకున్నట్టు తెలిసింది. ఎందుకంటే క్రిస్మస్ కి యష్ రాజ్ ఫిలింస్ అలియా భట్ స్పై మూవీ 'ఆల్ఫా'ని ప్లాన్ చేస్తోందట.

## ఒకరికి సమాధానం చెప్పాల్సిన
# పని లేదు..
### ట్రోలర్స్‌కి గట్టిగా బదులిచ్చిన నయనతార



లేడి సూపర్ స్టార్ నయనతార ఇద్దరు పిల్లలకి తల్లైన కూడా సినిమాలు చేస్తూ ఫుల్ బిజీగా గడుపుతుంది. ప్రస్తుతం ఆమె ఖాతాలో అరడజనుకి పైగా చిత్రాలు ఉన్నాయి. తెలుగు, తమిళంతో పాటు ఇతర భాషలలో కూడా సినిమాలు చేస్తుంది. సీనియర్, జూనియర్ అనే తేడా లేకుండా అందరి హీరోలతో కలిసి పని చేస్తుంది. ఇప్పుడు మెగాస్టార్ చిరంజీవి సరసన నటిస్తుంది. ఈ మూవీని అనీల్ రావిపూడి తెరకెక్కిస్తున్నాడు. అయితే సాధారణంగా నయనతార ప్రమోషన్ కార్యక్రమాలకి చాలా దూరంగా ఉంటుంది. కాని చిరు సినిమాకి ముందు నుండే ప్రమోషన్స్ మొదలు పెట్టింది. ఆ మధ్య అనీల్ రావిపూడి చెన్నైకి వెళ్లి ఆమెతో ఓ ప్రమోషన్ వీడియో చేయించాడు.అది నెట్టింట తెగ వైరల్ అయింది. సాధారణంగా ఎంత పెద్ద హీరో సినిమా అయిన సరే నయనతార పెద్దగా ప్రమోషన్ కార్యక్రమాలలో పాల్గొనదు. వారికి ముందుగానే హింట్ ఇచ్చేస్తుంది. తమిళ సినిమా ప్రమోషన్స్‌లో కూడా ఎప్పుడు పెద్దగా పాల్గొనింది లేదు. కాని చిరు– అనీల్ రావిపూడి సినిమాకి ముందు నుండే ప్రమోషన్ మొదలు పెట్టేసరికి తమిళ సినిమాల ప్రమోషన్లలో ఏనాడూ పాల్గొనని నువ్వు తెలుగు సినిమాకి అదీ షూటింగ్ మొదలు కాకముందే ప్రమోషన్స్ చేస్తున్నావు. తెలుగు సినిమాలంటే అంత ఇష్టం ఉందా.. అయితే టాలీవుడ్‌కే షిఫ్ట్ అయిపోవచ్చు కదా అని కొందరు ట్రోల్ చేస్తున్నారు. ట్రోలర్స్‌కి నయనతార గట్టిగా బదులు ఇచ్చింది. అనవసర విషయాలకి టైమ్ వేస్ట్ చేసుకోవడం నాకు ఇష్టం ఉండదు. నా వీలును బట్టి నిర్మాతలకు సహకరిస్తూనే ఉంటా. ప్రమోషన్లకి వెళ్లాలా?.. వద్దా.. అన్నది కూడా నా పర్సనల్ విషయం. ఈ విషయంలో ఒకరికి సమాధానం చెప్పాల్సిన అవసరం నాకు లేదు అని తనదైన స్టైల్‌లో రిప్లయ్ ఇచ్చింది లేడీ సూపర్‌స్టార్. గతంలో మెగాస్టార్ చిరంజీవితో నయనతార రెండు సినిమాలు చేయగా.. అనిల్ రావిపూడి డైరెక్షన్లో మూడోసారి నటిస్తోంది.ఈ సినిమా హిట్ అయితే నయనతారకి టాలీవుడ్‌లో తిరుగు ఉండదు అని చెప్పాలి.

# డేంజర్ బాయ్స్ వస్తున్నారు

కన్నడలో అనూహ్య విజయం సాధించిన 'అపాయవీడి హెచ్చరిక' చిత్రం 'డేంజర్ బాయ్స్' పేరు తో తెలుగు ప్రేక్షకుల ముందుకు వస్తోంది. దర్శకనిర్మాత శ్రీరంగం సతీష్ కుమార్ ఈ చిత్రాన్ని తెలుగులో విడుదల చేస్తున్నారు. ఈ సందర్భంగా ఈ చిత్రం ప్రీ –రిలీజ్ వేడుక హైదరాబాద్‌లోని ప్రసాద్ ల్యాబ్‌లో ఘనంగా నిర్వహించారు. తెలంగాణ ఫిల్మ్ ఛాంబర్ ఆఫ్ కామర్స్ అధ్యక్షులు డాక్టర్ ప్రతాని రామకృష్ణ గౌడ్ 'డేంజర్ బాయ్స్' ఫస్ట్ లుక్ రిలీజ్ చేయగా.. టీజర్ ను దర్శకనిర్మాత డాక్టర్ లయన్ సాయివెంకట్, పాటలను ప్రముఖ నిర్మాత తుమ్మలపల్లి రామసత్యనారాయణ, జాతీయ మానవ హక్కుల కమిషన్ సభ్యుడు సత్యవర్ధన్ విడుదల చేశారు. ట్రైలర్‌ను తెలుగు దర్శకుల సంఘం అధ్యక్షులు వీర శంకర్ ఆవిష్కరించారు. దండుపాళ్యం, కేజిఎఫ్, కాంతారా చిత్రాల కోవలో.. కన్నడలో అనూహ్య విజ యం సాధించిన ఈ చిత్రం తెలుగులోనూ సంచలనం సృష్టించడం ఖాయమని అతిథులు పేర్కొన్నారు. ఈ ట్రైలర్, సాంగ్స్ చూస్తుంటే.. ఈ చిత్రం మరో 'మంజమల్ బాయ్స్' అవుతుందనిపిస్తోందని వారు తెలిపారు. యశశ్విని క్రియేషన్స్, – గీతా ఫిలిమ్స్ పతాకాలపై శ్రీరంగం సతీష్ కుమార్ సమర్పణలో వి.జి.మంజునాథ్, – పూర్ణిమ ఎమ్.గౌడ్ నిర్మించిన ఈ చిత్రానికి రచన, – దర్శకత్వం



## కిష్టాపూర్ గ్రామంలో బిఆర్ఎస్ పార్టీలో వర్గ పోరు

## నువ్వా నేనా అంటూ జెండాను ఆవిష్కరించిన

### బిఆర్ఎస్ పార్టీ రెండవ అధ్యక్షులు అక్కే రవి



మెదక్ ప్రతినిధి (ప్రశ్న న్యూస్) కొల్చారం మండల పరిధిలోని కిష్టాపూర్ గ్రామంలో బిఆర్ఎస్ పార్టీ లో రెండు వర్గాలు ఏర్పడంతో రెండు వర్గాల అధ్యక్షులు వేరువేరున జాతీయ జెండాను ఎగరవేశారు ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ రాష్ట్ర అవతార దినోత్సవ సందర్భంగా తెలంగాణ సాధించిన ఘనత నలదిక్కుల చాటేలా ప్రత్యేక రాష్ట్రం ద్వారా ప్రజల జీవితాల్లో వచ్చిన మార్పు తెలియజేసేలా ఘనంగా రాష్ట్ర దశాబ్ద వేడుకలను నిర్వహించుకుటునందుకు సంతోషిస్తున్నామని వారు పేర్కొన్నారు తెలంగాణ తల్లి చిత్రపటానికి పూలమాలలు వేసినివాళు లర్పించారు,అక్కడే జాతీయ జెండాను ఎగురవేసి, జాతీయ గీతాన్ని ఆలపించారు. అనంతరం పార్టీ జెండాను కూడా ఎగరవేశారు,జై తెలంగాణ అంటూ పెద్ద పెట్టున నినాదాలు చేశారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ 14 ఏళ్ల అలుపెరగని పోరాటం, ఉద్యమ రథసారథి కేసీఆర్ సారథ్యంలో సాధించుకున్న రాష్ట్రం తెలంగాణ రాష్ట్రం అని అన్నారు.అమరుల త్యాగాలు, ప్రభుత్వ ఉద్యోగులు, విద్యార్థుల పోరాటాలు, సబ్బండ వర్గాల సమష్టి కృషితోనే ఆరు దశాబ్దాల కల సాకారమైందనిగుర్తు చేశారు.కొట్లాడి సాధించుకున్న తెలంగాణ తొలి పదేళ్ల ప్రస్థానం యావత్ దేశానికే ఆదర్శంగా నిలిచింది. తెలంగాణ తొలి ముఖ్యమంత్రి కేసీఆర్ చేసిన ప్రతి ఆలోచన అనేక రాష్ట్ర ప్రభుత్వాలకు, కేంద్ర ప్రభుత్వానికి కూడా దిక్సూచిగా నిలిచింది" అని పేర్కొన్నారు. తెలంగాణ గడ్డపై పురుడు పోసుకున్న రైతుబంధు, మిషన్ కాకతీయ, మిషన్ భగీరథ వంటి పథకాలు దేశానికే దారిచూపే దీపస్తంభాల్లా నిలవడం ప్రతి తెలంగాణ బిడ్డకూ గర్వకారణమని స్పష్టం చేశారు.అతి పిన్న వయస్సున్న రాష్ట్రం దేశంలో అద్భుతాలు సాధించి మిగతా రాష్ట్రాలకు ఆదర్శంగా నిలిచిందని, దీనంతటికీ కేసీఆర్ సుపరిపాలనే కారణమని వారు తెలిపారు . ఈ కార్యక్రమంలో కిష్టాపూర్ ఆలయ కమిటీ మాజీ చైర్మన్ గంధం కుమార్ యాదవ్, బిఆర్ఎస్ పార్టీ సీనియర్ నాయకులు మాల సుధాకర్, పసుల మల్లేశం , పసుల నర్సింలు, కాజిపల్లి ఏసు , కమ్మరి గాలయ్య , అక్కే పాపయ్య, కారే కిష్టయ్య, అక్కే యాదగిరి, తదితరులు పాల్గొన్నారు .

## చర్మకారులకు అంబేద్కర్ అభయహస్తం 12 లక్షలు ఇవ్వాలి

### - చదలవాడ సూరి ఆధ్వర్యంలో

### ఘనంగా చర్మకారుల ఆవిర్భావ దినోత్సవం



కొత్తగూడెం (ప్రశ్న న్యూస్) దళితబంధు పథకాన్ని రద్దు చేసిన కాంగ్రెస్ ప్రభుత్వం అంబేద్కర్ అభయహస్తం పథకం ద్వారా ఇస్తామన్న 12 లక్షల రూపాయలను డప్పు కళాకారులకు, చర్మకారులకు మంజూరు చేయాలని కోరారు. చర్మకారుల సంఘం ఆవిర్భావ దినోత్సవాన్ని పురస్కరించుకొని భద్రాద్రి కొత్తగూడెం జిల్లా కేంద్రంలోని ప్రకృతి ఆశ్రమంలో చదలవాడ సూరి ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన సమావేశంలో ఆవిర్భావ వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఈ సమావేశానికి అతిథులుగా హాజరైన చెప్పుల దుకాణాల నిర్వాహకులు, మేనేజర్ లు మాట్లాడుతు చర్మకారులకు అండగా ఉంటామన్నారు. దళిత సంఘ నాయకులు మాట్లాడుతు గడిచిన కొన్నేళ్లుగా దళితులు సంక్షేమానికి, స్వయం ఉపాధికి దూరమయ్యారని ఆవేదన వ్యక్తం చేశారు. దళితబంధు స్థానంలో అమలు చేస్తామన్న అంబేద్కర్ అభయహస్తం 12 లక్షల రూపాయలను చర్మకారులకు అందిస్తే దళితుల్లో నిరుద్యోగులైన యువతకు కాస్తా స్వయం ఉపాధి దొరుకుతుందని తెలిపారు. ఎన్నికల సమయంలో కాంగ్రెస్ ప్రభుత్వం ఇచ్చిన హామీ మేరకు తక్షణమే రుణాలు మంజూరు చేసి డప్పుకళాకారులకు, చర్మకారులకు ప్రభుత్వం అండగా ఉండాలన్నారు. ఈ సందర్బంగా అతిధులుగా వచ్చిన వారికి మెమెంటో లను అందిచారు. ఈ కార్యక్రమంలో పెద్దపూడి రాము, పిట్టల సతీష్, పెద్దపుడి నాగేంద్రబాబు, చదలవాడ సూర్య ప్రకాష్, ఇనపనూరు బాబు, ఆముదాల దుర్గాప్రసాద్, జైదా వెంకటేశ్వర్లు, చుట్టుగుల నాగరాజ్, అంబాల శ్రీనివాస్, చుట్టుగుల రాంబాబు, గడ్డపార్ల శ్రీను, పెద్దపులి చంటి, దాసరి సంజీవ్ తదితరులు పాల్గొన్నారు.

## బోయినిపేటలో అభివృద్ధి పనులు వేగంగా పూర్తి చేయాలి

### - మంథని మత్స్యశాఖ అధ్యక్షులు పోతరవేని క్రాంతి కుమార్





మంథని( ప్రశ్న న్యూస్) మంథని మున్సిపల్ పరిధిలోని 6 వ వార్డ్ బోయిన్ పేట్ అభివృద్ధి పనులు వెంటనే పూర్తి చేయాలని మంథని మత్స్యశాఖ అధ్యక్షులు పోతరవేని క్రాంతి కుమార్ మంగళవారం ఒక ప్రకటనలో పేర్కొన్నారు. బోయిన్ పేట్ కు ప్రధాన రహదారిలా ఉన్న రెండు రోడ్లకు కలిపి ఉన్న రహదారిని గత సంవత్సర కాలంగా నత్తనడకన పనులు చేస్తూ ఇటీవల రెండు నెలల క్రితం కంకర వేసి వదిలేసి ఇప్పటి వరకు దానిని పట్టించుకోలేదని ఆవేదన వ్యక్తం చేశారు. బోయిన్ పేట్ ప్రజలకు ఇబ్బందులు కలగకుండా చూడాలని సంబంధిత అధికారులను డిమాండ్ చేశారు. వీలైనంత త్వరగా పనులు పూర్తి చేయాలని ఆయన తెలిపారు.

# తెలంగాణ రాష్ట్రాన్ని ఇచ్చిన ఘనత కాంగ్రెస్ పార్టీదే

### మాజీ జెడ్పి చైర్మన్ కంచర్ల చంద్రశేఖర్

### పొంగులేటి క్యాంప్ కార్యాలయంలో

### తెలంగాణ రాష్ట్ర అవతరణ వేడుకలు



కొత్తగూడెం (ప్రశ్న న్యూస్) తెలంగాణ రాష్ట్రంపై కాంగ్రెస్ అధినేత్రి సోనియాకు ఉన్న ప్రేమ ప్రత్యేకమైందనీ కరీంనగర్ వేదికగా ఇచ్చిన హామీ కి కట్టుబడి తెలంగాణ రాష్ట్ర ఏర్పాటు కోసం సోనియాగాంధీ ఎంతో కృషి చేశారని మాజీ జెడ్పి చైర్మన్ కంచర్ల చంద్రశేఖర్ అన్నారు. తెలంగాణ రాష్ట్ర అవతరణ దినోత్సవ వేడుకల సందర్భంగా రెవిన్యూ మంత్రి పొంగులేటి క్యాంప్ కార్యాలయం విద్యానగర్ లో జాతీయ పతాకాన్ని ఆవిష్కరించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ప్రత్యేక తెలంగాణ కోసం 1969 నుండి జరిగిన అనేక ఉద్యమాలు, బలిదానాలను దృష్టిలో ఉంచుకుని, తెలంగాణ ప్రజల చిరకాల వాంఛ అయిన ప్రత్యేక రాష్ట్ర కలను సాకారం చేస్తామని 2004లో కరీంనగర్ వేదికగా సోనియాగాంధీ హామీ ఇచ్చారన్నారు. ఇచ్చిన మాట ప్రకారం 2009 డిసెంబర్ 9న హోం మంత్రి చిదంబరం ద్వారా తెలంగాణ ఏర్పాటు ప్రక్రియను ప్రకటించి, తెలంగాణ ప్రజల కలను నెరవేర్చడమే కాకుండా 2014లో తెలంగాణ రాష్ట్రం ఏర్పడడానికి ఆమె ఎనలేని కృషి చేశారనీ వివరించారు. తెలంగాణ ప్రజలకు ఆమె తల్లితో సమానం అని ఆయన కొనియాడారు. తెలంగాణ రాష్ట్రం వచ్చాక సాధించుకున్న రాష్ట్రంలో సామాజిక వాదం బలహీనమైందని గత పదేళ్లు స్వేచ్ఛ లేక ఎన్నో ఇబ్బందులు పడ్డామని, ప్రజలు కలలుగన్న సామాజిక తెలంగాణ ఇందిరమ్మ రాజ్యంలోనే సాధ్యమవుతుందని దీనికి అనుగుణంగా రాజీవ్ యువ వికాస్ ద్వారా 5 లక్షల యువతకు ఆర్థిక సాయం, మహిళా సాధికారత దిశగా మహాలక్ష్మి పథకం, 200 యూనిట్ల ఉచిత విద్యుత్, రూ.500 గ్యాస్ సబ్సిడీ, రైతు రుణమాఫీ, రూ.500 వరి బోనస్, సన్న బియ్యం వంటి పథకాలతో పాటుగా మరెన్నో సంక్షేమ పథకాలను ప్రజలకు అందిస్తున్నట్టు ఆయన వివరించారు. ఈ కార్యక్రమంలో భద్రాద్రి జిల్లా యూత్ కాంగ్రెస్ అధ్యక్షులు చీకటి కార్తీక్, టెలికాంబోర్డు సభ్యులు బోదాసు కనకరాజు, రైల్వే బోర్డు సభ్యులు వై శ్రీనివాస్ రెడ్డి, సుజాతనగర్ మండల అధ్యక్షులు చింతలపూడి రాజశేఖర్, సొసైటీ చైర్మన్ మండే హనుమంతరావు, మాజీ ఏఎంసి చైర్మన్ రాంబాబు, కాంగ్రెస్ నాయకులు బాలా పాసి, కేకే శ్రీను, గొల్ల శ్రీను, తలుగు అనిల్, జానీ భాయ్, ఆకుల సుధాకర్, అచ్చ నాగరాజు, మహిళా కాంగ్రెస్ నాయకులు రమాదేవి, హైమావతి, యూత్ కాంగ్రెస్ నాయకులు రామ్మూర్తి, పవన్, ప్రణయ్, సాయిప్రకాష్, మహేష్ తదితరులు పాల్గొన్నారు.

# ఉద్యోగ నోటిఫికేషన్లు వచ్చేదా.. చచ్చేదా.. తేల్చుకుంటాం: మోతిలాల్ నాయక్

### ఓయూలో నిరుద్యోగుల భారీ ర్యాలీ



ఓయూ (ప్రశ్న న్యూస్) తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం జూన్ 18 లోపు నిరుద్యోగులకు జాబ్ నోటిఫికేషన్లు విడుదల చేయని పక్షంలో 18వ తేదీన ఆమరణ నిరాహారదీక్షకు కూర్చుంటానని తెలంగాణ నిరుద్యోగ జేఏసీ చైర్మన్ మోతిలాల్ నాయక్ రాష్ట్ర ప్రభుత్వాన్ని హెచ్చరించారు. ఈ మేరకు తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం జాబ్ నోటిఫికేషన్ లను తక్షణమే విడుదల చేయాలని డిమాండ్ చేస్తూ తెలంగాణ నిరుద్యోగ జేఏసీ చైర్మన్ మోతిలాల్ నాయక్ ఆధ్వర్యంలో ఉస్మానియా యూనివర్సిటీ మెయిన్ లైబ్రరీ నుంచి ఆర్ట్స్ కళాశాల వరకు వంద మందికి పైగా నిరుద్యోగులతో పెద్ద ఎత్తున ర్యాలీ నిర్వహించారు. ఈ సందర్భంగా మోతిలాల్ నాయక్ మాట్లాడుతూ తెలంగాణ ప్రభుత్వం ఆవిర్భావ దినోత్సవం రోజున జాబ్ నోటిఫికేషన్ లను విడుదల చేస్తుందని నిరుద్యోగులు వేచి చూసారని అన్నారు. కానీ ప్రభుత్వం నియామకాల ఊసే ఎత్తలేదని నిరుద్యోగులకు చివరికి నిరాశే మిగిలిందని ఆవేదన వ్యక్తం చేశారు. ఉద్యోగ నోటిఫికేషన్ల కోసం ఎదురు చూసి నిరుద్యోగుల కళ్ళు కాయలు కాస్తున్నాయని అన్నారు. బీఆర్ఎస్ ప్రభుత్వాన్ని గద్దె దించి ఎన్నో ఆశలతో కాంగ్రెస్ ప్రభుత్వాన్ని ఎన్నుకుంటే కాంగ్రెస్ ప్రభుత్వం కూడా నిరుద్యోగుల నోట్లో మట్టి కొడుతుందని ఇది సమంజసమేనా అంటూ ప్రశ్నించారు. రాష్ట్ర ప్రభుత్వం వెంటనే అన్ని నోటిఫికేషన్లను విడుదల చేయాలని డిమాండ్ చేశారు. లేనియెడల అన్ని విద్యార్థి సంఘాలను, కుల సంఘాలను, రాజకీయ పార్టీలను ఏకం చేసి పెద్ద ఎత్తున తెలంగాణ ఉద్యమ తరహా మరో ఉద్యమాన్ని మొదలుపెడతామని హెచ్చరించారు. నియామకాల కోసం మాత్రమే ఉద్యమాన్ని చేపడతామని అన్నారు. అన్ని జిల్లా లైబ్రరీలో నిరుద్యోగులు నిరసన కార్యక్రమాలు చేపట్టాలని, అన్ని యూనివర్సిటీలలో పెద్ద ఎత్తున నిరుద్యోగులు తరలివచ్చి ర్యాలీలు చేయాలని పిలుపునిచ్చారు. ఈసారి ఉద్యోగ నోటిఫికేషన్లు వచ్చేదా.. చచ్చేదా.. తేల్చుకుంటామని అన్నారు.

# ఆలస్యానికి కేరాఫ్ గా మంథని డివిజనల్ సబ్ ట్రెజరీ కార్యాలయం.

### అడిగింది ఇస్తేనే ఆన్లైన్ చేస్తామంటున్న కార్యాలయ ఉద్యోగులు..

### డివైఎఫ్ఐ జిల్లా అధ్యక్షుడు గొర్రెంకల సురేష్




మంథని,( ప్రశ్న న్యూస్) పెద్దపల్లి జిల్లా మంథని మండలంలోని మంథని డివిజనల్ సబ్ ట్రెజరీ కార్యాలయం ఆలస్యానికి కేరాఫ్ గా మారింది అనడానికి నిదర్శనం ఆఫీసులో దర్శనమిస్తున్న ఈ ఖాళీ కుర్చీనే నిరూపిస్తుంది మంథనిలోని తెలంగాణ ప్రభుత్వము డివిజనల్ సబ్ ట్రెజరీ కార్యాలయము లో ఉన్నత బాధ్యతలు నిర్వహిస్తున్నటువంటి రాష్ట్ర పన్ను అధికారి ఎస్.టీ. ఓ కార్యాలయానికి ప్రతిరోజు ఆలస్యంగా హాజరవడం సమయానికి కార్యాలయానికి చేరుకోకపోగా మార్గమధ్యంలోనే ఉన్నారని లేకుంటే కార్యాలయానికి వచ్చి వ్యక్తిగత అవసరాలరీత్యా బయటకు వెళ్లారు అని ఆఫీసులో పని చేస్తున్నటువంటి మిగతా సిబ్బంది పదేపదే సమాధానం చెప్పడం చాలా విడ్డూరంగా ఉంది అంటూ మండి పడుతున్నారు ఒక ఉద్యోగి కావచ్చు.. ఉపాధ్యాయుడు కావచ్చు.. దశాబ్ద కాలం పాటు ఆయా రంగాల్లో సేవలందించి రిటైర్ అవుతున్న విషయం తెలిసిందే. వారు అప్పటికే అచేతన చితికి చేరుకుంటారు కాబట్టి.. వారికి రావలసిన పెన్షన్, ఇతర భత్యాల కోసం ఆయా శాఖల ఉద్యోగులు స్వచ్ఛందంగా సహకారం అందించాలి . కానీ ఈ స్పృహ సబ్ ట్రెజరీ కార్యాలయాల్లో కొరవడిందన్న విమర్శలు వస్తున్నాయి ముఖ్యంగా పెద్దపల్లి జిల్లా మంథనిలోని సబ్ ట్రెజరీ కార్యాలయం పైన పెద్ద ఎత్తున ఆరోపణలు వెల్లువెత్తుతున్నాయి నిజానికి ఏజీ నుంచి ట్రెజరీ కార్యాలయాలకు వచ్చిన పత్రాల ప్రకారం సంబంధిత ఉద్యోగ విరమణ పొందిన ఉద్యోగికి అన్ని రకాలుగా అండగా నిలిచి సదరు వ్యక్తికి సంబంధించిన పూర్తి వివరాలను సంబంధిత ట్రెజరీ కార్యాలయాల నుండి ఆన్ లైన్ లో నమోదు చేయాలి అయితే పెద్దపల్లి జిల్లాలోని పలు ట్రెజరీ మరియు మంథనిలోని సబ్ ట్రెజరీ కార్యాలయం ఆలస్యానికి కేరాఫ్ అడ్రస్ గా మారిందని పలు ఆరోపణలు ఎదుర్కొంటున్నది స్థానికంగా పనిచేస్తున్నటువంటి ఒక సీనియర్ అసిస్టెంట్ కార్యాలయంలో పూర్తి బాధ్యత తమదే అన్నట్టుగా వ్యవహరిస్తూ ఆఫీసులో పనిచేస్తున్నటువంటి ఉద్యోగులందరూ ఏ సమయానికి పడితే ఆ సమయానికి ఆఫీసుకు హాజరవుతూ తిరిగి సాయంత్రం సమయం అవ్వకుండానే ఆఫీస్ వదిలి వెళ్తున్నారని ఉద్యోగ




విరమణ పొందిన ఉద్యోగుల వివరాలను ఆన్లైన్ చేయడానికి వసూలు చేస్తున్న తీరు వారి అవినీతి దాహార్తికి నిదర్శనంగా నిలుస్తుంది పలుచోట్ల అధికారులు నిజాయితీగా పనిచేస్తుండగా మంథని ఎస్.టి.వో కార్యాలయంలో మాత్రం ఒక్కో ఫైల్ అప్లోడ్ చేసేందుకు అడిగిన మామూళ్ళు ఇచ్చేవరకు ఫైలు ముట్టుకునే ప్రశ్నేలేదని నిర్మొహమాటంగా చెబుతున్నారన్న విమర్శలు వెల్లువెత్తుతున్నాయి ఇదే బాటలో మరికొన్ని ఎస్టి.వో కార్యాలయాలు నడుస్తుండగా.. ఉద్యోగ విరమణ పొందిన తమకు సమయానికి తెరవాల్సిన కార్యాలయం,సదరు అధికారులే రోజు ఆలస్యంగా వస్తున్నారని పలువురు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు కార్యాలయానికి సమయానికి హాజరుకాకుండా ప్రభుత్వం నుండి సమయానికి జీతం తీసుకుంటున్నటువంటి సదరు అధికారులపై సంబంధిత అధికారులు శాఖా పరమైనవంటి చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు.

## నిరుపేద నవ వధువుకు "98 చారిటబుల్ ట్రస్ట్" చేయూత

### - మానవత్వానికి మారు పేరుగా నిలిచిన ట్రస్ట్ సభ్యులు



వేములవాడ, (ప్రశ్న న్యూస్) ప్రజల్లో మానవత్వం చిగురించే సంఘటన వేములవాడ పట్టణంలో చోటు చేసుకుంది.వేములవాడ పట్టణంలోని ముదిరాజ్ వీధికి చెందిన శ్రీలేఖ తల్లిదండ్రులైన యామ పోచయ్య-అనిత లను చిన్ననాటి నుంచే కోల్పోయిన నిరుపేద నవ వధువు శ్రీలేఖ పెళ్లి బుధవారం (నేడు) జరగనున్న నేపథ్యంలో, ఆమె కుటుంబం ఆర్థికంగా తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటోంది. శ్రీలేఖ నానమ్మ విజ్ఞప్తి మేరకు, స్థానికంగా సేవా కార్యక్రమాల్లో శ్రద్ధ చూపే "98 చారిటబుల్ ట్రస్ట్" ముందుకొచ్చి తమ మానవత్వాన్ని చాటుకున్నారు.ఈ సందర్భంగా ట్రస్ట్ సభ్యులు శ్రీలేఖ పెళ్లి కోసం అవసరమైన బీరువా, కూలర్, మంచాలు వంటి కీలక సామాగ్రి విలువకు సరిపడే మొత్తాన్ని చెక్కు రూపంలో మంగళవారం అందించి, ఈ సంక్షోభ సమయంలో పెద్ద అండగా నిలిచి, మానవత్వాన్ని చాటుకున్నారు. ఈ సందర్భంగా శ్రీలేఖ ,ఆమె నానమ్మ భావోద్వేగంతో మాట్లాడుతూ "ఈ సహాయం మాకు కొత్త ఆశాజ్యోతిగా మారింది. మా జీవితంలో ఈ రోజు మరపురాని రోజుగా నిలిచిపోతుందని,ట్రస్ట్ సభ్యులకు ప్రత్యేక కృతజ్ఞతలు తెలియజేస్తున్నామన్నారు. ఈ కార్యక్రమంలో భాజపా వేములవాడ పట్టణాధ్యక్షులు రాపెల్లి శ్రీధర్, ట్రస్ట్ అధ్యక్షులు హింగే శివం భాయ్,ట్రస్ట్ సభ్యులు సుమన్, కంకణాల నాగరాజు, లీలా శంకర్, తదితరులు పాల్గొన్నారు.

# తెలంగాణ విజయ డెయిరీ పాల ఉత్పత్తులలో నాణ్యత ఎంత.?

- అమ్మకాలు తగ్గడానికి అధికారుల అవినీతా? నాణ్యత లోకమా.?
- అభివృద్ధిని చేయవలసిన అధికారులు అవినీతికి పాల్పడుతూ విజయ డెయిరీ ని దివాలా తీస్తున్నారా.?







**తార్నాక (ప్రశ్న న్యూస్)** ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో విజయపాల కు ఉన్న డిమాండ్ మరే పాలకు లేదంటే అతిశయోక్తి కాదు. మరి ఇప్పుడు ఏం జరుగుతోంది పుట్టగొడుగుల్లా ప్రైవేటు పాల ఉత్పత్తులను ప్రోత్సహిస్తూ విజయ డెయిరీ పాలను ఎందుకు నాణ్యతను తగ్గించి అమ్మకాలను తగ్గించి ప్రభుత్వానికి నష్టాన్ని తెస్తున్న అవినీతి అధికారులపై ప్రభుత్వం ఎందుకు చర్యలు తీసుకోవడం లేదని ప్రజలు ప్రశ్నిస్తున్నారు. ప్రైవేటు డెయిరీ లు లాభాలలో లక్షలలో లీటర్లు అమ్ముతుంటే విజయ డెయిరీ మాత్రం రోజురోజుకి పాలు, పాల ఉత్పత్తులను అమ్మకంలో దిగజారిపోతూ నష్టాలను చవచూస్తుంది. ఎంత మంది అధికారులు ఈ డెయిరీ నీ నష్టాలు పాలు చేస్తున్నారు. విజయ డెయిరీ రోజువారీ నాణ్యత అమ్మకాలు తెలంగాణలో ఎందుకు చాలా ఘోరంగా తగ్గుతున్నాయి.? పాల కు డిమాండ్ ఉన్న ఎందుకు అధికారులు సప్లై చేయలేకపోతున్నారు. హైకోర్టులో కేసు గెలిచిన తర్వాత – ఇతర ప్రైవేట్ కంపెనీలు అదే "విజయ" బ్రాండ్ పేరు లోగోను ఉపయోగిస్తున్నప్పటికీ – ఇప్పుడు విజయ లోగోను మార్చడానికి కారణం ఏమిటి.? కొత్త ప్యాకేజింగ్ కోసం మన దగ్గర తగినంత స్టాక్ లేదా.? జూన్ 3 నుండి మనం ఎందుకు తగ్గుతున్నాము, పాత ముద్రణకు తిరిగి వెళ్తున్నాము అని చెప్పడంలో అర్థం ఏమిటి ఈ వ్యవహారం వెనుక ఏ అధికారి అవినీతి దాగివుంది లేక ఎండి, చైర్మన్ ల నిర్లక్ష్యం ఉందా.? అర్థం కాని పరిస్థితి నెలకొన్నదని ఉద్యోగ సంఘాలు మండిపడుతున్నాయి.

## పోటీ & మార్కెట్ స్థిరత్వం..

తెలంగాణ విజయ డెయిరీ నిజంగా అముల్, నందిని, సోడ్లా, జెర్సీ వంటి ప్రైవేట్ పాల బ్రాండ్‌లతో పోటీ పడగలదా.? మార్కెట్ ఉనికిని నిలబెట్టుకునే సామర్థ్యం గురించి ఆందోళనలు కలుగుతున్నాయి. ప్రజలకు ప్రైవేటు డెయిరీ పాలపై అనేక అనుమానాలు ఉంటాయి మరి దానిని తెలంగాణ ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా నిర్వహించే తెలంగాణ విజయ డైరీ పాల ఉత్పత్తులను ఎందుకు పెంచుకోలేక పోతుంది పాల అమ్మకాలపై ఎందుకు ఇంత నిర్లక్ష్యం చేస్తుంది నిజంగా విజయ పాలలో నాణ్యత ఉండదా మరి ఉంటే మార్కెట్ ఎందుకు అధికారులు విస్తరించలేకపోతున్నారు మార్కెట్కు ప్రత్యేక విభాగం ఉన్న లక్షలలో అధికారులు జీతాలు తీసుకొని ఏసీ గదిలో కూర్చుని ఏం చేస్తున్నట్లు అని ప్రజలు ప్రశ్నిస్తున్నారు.

## కార్యాచరణ సవాళ్లు..

**- తార్నాక సౌకర్యం నుండి మారడం రవాణా బృందంలో (పాల వ్యాన్లు) అసంతృప్తికి కారణమైంది.**
**- అధికారం కలిగిన పంపిణీదారులకు పాలను పంపిణీ చేయడంలో జాప్యం.**
**- పోటీదారులతో పోలిస్తే పెరుగు నాణ్యత తక్కువగా ఉందని నివేదించబడింది.**
**- అధికారం కలిగిన పంపిణీదారులు తక్కువ షెల్ఫ్ లైఫ్‌తో ఉత్పత్తులను అందుకుంటున్నారు. దీనివల్ల స్థానిక రిటైల్ దుకాణాలకు సరఫరా చేయడం కష్టమవుతుంది.**

## బ్రాండ్ ట్రస్ట్ & మేనేజ్‌మెంట్ సమస్యలు..

ఏ బ్రాండ్‌కైనా నాణ్యత, నమ్మకం పునాది – కష్టమర్లు విక్రేత మార్జిన్‌ల కంటే వీటికే ప్రాధాన్యత ఇస్తారు. మెరుగైన నాణ్యత సహజంగానే అమ్మకాలను పెంచుతుంది. కానీ పరిస్థితి మరింత దిగజారకముందే దీనికి తెలంగాణ ప్రభుత్వం నుండి సూక్ష్మ నిర్వహణ చాలా అవసరం. విజయ డెయిరీ పాల ఉత్పత్తులను నాణ్యతను చాలా పెంచాలని ప్రజలు కోరుతున్నారు.

తెలంగాణ విజయ డెయిరీ నిర్వహణ కొన్ని మంత్రిత్వ శాఖలు పరోక్షంగా ప్రైవేట్ పాల బ్రాండ్‌లకు మద్దతు ఇస్తున్నాయని పుకార్లు కూడా చాలా ఉన్నాయి. ఇది తెలంగాణ విజయ డెయిరీ అమ్మకాలను దెబ్బతీసింది. ప్రస్తుతం అరేవన్ సర్కార్ విజయ డెయిరీ ని అన్ని విధాల ఆదుకుంటున్న అందులో విధులు నిర్వహించే ఎండి చైర్మన్ జిఎంలు ఉన్నత అధికారులు నిర్లక్ష్యం చేస్తూ ప్రభుత్వానికి తీవ్ర నష్టాన్ని మిగులుస్తున్నారు ప్రజలకు నాణ్యమైన ఉత్పత్తులను అందించడం లేదని ప్రజలు ఆరోపిస్తున్నారు ఇప్పటికైనా అధికారులు తమ విధానాలను మార్చుకొని తెలంగాణ విజయ డెయిరీ అభివృద్ధికి కృషి చేయాలని ఆశిద్దాం.

# పైరవీలకు అడ్డగా కార్యాలయాలు

- పైసలు ముట్టనిదే ఫైలు కదలదటా
- మీ సేవలో నుండే కొనసాగుతున్న పైరవీల దందాలు
- చూసి చూడనట్లు వ్యవహరిస్తున్న ఉన్నత అధికారులు
- కొందరి అధికారుల తీరుపై ముందు నుండే అభియోగాలు
- నేను ఫలానా మాజీ ప్రజాప్రతినిధి అంటే చాలు
- డబ్బులు ఇప్పిస్తే చాలు పని అయినట్లే



**మంథని( ప్రశ్న న్యూస్)** మంథని మండలంలోని ఓ ప్రభుత్వ కార్యాలయంలో అక్రమ పైరవీ దందా కొద్ది రోజులుగా నడుస్తుందని స్థానికుల ఆరోపిస్తున్నారు. పైసలు ముట్టనిదే ఫైళ్లు కదలడం లేదనీ విమర్శలు జోరుగా వినిపిస్తున్నాయి. నేరుగా సదరు లబ్ది దారుడు అప్లికేషన్ తీసుకువెళ్తే తిప్పించుకున్నట్టు విమర్శలు వినిపిస్తున్నాయి. దీనికి ఇంత రేటు అని మాట్లాడుకుంటూ ఓ మీసేవను వ్యక్తి నేరుగా కార్యాలయం లోపలికి వెళ్లి పనులు చక్కబెట్టడం జరుగుతుందని దీంతో అక్కడున్న కింది స్థాయి అధికారులు చెప్పిన తర్వాత పనులు జరుగుతున్నాయని బహిరంగంగానే ఆరోపణ వినిపిస్తున్నాయి. పేద ప్రజల అమాయకత్వాన్ని ఆసరాగా చేసుకొని డబ్బులు గుంజుతున్నారన్న ఆరోపణలు వినిపిస్తున్నాయి. ముఖ్యంగా నేను ఫలానా గ్రామ ప్రజాప్రతినిధి అంటే చాలు తీసుకవచ్చిన దరఖాస్తు దారుని నుండి సదరు అధికారికి ఆ ప్రజా ప్రతినిధి డబ్బులు ఇప్పించి పనులు అయ్యేలా చేస్తూ డబ్బులు గుంజుతున్నారని బాధితులు ఆరోపిస్తున్నారు. ఇది సదరు అధికారి ప్రజా ప్రతినిధికి మధ్య ఒప్పందంగా కార్యాలయంలో నడుస్తున్నట్టుగా విమర్శలు వినిపిస్తున్నాయి. మాజీలు కూడా ప్రస్తుత ప్రజా ప్రతినిధుల వలె చలామణి అవుతున్నారు. ఇదంతా ఎవరికి తెలిసి జరుగుతుందో అని పలువురు చర్చించుకుంటున్నారు. ఇప్పటికైనా సంబందిత అధికారులు నిఘా పెట్టి చర్యలు తీసుకోవాలనీ పలువురు కోరుతున్నారు. సాక్షాత్ మంత్రి శ్రీధర్ బాబు నియోజకవర్గంలో ఇలా జరుగుతుండడం శోచనీయం అని ప్రజలు చర్చించుకుంటున్నారు.

# మీ జాతకాలు బయటపెడతా

**- బీజేపీ లీడర్లకి రాజాసింగ్ వార్నింగ్**



**హైదరాబాద్ (ప్రశ్న న్యూస్):** గోషామహల్ ఎమ్మెల్యే రాజాసింగ్ బీజేపీ రాష్ట్ర నాయకత్వానికి పెద్ద తలనొప్పిగా మారారు. పార్టీలోనే ఉంటూ అధ్యక్షుడు సహా, ఇతర నేతలపై మండిపడుతున్నారు. ఇప్పుడు ఏకంగా నన్ను సస్పెండ్ చేస్తే అందరి జాతకాలు బయటపెడతానని బెదిరించడంతో ఏం చేయాలో బీజేపీ రాష్ట్ర నాయకత్వానికి అర్థం కావట్లేదు. నాకు పార్టీ నోటీసులు ఇవ్వాలని ఆలోచిస్తున్నట్టు ప్రచారం జరుగుతోంది. నోటీసులు కాదు.. కావాలంటే పార్టీ నుంచి సస్పెండ్ చేసుకోండి అని రాజాసింగ్ సవాల్ చేశారు. ఎవరి వల్ల పార్టీకి నష్టం జరిగిందనేది ప్రజల ముందుంచి తాను బయటకు వెళ్తానని.. సొంత పార్టీ నేతలను రాజాసింగ్ హెచ్చరించారు. బీజేపీలో రాష్ట్ర నాయకత్వం వర్సెస్ రాజాసింగ్ వివాదం మరింత ముదురుతున్న వేళ.. ఆయన తాజా ప్రకటన కాషాయపార్టీలో మరోసారి కలకలం రేపింది.

## బీజేపీ ఎల్పీ నుంచి నారాజ్

అసెంబ్లీలో భారతీయ జనతా పార్టీ ఎల్పీ పదవి కోసం రాజాసింగ్ పోటీ పడ్డారు. ఢిల్లీ పెద్దలతో కూడా మాట్లాడారు. కానీ రాజాసింగ్ ఊహించని విధంగా ఆ పదవిని మహేశ్వర్ రెడ్డికి బీజేపీ అధిష్టానం కేటాయించింది. దాంతో తనకు పార్టీలో అన్యాయం జరుగుతోందని ఆయన భావించారు. అప్పటి నుంచి రాజాసింగ్ బీజేపీ కార్యక్రమాలకు అంటీ ముట్టనట్టుగా వ్యవహరిస్తున్నారు. అసెంబ్లీ సమావేశాలకు సరిగా హాజరు కాకపోవడం, రాష్ట్ర స్థాయిలో చివరకు తన నియోజకవర్గ స్థాయిలో జరిగే మీటింగ్స్ కి కూడా అటెండ్ అవడం లేదు. హైదరాబాద్ పార్లమెంట్ టిక్కెట్టును బీజేపీ అధిష్టానం మాధవీలతకు ఇచ్చినప్పుడు కూడా అభ్యంతరం చెప్పారు. మహిళలకు ఎందుకు ఇచ్చారని ప్రశ్నించారు. ఆ తర్వాత ఈమధ్య కాలంలో హైదరాబాద్ స్థానిక సంస్థల ఎన్నికల్లో బీజేపీ అభ్యర్థి తరపున ప్రచారానికి కూడా రాజా సింగ్ దూరంగా ఉన్నారు. కానీ ఆయన్ని బుజ్జగించేందుకు ఎంపీ బండి సంజయ్ స్వయంగా ఇంటికి వెళ్ళారు. అప్పట్లో కాస్త మెత్తబడినట్టు కనిపించినా మళ్ళీ తన ధోరణిని కంటిన్యూ చేశారు. ఈమధ్య కవిత, బీజేపీలో బీఆర్ఎస్ కలిపేస్తామన్న ప్రపోజల్ కు తాను ఒప్పుకోలేదని చెప్పినప్పుడు కూడా రాజాసింగ్ స్పందించారు. బీజేపీ లీడర్లతో బీఆర్ఎస్ నేతల రహస్య సమావేశాలు జరిగాయన్నారు. పెద్ద ప్యాకేజీ వస్తే, బీజేపీ నేతలు బీఆర్ఎస్ తో కలసిపోతారనీ, ప్రతి ఎన్నికల్లోనూ తమ నేతలు బీఆర్ఎస్ తో కుమ్మక్కయ్యారని కూడా రాజాసింగ్ కాంట్రోవర్సీ కామెంట్స్ చేశారు. తనపై యుద్ధం మొదలుపెట్టారనీ, దొంగలంతా ఒక్కటయ్యారని ఆరోపించారు. 2014లో బీజేపీలో చేరినప్పటి నుంచి తాను వేధింపులు భరిస్తున్నానని, ఇక భరించలేనని అన్నారు. పార్టీ నుంచి వెళ్ళిపొమ్మంటే, వెళ్ళిపోడానికి సిద్ధంగా ఉన్నట్టు రాజాసింగ్ చెబుతున్నారు. బీజేపీలో రిటైర్డ్ అయిన వ్యక్తులు, పాత సామాను బయటకు పోతేనే తెలంగాణలో అధికారంలోకి వస్తుందని కూడా రాజాసింగ్ అంటున్నారు.

## 2023లో రాజా సింగ్ సస్పెండ్

తరుచుగా రాష్ట్ర నాయకత్వంపై రాజాసింగ్ విమర్శలు చేస్తుండటంతో 2023లో అసెంబ్లీ ఎన్నికలకు ముందు ఆయన్ని బీజేపీ సస్పెండ్ చేసింది. ఆయన బతిమలాడినా చాలా కాలం సస్పెన్షన్ కొనసాగింది. అయితే కరుడుగట్టి హిందూత్వ భావాలున్న వ్యక్తి కావడంతో జాతీయ నాయకత్వం సస్పెన్షన్ ఎత్తేసింది. కానీ ఆ తర్వాత కూడా పార్టీ అధ్యక్షుడిగా బండి సంజయ్ ను తొలగించి, కిషన్ రెడ్డిని నియమించినప్పటి నుంచి రాజాసింగ్ తరుచూ వివాదస్పద కామెంట్స్ చేస్తూనే ఉన్నారు. ఇప్పుడు మరోసారి రాజాసింగ్ పై వేటు వేసే అవకాశాలు కనిపిస్తున్నాయి. అయితే ఆయన వెనుక ఎవరున్నారు. హిందూత్వ ఎజెండాతోనే రాజా సింగ్ 3సార్లు ఎమ్మెల్యేగా ఎన్నికయ్యారు. ఉత్తరప్రదేశ్ లో కూడా బీజేపీకి ప్రచారం చేశారు. అలాంటి వ్యక్తికి జాతీయ స్థాయిలో బీజేపీ పెద్దల సపోర్ట్ ఖచ్చితంగా ఉండే ఉంటుంది. కానీ రాష్ట్రానికి చెందిన కొందరు బీజేపీ నేతల అండతోనే రాజాసింగ్ ఈ కాంట్రోవర్సీ కామెంట్స్ చేస్తున్నారన్న అనుమానాలు వ్యక్తమవుతున్నాయి.

# పద్మశాలి టౌన్‌షిప్‌లో జోరుగా అక్రమ నిర్మాణాలు

- సొసైటీ ప్రతినిధులే చేపడుతున్నారా.? అక్రమ నిర్మాణాలు
- చోద్యం చూస్తున్న టౌన్ ప్లానింగ్ అధికారులు
- కమిషనర్ కర్ణన్ అవినీతి అక్రమాలను కట్టడి చేయాలి








**కాప్రా (ప్రశ్న న్యూస్)** కాప్రా సర్కిల్ టౌన్ ప్లానింగ్ విభాగం అంటేనే చాలు అటు నాయకులు, ఇటు రిపోర్టర్లు గజగజ వనికి పోతున్నారు. ఇక్కడ సిబ్బంది అధికారులు చేసే అవినీతి అక్రమాలు అన్ని ఇన్ని కావు ఏమైనా అడిగితే ఎవరికి చెప్పుకుంటారో చెప్పుకోండి అంటూ ఎదురు తిరగడం ఇక్కడ సర్వసాధారణంగా మారింది. ఉన్నత అధికారుల అండదండలు సిబ్బందికి ఉండడంతో జర్నలిస్టులను బెదిరిచ్చే స్థాయికి ఇక్కడ అవినీతి దందా ఎదిగిందనడంలో అతిశక్తి లేదని స్థానికులు ఆరోపిస్తున్నారు. ప్రభుత్వ ఆదాయానికి గండికోడుతూ అక్రమ సంపాదన ధ్యేయంగా విధులు నిర్వహిస్తున్నారన్న ఆరోపణలు ఉన్నాయి. కాప్రా సర్కిల్ పరిధిలోని పద్మశాలి టౌన్‌షిప్‌లో అక్రమ నిర్మాణాల దందా శ్రుతిమించుతోంది. పేరుకు పద్మశాలి టౌన్‌షిప్ అయిన ఇక్కడ రియల్టర్లు, బ్రోకర్లదే రాజ్యమని గుసగుసలు వినిపిస్తున్నాయి. ప్రభుత్వ నిబంధనలకు తిలోదకాలిచ్చి యథేచ్ఛగా నిర్మాణాలు చేపడుతున్నారు. ఈ అక్రమ నిర్మాణాలకు స్వయానా కాలనీ సొసైటీ సభ్యులే పూనుకుంటున్నారని, ఇది పద్మశాలి టౌన్‌షిప్ ప్రతిష్ఠను మంటగలుపుతుందని స్థానికులు ఆరోపిస్తున్నారు. మేస్త్రీలే బిల్డర్లుగా మారి జిహెచ్‌ఎంసి నిబంధనలకు పాతరేసి నివాస నిర్మాణాలకు అనుమతులు పొంది, కమర్షియల్ షట్టర్లు, అదనపు అంతస్తులు వ్యాపార సముదాయాలు నిర్మిస్తున్న ఘటనలు కోకొల్లలు. మేస్త్రీలుగా పనిచేసిన కొందరు వ్యక్తులు, ఒక్కసారిగా బిల్డర్లుగా అవతారమెత్తి జిహెచ్‌ఎంసి అధికారులను లెక్కచేయకుండా ఇష్టానుసారంగా నిర్మాణాలు చేపడుతూ చెలరేగిపోతున్నారు. జీం2కు అనుమతులు తీసుకుని, సెల్లార్‌తో పాటు అదనపు అంతస్తులను నిర్మిస్తున్నారు. కొందరు అక్రమ నిర్మాణదారులు, తమకు ఉన్న పలుకుబడిని ఉపయోగించుకొని అధికారులను, ప్రజాప్రతినిధులను ప్రసన్నం చేసుకుంటూ తమ ఇష్టానుసారంగా బరితెగింపులకు పాల్పడుతున్నారు. అక్రమ నిర్మాణాలను ఆదిలోనే అడ్డుకొని కూల్చివేయాల్సిన టౌన్ ప్లానింగ్ విభాగం, స్పెషల్ టాస్క్ ఫోర్స్, న్యాక్ వంటి బృందాలు పత్తా లేకుండా పోవడం పలు అనుమానాలకు తావిస్తోంది. అందిన కాడికి దండుకుంటూ, నోటీసులు ఇచ్చామని చేతులు దులుపుకుంటున్నారనే ఆరోపణలు బహిరంగంగా వినిపిస్తున్నాయి. లక్షల్లో ముడుపులు అందుతుండటంతోనే అక్రమ కట్టడాలు నిరాటంకంగా కొనసాగుతున్నాయని స్థానికులు తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. టౌన్ ప్లానింగ్ అధికారులు సిబ్బంది పూర్తిగా కాప్రా సర్కిల్ అవినీతి మయంగా మార్చారని దీనిపై వెంటనే జోనల్ కమిషనర్ జిహెచ్‌ఎంసి కమిషనర్ ఎసిబి అధికారుల స్పందించి అవినీతికి పాల్పడుతున్న సిబ్బంది అధికారులపై చర్యలు తీసుకోవాలని స్థానికులు కోరుతున్నారు.

## ప్రభుత్వ ఆదాయానికి గండి..

అక్రమ నిర్మాణాలతో ప్రభుత్వ ఆదాయానికి భారీగా గండి పడుతోంది. అంతేకాకుండా, నిబంధనలకు విరుద్ధంగా జరుగుతున్న ఈ నిర్మాణాలు భవిష్యత్తులో ప్రజల భద్రతకు పెను ప్రమాదంగా మారే అవకాశం ఉందని ఇంజనీర్లు హెచ్చరిస్తున్నారు. ఇరుకు రోడ్లు, అగ్నిమాపక భద్రతా ప్రమాణాలు పాటించకపోవడం వంటివి పెను ప్రమాదాలకు



దారితీస్తాయి. ఇప్పటికైనా జిహెచ్‌ఎంసి కమిషనర్, జోనల్ కమిషనర్, ఉన్నతాధికారులు స్పందించి కాప్రా సర్కిల్‌లో జరుగుతున్న అక్రమ నిర్మాణాలపై ఉక్కుపాదం మోపాలని, అవినీతికి పాల్పడుతున్న సిబ్బంది, అధికారులపై కఠిన చర్యలు తీసుకోవాలని స్థానికులు డిమాండ్ చేస్తున్నారు.

Printed, Published & Owned by "Gouti Bala Sai Tilak" and Published at H.No : 8-2-293/82/10/80, Womens Co-operative Housing Society, Road No - 7, Jubilee Hills, Hyderabad - 500033, Telangana State. Printed at "Gowrish Offset Printers". H.No : 3-4-353, Barkatpura, Hyderabad-500027. Telangana State. Editor : "Vempati Vijay Kumar". "RNI No: TELTEL/2021/80267". Email : prajaprashna@gmail.com. Cell No : 9494055588